Published from Eluru PRGI NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఆక్వా చెరువుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

ఏలూరు ELURU | సంపుటి:01 | సంచిక:248 | బుధవారం | సెప్టెంబరు 24, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.01 | Issue No.248 | Wednesday | 24,September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



## గాయత్రి దేవిగా జగన్మాత

ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి

ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు గాయిత్రీ దేవి అలంకరణలో కనకదుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తున్నారు. ఇంద్రకీలాద్రి అమ్మవారిని మంగళ వారం పలువురు మంత్రులు దర్శిం చుకున్నారు. హోం మినిస్టర్ వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, పరిటాల సునీత, యార్లగడ్డ వెంకట్రావు దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం మంత్రులు వేద పండితుల చేత వేద ఆశీర్వచనం పొందారు.

మిగతా 2లో



# మెడికల్ కాలేజీలపై చౌకబారు రాజకీయమా...?

**పేదలకు మేలు చేసేలా పీపీపీ విధానంతో మెడికల్ కాలేజీలు**
**గతం కంటే కన్వీనర్ కోటాలో అదనంగా 110 సీట్లు**
**రెండేళ్లల్లో మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి**
**పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదుఫేక్ ప్రచారాలు చేస్తే ప్రజలు నమ్మరు**
**మెడికల్ కాలేజీల నిర్మాణంపై లెక్కలతో అసెంబ్లీలో వివరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి

పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం రెండేళ్లల్లో పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో మంగళవారం వైద్యారోగ్య శాఖపై చర్చ సందర్భంగా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం అంశాన్ని సీఎం ప్రస్తావించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణంలోని వాస్తవాలను సభ ముందు ఉంచారు. వైసీపీ అసత్య ప్రచారాలను అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎండగట్టారు. కాలేజీల నిర్మాణం, సీట్ల సంఖ్య, పేదలకు వైద్య సదుపాయాలు వంటి అంశాలను లెక్కలతో సహా వివరించారు. పీపీపీ మెడికల్ కాలేజీల నిర్మాణంపై సభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."చరిత్ర తెలియని వారు రాజకీయం కోసం మెడికల్ కాలేజీల నిర్మాణంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైద్యారోగ్య రంగంలో మౌళిక సదుపాయాల కల్పన వేగంగా జరగాలంటే పీపీపీ విధానం అవసరం. 1996లో నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఆరు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఉంది. జిల్లాకో మెడికల్ కాలేజీ ఉండాలనే విధానాన్ని అప్పట్లోనే మేం అమలు చేశాం. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తంగా 38 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ప్రభుత్వ రంగంలో 18, ప్రైవేట్ రంగంలో 18, ఎయిమ్స్ మెడికల్ కాలేజీ, గీతమ్స్ యూనివర్శిటీలో మరో మెడికల్ కాలేజీ ఉంది.

మిగతా 2లో

# తల్లికి వందనం పథకం కింద 66.57 లక్షల మంది విద్యార్థులకు సాయం

**అర్హులందరికీ తల్లికి వందనం పథకం కింద సాయం అందిస్తాం**
**వైసీపీ తీసుకువచ్చిన నిబంధనలనే అమలుచేశాం**
**ఆశావర్కర్లు, అంగన్ వాడీలకు కూడా తల్లికి వందనం పథకం వర్తింపుపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం**
**శాసనమండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**



ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-

రాష్ట్రంలో తల్లికి వందనం పథకం కింద 66,57,508 మంది విద్యార్థులకు సాయం అందించినట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో తల్లికి వందనం పథకం కింద లబ్ధిపొందిన విద్యార్థుల వివరాలపై శాసనమండలిలో యల్లారెడ్డిగారి శివరామిరెడ్డి, రాజగొల్ల రమేష్ యాదవ్, బొమ్మి ఇజ్రాయేల్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, పరిశుభ్రత, పాఠశాల నిర్వహణ, విద్య, పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కు విద్యార్థుల నుంచి తగ్గించిన రూ.2వేలను వినియోగిస్తున్నాం. వైసీపీ సభ్యులు అమ్మఒడి అని మాట్లాడుతున్నారు. అది అమ్మఒడి కాదు.. తల్లికి వందనం. ఎంతమంది విద్యార్థులు తల్లికి

మిగతా 2లో

# అమ్మ ప్రసాదం మహాద్భుతం..

**⌘భక్తులు కోరినన్ని లడ్డూ ప్రసాదం సిద్ధం...⌘11 రోజులకు 36 లక్షల లడ్డూలు మూలా నక్షత్రం, విజయదశమి రోజున ఉచిత లడ్డు ప్రసాదం పంపిణీ⌘నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు ⌘జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి:-

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి ఉన్న ప్రత్యేకతలలో లడ్డు ప్రసాదం కూడా అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరు ఎక్కువ మొత్తంలో లడ్డూలు కొనుగోలు చేస్తార ని, సాధారణంగా మామూలు రోజుల్లోనే లడ్డు ప్రసాదానికి ఎక్కువ డిమాండ్ ఉంటుందని, నవరాత్రి రోజులలో లడ్డు ప్రసాదం డిమాండ్ మరింత పెరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని శరన్నవరాత్రి ఉత్సవాలకు వస్తున్న భక్తులకు కోరినన్ని లడ్డూలు సిద్ధంగా ఉంచామని ఆయన తెలిపారు.



లడ్డు ప్రసాద తయారీ కేంద్రాలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తంగా నవరాత్రి ఉత్సవాలకు 36 లక్షల లడ్డూలు అవసరమవుతాయని భావించి ఆ మేరకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

మిగతా 2లో

# ఎస్సీ వర్గీకరణ బిల్లుపై సభలో చర్చ.. ఆమోదం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర పడింది. మంగళవారం సభలో ఎస్సీ వర్గీకరణ బిల్లున సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు ప్రవేశ పెట్టగా దీనిపై ఎమ్మెల్యేలు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాబట్టే రాష్ట్ర మంతటా ఎస్సీలు ఆనందంగా ఉన్నారని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. కర్ణాటక నుంచి గ్రూప్ ఆఫ్ టీమ్ ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణపై అధ్యయనం చేశారని చెప్పారు. వర్గీకరణ దేశ వ్యాప్తంగా మొదటి సారి ఆంధ్ర ప్రదేశ్‌లో అమలు పరిచిన ఘనత చంద్రబాబు ది అని ఎమ్మెల్యే కొనియాడారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తరవాత డీఎస్సీలో ఎస్సీలోని అన్ని కులాలకు ఉద్యోగాలు రావటం సంతోకరమని హర్షం వ్యక్తం చేశారు. గత ముఖ్యమంత్రి జగన్ ఎస్సీ వర్గీకరణ అసంభవమని అన్నారని మడకశిర ఎమ్మెల్యే గుర్తు చేశారు.



మిగతా 2లో



# గిరిజన ప్రాంతాల్లో 90% వైద్యుల పోస్టుల భర్తీ

**-మిగిలిన వాటిని కూడా పూరించేందుకు చర్యలు**
**-మార్కాపురంలో 625 పడకలతో పీపీపీ విధానంలో వైద్య కళాశాల రాక-శాసనసభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో వైద్యుల పోస్టుల భర్తీకి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర శాసనసభలో మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడారు.


మిగతా 2లో

దేవీ నవరాత్రులు.. డ్రెస్ కోడ్‌తో కూటమి మహిళా నేతలు

# రాష్ట్రాన్ని చల్లగా చూడాలని దుర్గమ్మను వేడుకున్నాం

దుర్గా నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి.: హోం మంత్రి అనిత.

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



అసెంబ్లీ, శాసన మండలిలో కూటమి మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు డ్రెస్ కోడ్ పాటిస్తున్నారు. దేవీ నవరాత్రులు సందర్భంగా కూటమి మహిళా నేతలు ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చారు. నవరాత్రుల సందర్భంగా రోజుకో కలర్ కోడ్ డ్రెస్‌తో అసెంబ్లీకి రావాలని మహిళా సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో గాయత్రీదేవి అలంకారం సందర్భంగా రెడ్ కలర్ కోడ్ దుస్తుల్లో కూటమి పార్టీల మహిళ సభ్యులు సభకు వచ్చారు. నేటి ఉదయం దుర్గమ్మ గుడికి వెళ్లిన కూటమి మహిళా నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగ లపూడి అనిత మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రదాయాలు గురించి మంచి సందేశం వెళ్లాలనే డ్రెస్ కోడ్ పాటిస్తున్నామని చెప్పారు. అందరు గాయత్రీ దేవి అలంకారానికి అనుగుణంగా రెడీ శారీస్‌తో వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని చల్లగా చూడాలని దుర్గమ్మను వేడుకున్నామన్నారు. దుర్గా నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎవరికీ ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అందరికి హోం మంత్రి అనిత నవరాత్రి ఉత్సవాలు శుభాకాంక్షలు తెలిపారు.

# 2019-24 లో అక్రమ కేసులపై మండలిలో చర్చ

**పొలిటికల్, మీడియా, అమరావతి ఉద్యమకారులపై అత్యధికంగా కేసులు**
**తర్వాతి కార్యాచరణపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తాం**
**మండలిలో హోంమంత్రి వంగలపూడి అనిత**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గత ప్రభుత్వం అమలు చేసిన తప్పుడు, అక్రమ కేసులపై శాసన మండలిలో చర్చ జరిగింది. కొణిదెల నాగబాబు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ కాలంలో అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడితే వందలాది మందిపై కేసులు పెట్టారని, తన పైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడంతో కడప కోర్టుకు నేను హాజరయ్యానని అన్నారు. గత ప్రభుత్వ చీకటి జీవోలు తెచ్చే సంస్కృతిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొనసాగించదని స్పష్టం చేశారు. అన్ని కేసులను లా ప్రకారం పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యమించిన టీచర్లపై నమోదైన కేసుల్లో 80 శాతం ఎత్తివేశామని, మిగిలిన కేసుల పరిష్కారానికి కూడా చర్యలు కొనసాగుతున్నాయని ఆమె వెల్లడించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2019 నుండి 2024 మధ్యకాలంలో మొత్తం 3,116 తప్పుడు కేసులు పెట్టిందని హోంమంత్రి వంగలపూడి అనిత శాసనమండలిలో వెల్లడించారు.

మిగతా 2లో



# శాసన మండలిలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం

**శాసన మండలిలో జరిగిన చర్చలో అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్.. వైసీపీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

మహిళలను గౌరవించడమే తమకు నేర్పారని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. నిండు సభలో తన తల్లిని అవమానించినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా? అంటూ ఏపీ శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను మంత్రి నారా లోకేష్ సూటిగా ప్రశ్నించారు. మంగళవారం ఏపీ శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అంతుకుముందు వరుదు కళ్యాణిని ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు సరికాదని బొత్స సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఈ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలంటూ బొత్స డిమాండ్ చేశారు. అయితే తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదంటూ మంత్రి నారా లోకేష్ క్లారిటీ ఇచ్చారు. తాను మాట్లాడినప్పుడు సభలో బొత్స సత్యనారాయణ లేరని మంత్రి లోకేష్ గుర్తు చేశార. మహిళల గురించి మీరు కూడా మాట్లాడతారా? అంటూ బొత్సపై నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను తిడితే ఆనందపడే వ్యక్తులం తాము కాదంటూ వైసీపీ సభ్యులకు మంత్రి లోకేష్ చురకలంటించారు. ఆ క్రమంలో వైసీపీ సభ్యులకు నారా లోకేష్ సమాధానం ఇస్తూపై విధంగా స్పందించారు. ఒక తల్లి పడే ఆవేదన, బాధ తనకు తెలుసునని చెప్పారు. తల్లిని అవమానిస్తే ఆ బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసునన్నారు.తన తల్లిని అవమానించిన వారు ఈ రోజు మహిళల గౌరవం గురించి మాట్లాడుతున్నారంటూ లోకేష్ వ్యంగ్యంగా అన్నారు.

మిగతా 2లో

# ప్రజాభూమి

బుధవారం ,సెప్టెంబరు 24, 2025




# గాయత్రి దేవిగా జగన్మాత

మొదటిపేజీ తరువాయి

ఆపై అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని, చిత్రపటాన్ని మంత్రులకు ఆలయ అధికారులు అందజేశారు.మరోవైపు గాయత్రీ దేవి అలంకరణలో ఉన్న దుర్గమ్మను దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. తెల్లవారుజాము నుంచే అమ్మ దర్శనం కోసం భక్తులు తరలివచ్చారు. జై దుర్గా జై జై దుర్గా అన్న నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. ఈ ఏడాది 11 అలంకారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు దుర్గమ్మ. తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వగా.. మొదటి రోజే పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని.. దుర్గమ్మ రూపాన్ని కనులారా నింపుకుని తరించిపోయారు. ఇక ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

గాయత్రీ దేవి పరిచయం :గాయత్రీ దేవి.. "వేదమాత" (వేదాల తల్లి).. వేదమంతటినీ తనలో ఉంచుకున్న మహా శక్తిరూపిణి. సర్వలోకాలను సృష్టించే, పోషించే, లయపరిచే పరమేశ్వర శక్తి రూపమే గాయత్రీ దేవి. సూర్యుడి కాంతిలో, అగ్నిలో, ప్రతి మంత్రంలో ఆమె శక్తి ప్రస్ఫుటిస్తుంది.

అవతార విశేషాలు:బ్రహ్మదేవికి సహచరిణి – సృష్టికారకుడైన బ్రహ్మదేవి తన తపస్సుకు ప్రతిఫలంగా గాయత్రీ దేవిని పొందాడు. బ్రహ్మదేవుని యజ్ఞకార్యాలకు, వేదాధ్యయనానికి, శక్తిరూపంలో తోడుగా నిలిచింది.ఐదు ముఖములు, పది చేతులు – గాయత్రీ దేవి సాధారణంగా ఐదు ముఖాలతో, పది చేతులతో దర్శనమిస్తారు. ఐదు ముఖాలు పంచ ప్రాణములను, పంచభూతములను సూచిస్తాయి. పది చేతులు దశదిక్కులలో ఉన్న శక్తులను సూచిస్తాయి.గాయత్రీ మంత్ర రూపిణి –"ఓం భూర్భువస్సువఃతత్ సవితుర్వరేణ్యంభర్గో దేవస్య ధీమహిధియో యో నః ప్రచోదయాత్"ఈ మంత్రం గాయత్రీ దేవి స్వరూపం. ఇది సూర్యనారాయణుని శక్తిరూపం. దీనిని జపించడం వల్ల మానసిక, ఆధ్యాత్మిక శక్తి పెరుగుతుంది.

త్రిగుణాత్మిక స్వరూపం – గాయత్రీ దేవి సత్య, రజో, తమో గుణాల సమ్మేళనం. సృష్టి (బ్రహ్మ), స్థితి (విష్ణు), లయ (రుద్ర) స్వరూపాలను కలిగిన త్రిమూర్తుల తల్లి.లోకాల రక్షకురాలు – ధ్యానం, జపం ద్వారా భక్తులను పాపములనుండి రక్షించే దివ్యశక్తి. గాయత్రీ ఉపాసన ద్వారా మనస్సు శుద్ధి చెందుతుంది, జ్ఞానం పెరుగుతుంది, దివ్యదర్శనం కలుగుతుంది.వేదస్వరూపిణి – నాలుగు వేదాల మూలం గాయత్రీ. అందుకే ఆమెను "వేదమాత" అని పిలుస్తారు. వేద పఠనం ప్రారంభించే ముందు గాయత్రీ జపం చేయడం శాస్త్రోక్తం.గాయత్రీ దేవి అవతార లక్ష్యంభక్తులకు జ్ఞానప్రకాశం ప్రసాదించడంమనసుకు ప్రశాంతి, బుద్ధికి వికాసం ఇవ్వడంసకల లోకాలలో ధర్మస్థాపన చేయడంఅందుకే గాయత్రీ ఉపాసనను “సర్వోత్తమ సాధన” అని వేదాలు, పురాణాలు ఘనంగా చెప్పాయి.బ్రహ్మదేవుని యజ్ఞం కథఒకసారి సృష్టికర్త బ్రహ్మదేవుడు మహాయజ్ఞం చేయాలని సంకల్పించాడు. యజ్ఞకార్యం ప్రారంభించడానికి తప్పనిసరిగా ఆయన పక్కన పతివ్రత సహచరి ఉండాలి. అందుకే తన భార్య సరస్వతీ దేవిని పిలిచాడు.కానీ సరస్వతీదేవి ఆలస్యంగా రావడం వల్ల యజ్ఞం ముహూర్తం దాటిపోతుందనే పరిస్థితి ఏర్పడింది. ముహూర్తం తప్పితే యజ్ఞఫలం లభించదని బ్రహ్మదేవుడు ఆందోళన చెందాడు.

ఆ సమయంలో సూర్యరశ్మల నుండి ఒక దివ్యరూపిణి అవతరించింది. ఆమెనే గాయత్రీ దేవి. వేదస్వరూపిణి, తేజోవతారిణి.బ్రహ్మదేవుడు ఆమెను తన పక్కన కూర్చోబెట్టి యజ్ఞాన్ని ఆరంభించాడు. ఆ యజ్ఞం వల్ల దేవతలు, ఋషులు, సకల లోకాలు మహాశక్తిని పొందాయి.---సరస్వతీదేవి కోపంతర్వాత సరస్వతీదేవి వచ్చి ఈ దృశ్యం చూసి కోపంతో బ్రహ్మదేవుని శపించింది.

“నా స్థానంలో మరో స్త్రీని కూర్చోబెట్టావు” అని రోషగ్నిగా నిలిచింది. కానీ గాయత్రీదేవి తన తేజస్సుతో, సౌమ్యత్వంతో ఆ శాపాన్ని శాంతపరిచింది.ఆ రోజు నుండి గాయత్రీదేవి వేదమాతగా, యజ్ఞమాతగా, సృష్టి శక్తిరూపిణిగా ప్రసిద్ధి చెందింది.---*ఈ అవతారం అర్థంబ్రహ్మదేవుని యజ్ఞానికి అవసరమైన శక్తిరూపం గాయత్రీ అవతరించింది.యజ్ఞం, వేదం, మంత్రం అన్నీ గాయత్రీ శక్తి ఆధీనంలోనే కొనసాగుతాయి.అందుకే ప్రతీ వేదకార్యానికి, మంత్రజపానికి ముందు గాయత్రీ జపం చేయడం శాస్త్రప్రకారం తప్పనిసరి.




# తల్లికి వందనం పథకం కింద 66.57 లక్షల మంది విద్యార్థులకు సాయం

మొదటిపేజీ తరువాయి

వందనం కింద లబ్ధిపొందారో ముందు వైసీపీ సభ్యులు స్పష్టత తెచ్చుకోవాలి. ఒక్కో సభ్యుడు ఒక్కో సంఖ్య చెబుతున్నారు. ఒకటో తరగతి విద్యార్థులకు అపార్ ఐడీ మంజూరు చేసిన తర్వాత తల్లికి వందనం అందజేస్తామని చెప్పాం. మొదటి ఏడాదిలో చేరిన తర్వాత పరిశీలించి నిధులు విడుదల చేస్తామని చెప్పాం. ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నాం. సమస్యలు ఏమైనా ఉంటే వాట్సాప్ ద్వారా సంప్రదించాలని చెప్పాం. వైసీపీ తీసుకువచ్చిన నిబంధనలనే అమలుచేశాంతల్లికి వందనం నిబంధనలు విషయానికి వస్తే.. గతంలో వైసీపీ పెట్టిన నిబంధ నలనే తాము అమలుచేశాం. 300 యూనిట్లు, ఆప్కాస్ ఉద్యోగుల నిబంధన, భూమి నిబంధనలు పెట్టింది వైసీపీ. అర్హులందరికీ తల్లికి వందనం అందజేశాం. ఎస్సీ విద్యార్థులకు కేంద్రం కూడా నగదు అందజేస్తోంది. రెండింటిని జోడించి నగదు జమచేస్తాం. ఇందుకు కొంతసమయం పడుతుంది. వైసీపీ హయాంలో ఏడాదికి రూ.13వేలు ఇచ్చారు. అది కూడా చివరి ఏడాదిలో రూ.500 తగ్గించారు. వైసీపీ హయాంలో ఇచ్చింది నాలుగేళ్లు మాత్రమే. అర్హులందరికీ తల్లికి వందనం కింద ప్రతి ఏడాది సాయం అందిస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత డిజిటల్ రేషన్ కార్డులు కూడా మంజూరు చేశాం. ఎవరైనా అర్హులు ఉంటే తల్లికి వందనం తప్పకుండా వర్తింపజేస్తాం. ఆశావర్కర్లు, అంగన్ వాడీలకు కూడా తల్లికి వందనం పథకం వర్తింపు విషయాన్ని పరిశీలిస్తున్నాం. కేబినెట్ లో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటాం. పారిశుద్ధ్య కార్మికులకు ఇప్పటికే మినహాయింపు ఇచ్చామని మంత్రి తెలిపారు.

# సంపాదకీయం

## టీ ప్రాజెక్టుకు ఆ రాష్ట్రం ఓకే.. రేవంత్ సర్కారు మరో సక్సెస్!



తడబడే అడుగులతో మొదలైన రేవంత్ సర్కరు ప్రయాణం ఒక్కొ ఒక్క అడుగు వేసుకుంటూ ముందుకు వెళ్లటమే కాదు.. కొన్ని విజయాల్ని తన ఖాతాలో వేసుకుంటూ వెళుతోంది. తాజాగా అలాంటి పరిణామం ఒకటి చోటు చేసుకుంది. తాను తలపెట్టిన ప్రాజెక్టుకు సంబంధించి.. ఇరుగున ఉన్న ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం చేత ఓకే అనిపించటంలో విజయం సాధించింది. దీంతో.. తెలంగాణలోని రేవంత్ సర్కారు చేపట్టాలని భావిస్తున్న సమ్మక్క సాగర్ డ్యామ్ నిర్మాణానికి క్లియరెన్సు లభించిందని చెప్పాలి.సమ్మక్క సాగర్ పాజెక్టుకు ఎన్ ఓసీ కోసం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. నీట మునిగే భూభాగం పరిహారం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు. దీంతో.. ఈ ప్రాజెక్టుకు తమ రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన ఎన్ వోసీ ఇస్తామన్న అంగీకారాన్ని తెలియజేసింది. దీంతో ఈ ప్రాజెక్టుకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలిపోయిందని చెప్పాలి. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు విషయానికి వస్తే.. ఇది పూర్తైతే.. నల్గొండ.. వరంగల్ తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అంతేకాదు.. రామప్ప-పాకాల లింక్ కెనాల్ కింద కొత్తగా 12,146 ఎకరాలకు సాగునీరు అందుతుంది. కొత్త జిల్లాల్నే లెక్కలోకి తీసుకుంటే.. వరంగల్.. సూర్యాపేట.. మహబూబాబాద్.. జనగాం.. ఖమ్మం జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుంది. మొత్తం 6.7 టీఎంసీల సామర్థ్యంతో ములుగు జిల్లాలో దీన్ని నిర్మిస్తున్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్ వర్కుతో పాటు భారీ ఇంజనీరింగ్ డిజైన్ ఈ ప్రాజెక్టు ప్రత్యేకతగా చెబుతారు. మూడు పంప్ హౌసులు.. క్రాస్ డ్రెయినేజ్ వర్క్స ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు కారణంగా ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో 73 హెక్టార్ల భూభాగం నీట మునిగే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన పరిహారం.. పునరావాసాన్ని భరించేందుకు తాము సిద్ధంగా ఉన్న విషయాన్ని ఛత్తీస్ గఢ్ రాష్ట్రానికి టీ మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. అంతేకాదు.. ఎన్ వోసీ జారీకి ముందే అడ్వాన్సు చెల్లింపులకు కూడా సాధ్యమైందని చెప్పిన నేపథ్యంలో.. తమ రాష్ట్రం వైపు నుంచి ఇవ్వాల్సిన అనుమతులకు తాము సిద్ధమని ఛత్తీస్ గఢ్ సీఎం తెలియజేశారు. పొరుగు రాష్ట్రాలతో సత్ సంబంధాలు సాగిస్తూ.. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం రేవంత్ సర్కారు ఫాలో అవుతున్న తీరును ప్రశంసించాల్సిందే. ఏమైనా.. ఈ విజయం రేవంత్ సర్కారు ఖాతాలో జమ అవుతుందని మాత్రం చెప్పక తప్పదు.

# అమ్మ ప్రసాదం మహాద్భుతం..

మొదటిపేజీ తరువాయి

ఇంకా ఎక్కువ అవసరమైతే తయారు చేసేందుకు ఎలాంటి ఇబ్బంది లేదని పేర్కొన్నారు. మూలా నక్షత్రం సందర్భంగా భక్తుల సంఖ్య అసాధారణ స్థాయిలో ఉంటుందన్నారు. అదే సమయంలో లడ్డు ప్రసాదానికి కూడా డిమాండ్ పెరుగుతుందని, దీన్ని దృష్టిలో లడ్డూలను ఇప్పటికే సిద్ధంగా ఉంచామన్నారు. భక్తులకు ఆరోజు ఉచిత లడ్డు ప్రసాదం కూడా అందించడం జరుగుతుందన్నారు. రోజువారి రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రసాద విక్రయ కేంద్రాలను అప్పటికప్పుడు పెంచేందుకు దేవస్థానం సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఇప్పటికే కనకదుర్గ నగర్ తో పాటు రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో కూడా ప్రసాద విక్రయ కేంద్రాలు ఉన్నాయని.. భక్తులు ఆయా కేంద్రాల్లో కూడా కొనుగోలు చేయవచ్చని పేర్కొన్నారు. ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న ముడి సరుకుల నాణ్యత కూడా పరిశీలించారు. లడ్డూలు ఎక్కువ కాలం నిలువ ఉండేలా అత్యంత నాణ్యత కలిగిన శనగపిండి, పంచదార, నూనె, నెయ్యి, జీడిపప్పు, కిస్మిస్, యాలకుల పొడి వాడుతున్నట్లుగా గమనించారు. అత్యంత పరిశుభ్ర వాతావరణంలో ఈ లడ్డు ప్రసాదం తయారు అవుతోందని వివరించారు. లడ్డు తయారీ కేంద్రాల నుంచి ఇతర ప్రాంతాల లడ్డు విక్రయ కేంద్రాలకు రవాణా చేసే సమయంలో రవాణా వాహనాలకు ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను చక్క దిద్దాలని పోలీస్ శాఖను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో దేవస్థానం ప్రసాదం కేంద్రం సహాయక అధికారి ఎం ఎస్ ఎల్ శ్రీనివాస్, పర్యవేక్షణ అధికారి శ్రీనివాసరావు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.రియల్ టైం ఫీడ్బ్యాక్ ఆధారంగా సేవలు: రియల్ టైం ఫీడ్ బ్యాక్ ఆధారంగా భక్తులకు సేవలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ తెలిపారు.

సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ చేసిన ఏర్పాట్లు సత్ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక రవాణా సదుపాయం కల్పించామని తెలిపారు.

# శాసన మండలిలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికీ వైసీపీ నేతలు మహిళలను దారుణంగా అవమానిస్తున్నారంటూ మండిపడ్డారు. మహిళల గురించి మాట్లాడే హక్కు వైసీపీ నేతలకు లేదన్నారు. తమ మహిళలపై కేసులు పెట్టారని.. అప్పుడు మీరేం చేశారంటూ వైసీపీ నేతలను మంత్రి నారా లోకేష్ సూటిగా ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగదంటూ మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు. ప్రైవేటీకరణ జరగదని సభలోనే స్పష్టంగా చెప్పామని వైసీపీ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం తరఫున స్పష్టంగా చెప్పినా మీకు అర్థం కావట్లేదా? అంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుపై సభలో చర్చ.. ఆమోదం

మొదటిపేజీ తరువాయి

**ఆ ఘనత సీఎందే: పత్తిపాడు ఎమ్మెల్యే**

36 లక్షల ఐసీఎల్ నిర్మించి మాన్యువల్ స్కావేంజర్ అన్న దానికి అర్థం లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు ది అని పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు కొనియాడారు. 12 కులాలు గ్రూప్ 1, 18 కులాలు గ్రూప్2, 26 కులాలు గ్రూప్ 3లో చేర్చి 200 పాయింట్‌లతో ఇంటర్నల్ రోస్టర్ సిస్టమ్ ఏర్పాటు చేసినా రాష్ట్రం ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని అన్నారు. 17 వేల ఉద్యోగాల మొదటి సారిగా ఇంటర్నల్ రిజర్వేషన్ రోస్టర్ సిస్టాన్ని అమలు పరిచి దళితులలో ఓ విశ్వాసాన్ని నింపిన చరిత్ర నారా లోకేష్ ది అని చెప్పుకొచ్చారు. చర్చ తర్వాత ఎస్సీ వర్గీకరణ బిల్లును సభ ఆమోదం తెలిపింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ సవరణ బిల్లును మంత్రి నాదెండ్ల మనోహర్ సభలో ప్రవేశపెట్టగా.. బిల్లును సభ ఏకగ్రీవంగా .

# 2019-24 లో అక్రమ కేసులపై మండలిలో చర్చ

మొదటిపేజీ తరువాయి

ఈ కేసుల్లో రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు, సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వంపై అభిప్రాయాలు వ్యక్తం చేసిన సాధారణ ప్రజలపై కూడా కేసులు పెట్టారని ఆమె చెప్పారు.కేవలం ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే, సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకే లేదా ఫార్వార్డ్ చేసినందుకే ప్రజలపై కేసులు పెట్టారు అని ఆమె విమర్శించారు. అమరావతి రైతులు రాజధాని కోసం చేసిన ఉద్యమంలో వందలాది కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. ఈ కేసుల్లో కొన్ని విచారణ దశలో ఉండగా, మరికొన్ని ట్రయల్ పెండింగ్ లో ఉన్నాయి. కొన్ని కేసులు కోర్టుల పరిధిలో విచారణలో ఉన్నాయి అని వివరించారు.ఈ వ్యవహారంపై త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తారని హోంమంత్రి తెలిపారు. పోలీస్ శాఖ, న్యాయ శాఖలతో సమన్వయంగా సమావేశమై కేసుల పరిష్కారంపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. అంతేకాకుండా ఇటీవల సాక్షి పత్రికలో ఎన్డీయే కూటమి సభ్యుల్లో 94 శాతం మందిపై కేసులున్నాయన్న వార్తలపై స్పందిస్తూ, వారు గుర్తించాల్సింది ఒక్కటే – మా నాయకులపై కోడి కత్తి కేసులు, గొడ్డలి వేటు కేసులు, లేదా తల్లి, చెల్లెలు పేరుతో పెట్టిన పర్సనల్ కేసులు లేవు. ఇవన్నీ రాజకీయ కేసులే. గత ప్రభుత్వ తప్పుడు విధానాలను ఎత్తిచూపినందుకు మాత్రమే ఈ కేసులు నమోదయ్యాయి అని హోంమంత్రి స్పష్టం చేశారు.

# మెడికల్ కాలేజీలపై చౌకబారు రాజకీయమా...?

మొదటిపేజీ తరువాయి

ఫేక్ న్యూస్ ఫేక్ ప్రచారంతో మెడికల్ కాలేజీలపై ప్రజలను కొందరు మభ్యపెడుతున్నారు.” అని సీఎం అన్నారు.మెడికల్ కాలేజీలపై వాస్తవాలిగో... “విభజన జరిగాక.. ఏపీకి మా హయాంలో 1,819 మెడికల్ సీట్లను తెచ్చాం. 2014-19 మధ్య కాలంలో 1,212 సీట్లు వస్తే, 2024-25లో మరో 607 సీట్లు తీసుకొచ్చాం. గత పాలకులు 2019-2024 మధ్యన కేవలం 452 సీట్లు మాత్రమే తేగలిగారు. గత ప్రభుత్వం రూ.8480 కోట్లతో 17 మెడికల్ కాలేజీలను నిర్మిస్తామని చెప్పింది. ఐదేళ్లల్లో వాళ్లు పెట్టిన ఖర్చు కేవలం రూ.1,550 కోట్లు మాత్రమే. ఇది మొత్తం ఖర్చులో 18 శాతం. కూటమి అధికారంలోకి వచ్చాక.. 15 నెలల కాలంలోనే రూ.787 కోట్లు ఖర్చు పెట్టాం. ఇది మొత్తం ఖర్చులో 9 శాతం. 5 ఏళ్లలో 18 శాతం మాత్రమే ఖర్చు చేసిన వాళ్లు... ఏడాదిలోనే 9 శాతం ఖర్చు పెట్టిన మాపై నిందలేస్తున్నారు. గత పాలకుల తరహాలో కాలేజీల నిర్మాణం చేపడితే.. మరో 15 ఏళ్ల సమయం పడుతుంది. అప్పటి వరకు కాలేజీలు ప్రారంభించవద్దా..? పేదలకు సేవలు అందించవద్దా..? పార్వతీపురం కాలేజీకి అసలు టెండర్లే పిలవలేదు.. కానీ నిర్మించేశామని ప్రచారం చేసుకుంటున్నారు.” అని చంద్రబాబు ఆక్షేపించారు.కన్వీనర్ కోటా పెంచాం “గత ప్రభుత్వ విధానం ప్రకారం కన్వీనర్ కోటాలో ప్రతి కాలేజ్ లో 64 సీట్లు మాత్రమే ఉంటే... కూటమి ప్రభుత్వం 75 సీట్లు ఇస్తోంది. అంటే గత ప్రభుత్వానికంటే.. ప్రతి కాలేజీలో 11 సీట్లు ఎక్కువగా పేదలకు అందుబాటులోకి తెస్తున్నాం. మొత్తంగా పీపీపీ విధానంలో నిర్మించే 10 కాలేజీల్లో కన్వీనర్ కోటాలో అదనంగా 110 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. మా విధానం వల్ల కన్వీనర్ కోటా సీట్లు పెరిగాయి. ఇదీ పేదలపై కూటమి ప్రభుత్వానికున్న అభిమానం, చిత్తశుద్ధి. వాస్తవాలు ఇలా ఉంటే కొందరు చౌకబారు రాజకీయాలు చేస్తున్నారు.. దుష్ప్రచారం చేపడుతున్నారు. మేం ఆ స్థాయికి దిగజారలేం. విమర్శలు చేసేవాళ్లు పీపీపీ అంటే ఏంటో తెలుసుకోవాలి. 33 ఏళ్ల తర్వాత కాలపరిమితి ముగియగానే ఆ ప్రాజెక్టు ప్రభుత్వానికి తిరిగి వస్తుంది. జేగూరుపాడు విద్యుత్ ప్రాజెక్టు కాలపరిమితి ముగిశాక ఇప్పుడు ప్రభుత్వం చేతికి వచ్చేసింది. యూపీ, ఒడిషా, ఝార్ఖండ్ రాష్ట్రాలు పీపీపీ పద్దతిలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నాయి. ఇవే కాకుండా ఐఐటీ చెన్నై, ఉదయ్ పూర్, నాగపూర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు పీపీపీలోనే కొన్ని ప్రాజెక్టులు చేపట్టాయి. అంత మాత్రాన అవి ప్రైవేటీకరణ కాదు. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా పీపీపీ విధానం ప్రాచుర్యంలోకి వచ్చింది.” అని ముఖ్యమంత్రి చెప్పారు.పేదలకు ఉచితంగానే వైద్య సేవలు“మెడికల్ కాలేజీల నిర్మాణం పీపీపీ విధానంలో చేపట్టినా... వైద్య సేవలు ఉచితంగానే ఉంటాయి. ఔట్ పేషంట్ విభాగం సేవలు, మందులు, ఇతర ఆరోగ్య సేవలు అన్నీ ఉచితమే. ఎన్టీఆర్ వైద్య సేవ కింద చికిత్సలు, పీఎం ఆయుష్మాన్ భారత్ వైద్య సేవలు ఉచితంగానే అందుతాయి. పీపీపీ విధానం వల్ల మౌలిక సదుపాయాలు పెరుగుతాయి... నాణ్యమైన వైద్య సేవలు అందుతాయి... సామర్థ్యం పెరుగుతుంది. దీంతో పాటు ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు వస్తుంది. ఇలాంటి వాస్తవాలను దాచిపెట్టి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. ప్రజారోగ్యం విషయంలో... వైద్యపరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఓ ప్రణాళిక ప్రకారం కూటమి ప్రభుత్వం వెళ్తోంది. మెడికల్ కాలేజీల విషయంలో కొందరు దుష్ప్రచారం చేస్తూ రచ్చ చేస్తున్నారు. ట్రైబల్ యూనివర్శిటీని సాలూరుకు మార్చినప్పుడు మేమేమీ అభ్యంతరం పెట్టలేదు. అక్కడే ఆ యూనివర్శిటీ నిర్మాణం పూర్తి చేస్తాం.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# గిరిజన ప్రాంతాల్లో 90% వైద్యుల పోస్టుల భర్తీ

మొదటిపేజీ తరువాయి

ఉద్యోగ, స్వచ్ఛంద ఉద్యోగ విరమణలవల్ల వైద్యుల కొరత ఏర్పడుతుండగా వెంటనే భర్తీకి చర్యలు తీసుకుంటున్నాం. ప్రజారోగ్యమే లక్ష్యంగా వాక్-ఇన్-ఇంటర్వ్యూలు కూడా నిర్వహిస్తున్నాం. పదోన్నతులు కూడా చేబడుతున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన అనంతరం గిరిజన ప్రాంతాల్లోని 153 పీహెచ్సీలకు కలిపి 306 సివిల్ అసిస్టెంటు సర్జన్ పోస్టులు మంజూరయ్యాయి. ఇందులో ఖాళీగా ఉన్న 138కు 131 పోస్టుల (90%)ను గత 5 నెలల్లో భర్తీ చేశాం. ప్రస్తుతం 31 పోస్టులు (10%) ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీకి కూడా చర్యలు తీసుకుంటున్నాం. ప్రకాశం జిల్లా మార్కాపురం జిల్లా ఆసుపత్రిని బోధనాసుపత్రిగా మార్చేందుకు గత వైకాపా ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో గందరగోళం నెలకొన్నందున వైద్యులు, మౌలిక సదుపాయాలకు కొరత ఏర్పడింది. నిర్మాణాలకు రూ.47 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టింది. 625 పడకలతో మార్కాపురం వైద్య కళాశాలను పీపీపీ విధానంలో నడపాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇన్ సర్వీస్ కోటా పీజీ చేసేందుకు వెళ్లిన సుమారు 250 మంది వైద్యులు నవంబరులో రానున్నారు. వీరిని అవసరమైన ఆసుపత్రుల్లో నియమిస్తాం. కనిగిరి, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెంలోని ఆసుపత్రుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. గుండెపోటుతో బాధపడే వారికి స్పెషలిస్టు వైద్యుల ద్వారా స్టెమీ విధానంలో రూ.45వేలు విలువచేసే ఉచిత ఇంజెక్షన్ చికిత్స అందిస్తున్నాం. స్టెమీ విధానంలో సుమారు 4వేల మంది రోగులు ప్రాణాపాయ పరిస్థితుల నుంచి కోలుకున్నారు. పీహెచ్సీ స్థాయిలో స్టెమీ విధానం అమలుకు స్పెషలిస్టు వైద్యుల అవసరముంది. పీహెచ్సీల్లో వీరు లేనందున అక్కడ స్టెమీ సౌకర్యాన్ని అందుబాటులోనికి తీసుకురావడం కష్టమవుతుంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల మాతృత్వ మరణాలు 38.8% నుంచి 30%కు తగ్గాయి" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

# ప్రజాభూమి



## నిర్ణీత కాలంలో ప్రభుత్వ సర్వేలను పూర్తి చేయండి

ప్రజాభూమి ముదిగుబ్బ



ముదిగుబ్బ మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎంపీడీవో శకుంతల మంగళవారం అన్ని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాల వివరాలు, సర్వేలను సకాలంలో నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం చేపడుతున్న పి4, మనమిత్ర, వాహన మిత్ర, వర్క్ ఫ్రం హెూం, కౌశలం తదితర వాటిపై దిశ నిర్దేశాలు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని శానిటేషన్, ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు సూచించిన పనులపై నివేదికలు త్వరితగతిన అందజేయాలన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్లాంటేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. అవకాశం ఉన్న ప్రతి ఇంటి కి ఒక మొక్క ఇచ్చి పెంచేలా చూడడమే గాక పాఠశాలలు, సచివాలయాలు, అంగన్వాడీలు, పోరంబోకు భూముల్లోనూ చెట్లను నాటి వాటిని సంరక్షించేందుకు ప్రణాళిక బద్ధంగా పనులను చేపట్టాలని వివరించారు.

## లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి



లారీ, బైక్ ఢీ కొన్న ఘటనలో యువకుడు మోరు సాయి ప్రకాష్ (24) మృతి చెందాడు. పెదపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండవల్లి మండలం ఇంగిలిం పాలలంకకు చెందిన సాయి ప్రకాష్ మంగళవారం బైక్ పై ఇంగిలిపాకలంక నుంచి విజయవాడ వెళ్తున్నాడు.మార్గ మద్యలో కలపర్రు టోల్ ప్లాజా సమీపంలో తణుకు నుంచి చాట్రాయి వెళ్తున్న లారీ వెనుక నుంచి వచ్చి అతన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పెదపాడు ఎస్ ఐ కట్టా శారద సతీష్ కేసు నమోదు చేశారు.ఈనెల 21 వ తేదీన తన పుట్టినరోజు వేడుకలు లో మిత్రులతో సరదాగా గడిపి విగతజీవిగా మారడాన్ని చూసిన స్నేహితులు బంధువులు తదితరులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## గృహనిర్బంధాలు దుర్మార్గం. సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



గృహనిర్బంధాలు దుర్మార్గమైన విధానమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుధాకర్ ఖండించారు. స్థానిక రామ నరసయ్య భవన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ జీలుగుమిల్లి మండలంలో ఆయుధ నిల్వ డిపోను వ్యతిరేకిస్తూ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఇచ్చిన నిరసన కార్యక్రమాన్ని పురస్కరించుకొని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు సరియం రామ్మోహన్ తదితర ప్రజాసంఘాల నాయకులను నివాసాలు , కార్యాలయాల వద్ద పోలీసులు గృహనిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సుధాకర్ అన్నారు. ప్రజా ఉద్యమాలనుప్రజా నిర్బంధం ద్వారా అలసివేయాలని ప్రభుత్వం చూస్తే ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఇప్పటికే లక్షలాది ఎకరాలు పశ్చిమ ఏజెన్సీ వాసులు భూములు కోల్పోయి నిర్వాసితులయ్యారని, వారు తరతరాలుగా జీవించిన భూమిని వదిలి వేరేచోటికి వచ్చారని చెప్పారు. ఒకే ప్రదేశంలో అధిక సంఖ్యలో ఆదివాసి ప్రజలు ఉండటం వలన వారికి ఉపాధి అవకాశాలు కరువయ్యాయని, ఇప్పుడు ఆయుధాగారం పేరు మీద వారి భూములు స్వాధీనం చేసుకోవడం వారిని నిర్వాసితులను చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఆయుధాగారం వల్ల గిరిజనులకు ఉపాధి అనేది వట్టి మాటేనని అన్నారు. ఇప్పటికైనా ఆయుధ డిపోను ఉపసహరించుకోవాలని సుధాకర్ డిమాండ్ చేశారు.

## ఫారెస్ట్ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మురళి ని అభినందించిన గౌర కార్పోరేషన్ చైర్మన్ సురేంద్ర

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు.



ఫారెస్ట్ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇటీవల నియమితులైన గవరపేట గ్రామానికి చెందిన మల్ల వెంకట మురళి ని రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర మంగళవారం అభినందించారు. ఫారెస్ట్ శాఖ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా సురేంద్ర కోరారు. ఈ సందర్భంగా దుస్సాలువాతో మురళికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లపు లోకేష్, ఎల్లపు వెంకట సత్యనారాయణ, దాడి వీరబాబు, మల్ల సాంబమూర్తి, ఎస్ ఆదినారాయణ, బి శెట్టి ధార వెంకట శివ, కాంగ్రేకులు గాంధీ పాల్గొన్నారు.

## మండలంలోని ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలి: డాక్టర్ డి సుప్రజ

పోడూరు ప్రజాభూమి ప్రతినిధి

పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కుటుంబనియత్రణ శస్త్రచికిత్స లుడా : డి.సుప్రజ నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 6 గురు మహిళలుకు మంగళవారం శస్త్రచికిత్సలు చేసామని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ డి.సుప్రజ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ పద్ధతులలో స్త్రీలు కు ట్యూబెక్టమీ ఆపరేషన్ లు పురుషులు కు వాసెక్టమీ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నామని అన్నారు.అలాగే పురుషులుకు కుట్టు కోత లేని నవీకరణ శస్త్రచికిత్స చేస్తున్నామని మండలం లో ప్రజలు ఈ వైద్య సేవలు ఉపయోగించుకోవాలని కోరారు.తాత్కాలిక కుటుంబనియంత్రణ పద్ధతులకు కూడా అర్హులైన దంపతులు కు నిరోధ్, , మలయా యన్(ఒ పి సి )ఛాయ పిల్స్ అంత్రా ఇంజెక్షన్స్ కాపర్ టీ (ఐ యు డి) అందుబాటులో ఉన్నాయని తెలిపారు.శస్త్రచికిత్సల్లో 2వ వైద్యాధికారి డా శ్రీ వాసవి,ఎస్ మీరమ్మ పి హెచ్ యన్.సి హెచ్.పద్మ హెచ్ వి,పాల్గొన్నారు.డా వి ప్రసాద్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



## ఘనంగా జరిగిన వర్క్‌షాప్, ఆయుర్వేద దినోత్సవ వేడుకలు ఎంపీడీవో సాయి మనోహర్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి




పట్టణంలోని ఎంపీడీవో ఆఫీసులో పంచాయతీల సమగ్ర అభివృద్ధికి ఉద్దేశించిన పంచాయతీ అభివృద్ధి సూచిక (పిఎఐ 2.0) పై ఒక ముఖ్యమైన అవగాహన వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించామని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో, పంచాయతీల పనితీరును మెరుగుపరచడం, పారదర్శకత, సమగ్ర అభివృద్ధి సూచీలపై విస్తృతంగా చర్చించడం జరిగిందన్నారు.ఈ వర్క్‌షాప్‌లో పి ఏ ఐ - 1.0 నుండి 2.0 కు జరిగిన మార్పులు, డిజిటల్ డేటా ఆధారంగా పంచాయతీల అంచనా పద్ధతులు, గ్రామస్థాయి అభివృద్ధికి ప్రోత్సాహక పద్ధతుల గురించి వివరించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమానికి డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జనార్దన్ రావు, పరిపాలనాధికారి, డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి, మండల స్థాయి అధికారులు, ఎం.పి.టి.సీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కార్యక్రమంలో పాల్గొని పంచాయతీ పాలనలో పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంపొందించడంపై అవగాహన నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగాఆయుర్వేద దినోత్సవం ఘనంగా నిర్వహించామన్నారు.ఈ సంవత్సరం థీమ్,ఆయుర్వేద వైద్యం యొక్క ప్రాముఖ్యత,దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలు పంచాయతీల బలోపేతానికి, ప్రజారోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటిచెబుతున్నాయిని తెలిపారు.

## నిర్లక్ష్యం వీడిన ఏపీఐఐసీ అధికారులు -పారిశ్రామిక వాడకు వెలుగులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఏపీఐఐసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎంతో పేరుగాంచిన హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గోల్లాపురం పారిశ్రామిక వాడ అంధకారంలో ఉంది. అంధకారంలో ఉన్న పారిశ్రామిక వాడ సమస్య పై స్థానికులు సమగ్ర వివరాలతో అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఏపీఐఐసీ అధికారులు మంగళవారం పారిశ్రామిక వాడ లో వీధిలైట్లను అమర్చారు. ఇదే పని నెల క్రితం చేసి ఉంటే పారిశ్రామిక వాడలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చోరీ జరిగి ఉండేది కాదని, అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందడంతో పాటు పలువురు గాయపడేవారు కాదని కార్మికులు పేర్కొంటున్నారు. విద్యుత్ దీపాలు బిగించిన విధంగానే ఏపీఐఐసీ అధికారులు పారిశ్రామిక వాడలో గుంతల మయంగా మారిన రోడ్లను నూతన రోడ్లు వేయకపోయినప్పటికీ కనీసం గుంతలనైనా పూడ్చి, మరమ్మత్తు చేపట్టాలని తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం నాయకులతో పాటు కార్మికులు కోరుతున్నారు.

## ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై సమీక్ష: ఆర్డీవో మహేష్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై,నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డిఓ మహేష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను వివరించి,ఓటరు జాబితాలో చేర్పులు, తొలగింపులు మరియు సవరణలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.ప్రతి అర్హత గల పౌరుడు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు కావాలని, డూప్లికేట్ లేదా బోగస్ పేర్లు లేకుండా జాబితా శుద్ధి చేయాలని వారు తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సమగ్ర, పారదర్శక , తప్పులులేని ఓటరు జాబితా సిద్ధం కావడానికి అధికారులకు సహకరించాలని ఆర్‌డీఓ విజ్ఞప్తి చేశారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లు సమయానుసారం సమర్పించుకోవాలని,ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ సదుపాయాలను వినియోగించుకోవాలని తెలిపారు.18 ఏళ్లు నిండిన యువత, మహిళలు , వెనుకబడిన వర్గాలు ఓటరు జాబితాలో తప్పక నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీలు అందించిన సూచనలు, ఫిర్యాదులను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన చర్యలు బూత్ లెవల్ ఆఫీసర్ల సహకారంతో తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరంరాజకీయ పార్టీ ప్రతినిధులు తమ సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## మహిళ ఆరోగ్యమే కుటుంబానికి భరోసా : డాక్టర్ చప్పిడి




ప్రజాభూమి రామచంద్రపురం.

మహిళల ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి బలం అని మహిళలు ఆరోగ్యవంతంగా ఉండాలని క్రమం తప్పకుండా పరీక్ష చేసుకుంటూ సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అలయన్స్ ఇంటర్నేషనల్ పాస్టర్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కరప పీహెచ్సీ వద్ద స్వచ్ఛ నారి శశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశిష్ట అతిథిగా విచ్చేసి మాట్లాడారు ఎం ఎల్ హెచ్ పి సౌజన్య అధ్యక్షత వహించిగా జనసేన మండలాధ్యక్షులు బండారు మురళి టిడిపి మండల అధ్యక్షులు దేవు వెంకన్న రాష్ట్ర జనసేన కార్యదర్శి గంగాధర్ భోగి రెడ్డి కొండబాబు యాళ్ల వీర వెంకట సత్యనారాయణ పిహెచ్సి వైద్యులు డాక్టర్ సయ్యద్ అఫ్రోజ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ యేసు రత్నం వైద్య సిబ్బంది మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్రగడ రమేష్ అలయన్స్ సౌత్ ఇండియా ట్రెజరర్ వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు శిబిరానికి విచ్చేసిన వారికి యాళ్ల వీర వెంకట సత్యనారాయణ పండు),భోజనం వసతి మరియు ఏర్పాట్లు సహకరించారు ఈ శిబిరంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఐసిడిఎస్ సిబ్బంది ఏ విధమైన సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి ఏ ఆహారం తీసుకోవాలి అలాగే అంగన్వాడీ ఇచ్చే ఆహారం అన్ని వివరంగా తెలియజెప్పడం, స్త్రీలు ఏ విధంగా స్వయం పరీక్షలు చేసుకోవాలి వివరంగా చెప్పడం జరిగింది కార్యక్రమంలో మురళి, గంగాధర్,రమేష్,కోన వెంకటలక్ష్మి ప్రసాద్ తదితర కూటమి నాయకులు ప్రసంగించడం జరిగింది ఇంతటి మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్న కేంద్ర మరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వ అధినేతలు మోదీ బాబు పవన్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞత అభివందనములు తెలియజేశారు అధిక సంఖ్యలో ప్రజలు ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్స్ ఎం ఎల్ హెచ్ పి లు తదితరులు పాల్గొన్నారు

## మోడరన్ హైస్కూల్ లో ఘనంగా దసరా ఉత్సవాలు





ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం పట్టణం ఎస్.ఎం.టి.జిఎండి మోడరన్ హైస్కూల్ లో మంగళవారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైందవ ధర్మాన్ని, దుర్గామాత అలంకరణల విశిష్టతను తెలియ జెప్పేలా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ నేటితరం విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను, పండుగలు విశిష్టతను తెలియజేసేలా ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు మాట్లాడుతూ స్త్రీ మూర్తి శక్తి స్వరూపిణి అని తెలియజెప్పే పండుగ దసరా అని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో సమస్త జనావళి ఆనందంగా ఉండా లని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సి. హెచ్.రాజేష్ ,హైస్కూల్ ఇంచార్జ్ వై. రాజు, మోడరన్ స్టాఫ్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్ రాజబాబు,ఎస్పీ హర్ష వర్ధన్ రాజు లను కలిసిన ఏపీయుడబ్ల్యూజే జిల్లా ప్రతినిధి బృందం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పి.రాజబాబు, ఎస్పీ హర్ష వర్ధన్ రాజును సోమవారం ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్లుజే) ఆధ్వర్యంలో జిల్లా యూనియన్ ప్రతినిధి బృందం నేడు మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్,ఎస్పీను కలసిన వారిలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఏ. సురేష్, జిల్లా అధ్యక్షులు ఎన్ వి. రమణ, కార్యదర్శి డి. కనకయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి. వెంకట రావు, ఉపాధ్యక్షులు ఎస్ కె. భాష, ఎస్ కె ఇప్తేకర్ భాష, ఆర్గనైజింగ్ సెక్రటరీ మారెళ్ళ మురళి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కె హనీఫ్, కోశాధికారి దారివేముల బాబి,99 టివి జిల్లా స్టాఫర్ రంగారావు, సి వి ఆర్ స్టాఫర్ పట్నం శ్రీనివాసులు, రాజ తదితరులు వున్నారు.

## మాల్యవంతులు పాడు కొండేపల్లి గ్రామం లో పొలం పిలుస్తుంది

### మండలంలో ఎక్కడ ఎరువుల కొరతలేదు వ్యవసాయ అధికారి బుజ్జి భాయి వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



మాల్యావంతునిపాడులో కొండేపల్లి లో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కే బుజ్జి బాయి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులు యూరియా కొరత ఉందని ఎవరు చింతించొద్దని, కావలసిన ఎరువులు రైతు సేవ కేంద్రంలో మరియు బయట ఎరువు షాపుల్లో కూడా ఉన్నాయని చెప్పారు. రైతులందరితో బ్లాక్ బర్లీ ఎవరు చేయొద్దని పూర్తిగా నిషేధించడం అయింది. ఏ రైతు అయితే పొగాకు సాగు చేస్తున్నారో ఆ రైతులు అందరూ టొబాకో బోర్డు కంపెనీ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్నారో అన్ని ఎకరాలు మాత్రమే సాగు చేయాలని. మొక్కజొన్న వేసుకున్న రైతులు కచ్చితంగా కంపెనీ నుంచి బాండు తీసుకోవాలని చెప్పారు, ఒకవేళ బాండ్ లేకపోతే మొక్కజొన్న వేయకండి అని వివరించారు. అదేవిధంగా మాల్యావంతుని పాడు లో ఉన్న ఎరువుల షాపులను అకస్మాత్తుగా తనిఖీ చేసి రిజిస్టర్లు, బిల్లు బుక్కులు పరిశీలించారు, ఎరువులు ఎంఆర్పి మించి అమ్మ రాదని , అమ్మితే అందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారుని కే బుజ్జి బాయి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు తిరుమల రావు, మరియు ఈశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి ఇన్చార్జి పివి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం సచివాలయం ప్రాంగణంలో శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రాష్ట్ర బిజెపి నాయకులు శ్రీ రమేష్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా రమేష్ నాయుడు తో మాట్లాడుతూ దేవస్థాన పరిధిలో హిందూ మనోభావాలకు ఇబ్బందిగా కలగకుండా అన్యమత ప్రచారాలకు ఆస్కారం లేకుండా తిరుపతి స్థాయిలో ఆలయాన్ని అభివృద్ధి పరచాలని కోరడం జరిగినది ఒక పర్యాయము మార్కాపురం చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని సందర్శించవలసినదిగా కోరడమైనది దానికి రమేష్ నాయుడు స్పందిస్తూ త్వరలోనే మార్కాపురం వస్తానని తెలియజేయడం జరిగింది

## గర్భిణీ లు బాలింతలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి సీడీ పీఓ ఎమ్.పద్మావతి.

ప్రజాభూమి,మార్కాపురం,



మార్కాపురం ప్రాజెక్టు పరిధిలోని కలుజువ్వలపాడు,గజ్జలకొండ సెక్టర్ లో 8 వ రాష్ట్రీయ పోషఖ మాసం లో భాగంగా మార్కాపురం ప్రాజెక్టు డ్వాక్రా భవనం నందు రెండు సెక్టర్ లకు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ పద్మావతి హాజరై ప్రసంగించారు..ఈ కార్యక్రమం టాటా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు..ఈ సందర్భంగా సీడీపీఓ పద్మావతి మాట్లాడుతూ చిరుధన్యాలు,ఆకు కూరగాయలు తగినంత పోషకాలు తీసుకోవాలన్నారు..భద్రత రక్షణగా ఉండాలని తెలిపారు.. గర్భవతులు, బాలింతలు, కుటుంబ సభ్యులు కూడ పోషకాలు అధికంగా తీసుకోవాలని అవగాహనా కల్పించారు..ఈ కార్యక్రమం లో టాటా ట్రస్ట్ శ్యాంబాబు, సూపర్వాయిజర్ కృష్ణవేణి,నీలోఫర్ బేగం,రవికుమార్ ,రెండు మండలాల ఆయాలు, గర్భవతులు,బాలింతలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా డాక్టర్ ఉమర్ ముక్తియార్

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి



అనంతపురం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దూదేకుల ముద్దుబిడ్డ దివంగత చమన్ సాబ్ తనయుడు, తెలుగుదేశం యువ నాయకుడు డాక్టర్ ఉమర్ ముక్తియార్ ఆంధ్రప్రదేశ్ నూర్ బాప్ దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. డాక్టర్ ఉమర్ ముక్తియార్ మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, తనకు ఈ పదవి రావడం చాలా సంతోషదాయకమని , ఈ పదవి రావడంతో తన బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమర్ ముక్తియార్ కు ప్రజాభూమి అనంతపురం ప్రతినిధి రాజా హెున్నూర్, దస్తగిరి, గౌస్, రాజా సాబ్, తదితరులు అభినందిస్తూ, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం , 24 సెప్టెంబర్, 2025


## లలితా పీఠంలో బాల త్రిపుర సుందరి దేవికి అమ్మవారికి పూజలు

### ఆలయ ప్రధాన అర్చకులుసుదర్శన్ శ్రీనివాసచార్యులు



ప్రజాభూమి, కామవరపుకోట

లలితాశ్రీపీఠంనందు రెండో రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరీదేవిగా పూజలు అందుకు న్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన్ దుర్గాచార్యులు, శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో ప్రాతఃకాలమున శ్రీచక్రరాజమునకు యజమానులచే, భక్తులచే గోక్షీరాభిషేకం, త్రిదేవీ అష్టోత్తర కుంకుమపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సుదర్శనం.దుర్గబాబు బాలాత్రిపుర సుందరీదేవి, శ్రీచక్రరాజము యొక్క విశిష్టతను భక్తులకు తెలియజేసారు. తదుపరి యజమా నులకు మహదాశీర్వచనం చేసి తీర్ధప్రసాద వితరణ మరియు అన్నప్రసాదవితరణ చేసారు.

## గాయత్రి దేవి అవతారంలో పూజలు అందుకున్న అమ్మవారు



ప్రజాభూమి, జీలుగుమిల్లి

దేవీ నవరాత్రుల సందర్భంగా జీలుగుమిల్లి మండలంలోని స్వర్ణ వారి గూడెం పంచాయతీలో గల పాములు వారి గూడెం లోని రామాలయం వద్ద అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అక్టోబర్ రెండో తేదీ వరకు కు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు చెప్పారు. రెండవ రోజు గాయత్రీ దేవి అవతారంలో ఉత్సవాలలో టిడిపి జిల్లా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉండవెల్లి సోమ సుందరం పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. ఉదయం సాయంత్రం మహిళా భక్తుల ఆధ్వర్యంలో దేవి దేవి స్తోత్రాలు, లలిత సహస్ర పట్టిస్తున్నారు. సాయంత్రం ప్రత్యేక పూజలు భజన కాలక్షేపం, అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేస్తున్నారు.

## తాసిల్దార్ కార్యాలయం వద్ద వంటావార్పు కార్యక్రమం!

### బడి ఈడు పిల్లలతో నిరసన చేపట్టిన మహిళలు!



ప్రజాభూమి, కామవరపుకోట

నాయకా కులస్తులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కామవరపుకోట తాసిల్దార్ ఆఫీస్ నందు వంటావార్పుతో రిలే నిరాహార దీక్షలు కొమరం భీం నాయక కులస్తుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా పోరాడుతున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో సావు రేవుగా భావించి బడి ఈడు పిల్లలతో మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్య, వైద్యం ప్రాథమిక హక్కుల్లో ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వాలు మొండి వైఖరి అవలంబించడం చేత తమ పిల్లల భవిష్యత్తు కోసం దీక్షలు చేయవలసిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.కొమరం భీమ్ కులస్తుల సంఘం ప్రెసిడెంట్ రాంబాబు, జనరల్ సెక్రటరీ గోధుమ మధుబాబు, ట్రెజరర్ మీనింగ్ నరసింహారావు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు టీవీఎస్ రాజు మేనుగుల దుర్గారావు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఎరువులు కొట్టు వద్ద స్టాక్ రిజిస్టర్ కంపల్సరిగా ఉండాలి

### ఎరువుల కట్టలు రేట్లు విధిగా కనిపించేటట్లు ఉంచాలి



ప్రజా భూమి, కామవరపుకోట

కామవరపుకోట గ్రామంలో గల ఎరువుల షాపులను మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు మరియు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ఎస్ఐ కే. నాగరాజు మరియు వారి బృందం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కామవరపు కోట గ్రామంలో గల ఎరువులు షాపులైన మెస్సర్స్ కొండూరు రామమోహనరావు, మెస్సర్స్ కొండూరు నాగేశ్వరరావు, మరియు మెస్సర్స్ బచ్చు కృష్ణమూర్తి షాపులను వ్యవసాయ మరియు విజిలెన్స్ బృందం తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజిలెన్స్ ఎస్సై కె నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఎరువుల డీలరు తప్పనిసరిగా ఎరువుల నిల్వలకు సంబంధించి షాపు వద్ద స్టాకు వివరాలు మరియు ఎరువుల ధరలు రైతులకు కనిపించే విధంగా తప్పనిసరిగా షాపు ఆవరణంలో ఉంచాలని తెలిపారు. ఎరువులు కొనుగోలు మరియు అమ్మకం సంబంధించి బిల్లులు తప్పనిసరిగా రైతులకు ఇవ్వాలని, లేనియెడల ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు విజిలెన్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఉత్తమ బ్యాంకు గా సీతంపేటను అభివృద్ధిలో పథంలో ముందుకు తీసుకెళ్తా

### సీతంపేట సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు యలమర్తి శీనువాసరావు



ప్రజా భూమి, దెందులూరు ప్రతినిధి

దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సహకారంతో జిల్లాలోనే ఉత్తమ బ్యాంకుగా తీర్చిదిద్దుతానని సీతంపేట సహకార సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు యలమర్తి వీర వెంకట సత్యనారాయణ అన్నారు. మంగవారం సీతంపేట బ్యాంక్ కార్యాలయంలో బ్యాంకు కార్యదర్శి సరిగె నాగరాజు, బ్యాంకు డైరెక్టర్లు నర్రావుల గంగాభవాని , బాలిన రామచంద్రరావు ఆధ్వర్యంలో బ్యాంకు అధ్యక్షులు యలమర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీతంపేట బ్యాంకు 30 కోట్ల 40 లక్షల టర్నోవర్ లో నడుస్తుందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 3 కోట్ల రూపాయలు వరకు రుణాలు రైతులకు రైతు నేస్తం దీర్ఘకాలిక రుణాలను అందించామని అన్నారు. బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్లు ఉన్నాయని రైతులకు ఇబ్బంది లేకుండా సరైన సమయంలో ముందుగానే యూరియాతోపాటు అన్ని ఎరువులను రైతులకు అందించామని ఇప్పటికీ కూడా యూరియా సిద్ధంగా ఉందని అన్నారు. రైతులు తాము తీసుకున్న రుణాలను సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధి చెంది సక్రమంగా రుణాలు చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ పరసా వెంకటరావు, మాజీ బ్యాంక్ అధ్యక్షులు పర్వతనేని రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుసులూరి ప్రసాద్, బాలిన కుమారి, తదితరులు ఉన్నారు.

## ఆక్వా చెరువులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేసి, నెలరోజుల్లోపుగానే పూర్తి చేయాలి

### ఆయా గ్రామాల్లో టాం టాం వేసి, రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ..



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

ఏలూరు మండలం జాలిపూడి గ్రామంలో మంగళవారం ఆక్వా చెరువులను మత్స్యశాఖ అధికారులు, సంబంధిత రైతులతో కలిసి పరిశీలించి, పలువివరాలను అడిగి తెలుసుకుని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి ఆధారిటీ ఆక్ట్ ను ననుసరించి జిల్లాలోని ఆక్వా చెరువుల వివరాలను నిర్దేశించిన సమయంలోగా ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ఆయా గ్రామాల్లో టాం టాం వేసి, రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి, రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించినట్లయితే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. రిజిస్ట్రేషన్ కు సర్వే, ఇతర వివరాలను స్థానిక తహాశీల్దారు కార్యాలయం నుండి జాబితా తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, సచివాలయంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సచివాలయంలో మంచి కంప్యూటర్లు, క్వాలిటీ ఇంటర్ నెట్ సౌకర్యం ఉండేలా చూసుకుని వేగవంతంగా చేయాలన్నారు.కాంటూరు సర్టిఫికెట్ స్థానిక తహాశీల్దారు కార్యాలయంలో ఇస్తారని, రైతులు దగ్గర నుండి ఆధారు కార్డు, పట్టా ,1 బి మాత్రమే చాలునని రైతులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ నెల రోజుల్లోపుగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఆక్వా చెరువులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ 1 లక్ష ఎకరాలు 30 రోజులు లోపుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో అధిక విస్తీర్ణంలో ఆక్వాచెరువులు కలిగిన కలిదిండి, కైకలూరు, మండవల్లి, ముదినేపల్లి, నిడమర్రు, తదితర మండలాలలో ఆక్వా చెరువులు వివరాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు.జిల్లాలో 26 వేల 582 ఆక్వా చెరువులు ఉన్నాయని, వాటికి సంబంధించి చెరువు విస్తీర్ణం, యజమాని పేరు, ఆక్వా సాగు, వినియోగిస్తున్న ఎరువులు, తదితర వివరాలను విలేజ్ ఆక్వాకల్చర్ యాప్ లో ఇప్పటివరకు 20,900 పూర్తి అయ్యాయని, మిగిలినవి రెండు రోజుల్లో యాప్ లో పొందుపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డిడి బి.నర్సయ్య, తహాశీల్దారు జి.విజయ కుమార్,మండల మత్స్యశాఖ అధికారి ఏ. సతీష్ కుమార్ చౌదరి,మండల సర్వేయర్లు, పిషరీష్ సహాయకులు, రెవిన్యూ సిబ్బంది,ఆక్వా రైతులు, పాల్గొన్నారు.

## గర్భిణీలు తగు జాగ్రత్తలు తీసుకుంటే సుఖ కానుపుతోపాటు తల్లి బిడ్డల క్షేమంగా ఉంటారు: డాక్టర్ సుమ

ప్రజా భూమి, కామవరపు కోట



గర్భిణీలు తగు జాగ్రత్తలు తీసుకుంటే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని డాక్టర్ సుమ అన్నారు. కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామం కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకు వద్ద మన ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజు సందర్భంగా మహిళల ఆరోగ్యం పట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమం స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం తడికలపూడి ప్రాథమిక వైద్యశాల అధికారిని డాక్టర్ సిహెచ్ సుమ డాక్టరు బి బి జాన్ హెూమియోపతి వైద్యశాల అధికారిని డాక్టర్ రఫియా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహింప చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోని మహిళలందరూ కూడా ప్రతిరోజు వంట చేసేటప్పుడు ఎప్పుడైతే మంచి పౌష్టికాహారం తల్లి తీసుకుంటుందో అప్పుడు తల్లి ఆరోగ్యంగా ఉండే తల్లి కడుపులో పిండం అభివృద్ధి చెంది పుట్టే పిల్లలు కూడా ఆరోగ్యవంతులుగా పుడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టి అరుణ గర్భిణీ స్త్రీలకు వారు తీసుకునే ఆహార పద్ధతులపై అవగాహన కల్పించే విధంగా గర్భిణీ స్త్రీలకు వచ్చే వ్యాధులపై అంగన్వాడీ టీచర్లు తో కలిసి అవగాహన కల్పించారు. డాక్టరు బీబీ జాన్ మాట్లాడుతూ తడికలపూడి గ్రామంలో ఎక్కువ శాతం మహిళలు టొబాకో ప్రోడక్టు వాడుతున్నారు ముఖ్యంగా చుట్ట కాల్చడం నోటు లోపలికి ఆ పొగను పీల్చడం వల్ల నోటిలో వివిధ రకాల సంబంధిత వ్యాధులు వాళ్లకు వస్తా అన్నాయని నోటు క్యాన్సర్ కూడా వచ్చే అవకాశం ఉందని ఎవరు కూడా మారకద్రవ్యాలకు పొగాకు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు వచ్చి ఎక్కువ వైద్య సేవకులు ఉపయోగించుకోవడం జరిగింది వచ్చిన గర్భిణీ స్త్రీలకు అనారోగ్యంతో ఉన్న రక్త బలహీనతతో ఉన్న బీపీ షుగర్లతో ఉన్న మహిళలకు మందులు పంపిణీ చేయడం జరిగింది.గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో డాక్టర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామంలోని పెద్దలు చే పౌష్టికాహార పదార్థాలు ప్యాకెట్లు పాలు గుడ్లు ఆకుకూరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ సుమ, డాక్టర్ బి బి జాన్,డాక్టర్ రఫియా డాక్టర్ అరుణ,డాక్టర్ రాజు, ఏఎన్ఎం సుమలత ముఖ్య అతిధులు మాజీ సర్పంచ్ తూత లక్ష్మణరావు, బొంతు వెంకటేశ్వరరావు, తరికలపూడి కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ తూత బాలాజీ కుమార్, మాజీ పంచాయతీ సర్పంచ్ మేరకు సుందర్రావు, తడికలపూడి గ్రామపంచాయతీ అధికారి నాగరాజు, బోట్ల రాజు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొని వైద్య సేవలు అందజేశారు.

## నేడు దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించనున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

### దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్గా కలపాల శ్రీహరి ఎమ్మెల్యే చింతమనేని ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం

ప్రజా భూమి, దెందులూరు ప్రతినిధి



నియోజవర్గ ముఖ్య కేంద్రమైన దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దాత కలపాల శ్రీహరి రూ 3 లక్షల రూపాయల సొంత నగదు తో ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను బుధవారం ఉదయం 9 గంటలకు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ చేతులమీదుగా ప్రారంభించనున్నారు. అనంతరం దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ఎంపికైన టిడిపి నేత ప్రముఖ పారిశ్రామికవేత్త కలపాల శ్రీహరి నూతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయనున్నార ని దెందులూరు ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ సుందర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు)తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, బ్యాక్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొంటారని సుందర్ బాబు అన్నారు.

## గోపన్నపాలెం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు

### గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు



ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి

మండలంలోని గోపన్నపాలెం శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారికివేకువ జామునే పూజారులు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర సహస్రనామార్చనలు ఘనంగా చేశారు .దసరా సందర్భంగా మంగళవారం ఆలయ కమిటీ సభ్యులుకొండేటి హనుమంతు ,తోట రామకృష్ణ , కమిటీ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా ఆలయ కమిటీ వారు తగు ఏర్పాట్లు చేశారు.

## అభయ ఆంజనేయస్వామి దేవస్థానంలో అన్నదానం




ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి

ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా 300మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ వాస్తవ్యులు నల్లబోయిన నాగరాజు, రజిని దంపతులుఈ అన్నదాన కార్యక్రమానికి ధనసహాయాన్ని అందించినట్లు దేవస్థానం ఈవో పీ తారకేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,అర్చకులు, సేవా బృందం పాల్గొన్నారు.

## నేవీ ఆయుధ డిపోపై తప్పుడు ప్రచారాలు చేయొద్దు - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం మడకవారిగూడెంలో నిర్మాణం కాబోయే నేవీ ఆయుధ డిపోపై తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి దిశగా ఎన్డీఏ ప్రభుత్వం ముందడుగులు వేస్తోందని, ఈ క్రమంలోనే ఆయుధ డిపో ప్రాజెక్ట్ నిర్మాణం కాబోతుందని . అయితే, ఈ నిర్మాణం గిరిజన చట్టాలు, గిరిజన మనుగడకు విఘాతం కలిగిస్తుందని కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మొద్దని అన్నారు.డిపో స్థాపనతో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి.ప్రాంతం మొత్తం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుంది.ప్రజలకు మెరుగైన ఆరోగ్య సదుపాయాలు లభిస్తాయి.ప్రత్యేక పాఠశాలలు, విద్యా వసతులు ఏర్పడతాయి."ఇది కేవలం ఆయుధాలను నిల్వ ఉంచే డిపో మాత్రమే, ఎటువంటి తయారీ యూనిట్ కాదు. ప్రజలు అపోహలకు లోను కాకుండా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి" అని ఎమ్మెల్యే బాలరాజు స్పష్టం చేశారు.అలాగే, గతంలో ఈ ప్రాజెక్ట్ వేరే ప్రాంతానికి వెళ్లే పరిస్థితి ఏర్పడగా, ఎంపీ పుట్టా మహేష్ కృషితో జీలుగుమిల్లి మండలానికే ఈ ప్రాజెక్టును తీసుకురావడంలో సఫలమయ్యామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఘనంగా సీతంపేటలో దసరా నవరాత్రి ఉత్సవాలు



దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు దెందులూరు మండలం సీతంపేట గ్రామంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, విశేష అలంకరణలు చేశారు. గ్రామానికి చెందిన పరసా ఏడుకొండలు, అంకం ప్రసాద్, బాలిన బాబు, కోకిరల చిట్టి, వెలివేల శివ దంపతులు అమ్మవారికి కుంకుమ అర్చన జరిపించి గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యంతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరారు.

## మహిళలు ఆరోగ్య పరిరక్షణకు "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి...కలెక్టర్ కె.వెట్రిసెల్

ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రత్యేక ప్రతినిధి

ఏలూరు మండలం జాలిపూడి యంపి అప్పర్ ప్రైమరీ పాఠశాలలో మంగళవారం స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, పిహెచ్సిని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఉదయం 11:00 వరకు ఎంతమంది మహిళలు వైద్యపరీక్షలు, వైద్య సేవలు చేశారని అడగగా70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారులు జిల్లా కలెక్టరుకు తెలిపారు. ప్రజలుతో జిల్లా కలెక్టరు మమేకం అయ్యి, వైద్యసేవలు, పరీక్షలు బాగా చేశారా, మందులు, ఆరోగ్య సలహాలు ఇచ్చారా అడగగా బాగానే చూశారని చెప్పడంలో జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామంలో గ్రౌండు వాటరు బాగోలేదని చెప్పడంలో జిల్లా కలెక్టర్ వెనువెంటనే స్పందించి ఆర్ డబ్ల్యూ యస్ అధికారులకు చరవాణి ద్వారా మాట్లాడారు. గ్రామానికి వచ్చి ప్రజలతో మాట్లాడి వాటరు పరీక్షలు జరిపి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూ యస్ అధికారులకు జిల్లా కలెక్టరు ఆదేశించడంతో మహిళలు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబంతో పాటు సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. తల్లి అనారోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ముందుకు పోయే పరిస్థితి ఉండదన్నారు. తల్లి గర్భిణీగా ఉన్నప్పుడు మంచి పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సంతానం కలుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు వేల కోట్లాది రూపాయలతో పౌష్టికాహారం అందిస్తున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కోరారు. సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోరు 02వ తేదీ వరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలకు, ఆడపిల్లలకు 14 అంశాలలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళ ఆరోగ్యం బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఆరోగ్యం ఉండగలనేదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మహిళలు, కిశోర బాలికలకు స్క్రీనింగు, రక్తపోటు, మధుమేహం, క్యాన్సరు వంటి వ్యాధులను ముందుగానే గుర్తించడం, నోటి క్యాన్సర్, రొమ్ముక్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షల నిర్వహణ, రిఫరల్ సేవలు అందించడం జరుగుతుందన్నారు. కిశోర బాలికలకు, మహిళలకు రక్తహీనత పరీక్షల నిర్వహణ, చికిత్సలు చేయడం, క్షయపరీక్ష, పిల్లల్లో సైకిల్ సెల్ గర్తించి వైద్య సేవలు అందించడం, గర్భిణీ ప్రసూతి పరీక్షలు, పిల్లలకు టీకా సౌకర్యం, గర్భవతుల పరీక్షలు నిర్వహణ పోషకాహరం ఆవశ్యకత గురించి వివరిస్తారని తెలిపారు. రక్తదాన శిబిరాలు నిర్వహణ, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు అందించడం ప్రత్యేక వైద్య శిబిరాలు ద్వారా సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు జి.విజయకుమార్, వైద్యాధికారులు డా.ఆర్. ఫణీంద్ర కుమార్, డా.సి.హెచ్. పూర్ణ శ్రీనివాసు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.



ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

బుధవారం , 24 సెప్టెంబర్, 2025


## ఉత్తమ అవార్డు అందుకున్న వీర రాఘవ రావు



యు కొత్తపల్లి ప్రజా భూమి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ ను అందుకున్న యు.కొత్తపల్లి మండలం, ఉప్పాడ గ్రామ వీవర్స్ కాలనీ నివాసి నక్కిన వీర రాఘవ రావు ను వర్మ అభినందించారు. ఇటీవల వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, ఎలైట్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మన పిఠాపురం నియోజకవర్గానికి చెందిన వ్యక్తిగా పొందినందుకు,"మంచికి మహారాజు వర్మ" అని తన పుట్టినరోజు సందర్భంగా పాట రాసినందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. పర్వదినాలు, ప్రముఖ వ్యక్తుల జీవిత చరిత్రలు ఆధారంగా విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విధంగా పాటలు రాస్తున్నానని, బ్రహ్మర్షి డాక్టర్ కవి శేఖర్ ఉమర్ అలీషా, గుంటూరు శేషేంద్ర శర్మ, డాక్టర్ బోయి భీమన్న, కందుకూరి వీరేశలింగం, "ప్రశాంత హిమాద్రి – నరేంద్ర మోదీ" మంచితనం అంటే చంద్రబాబు, ముద్దుబిడ్డ అంబేద్కర్, వంటి గొప్ప వ్యక్తులు జీవితాలపై తాను రాసిన వ్యాసాలు, పాటలు అంతర్జాతీయ స్థాయిలో ప్రచురితమయ్యాయని అంతేకాకుండా తాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి , పాఠ్యపుస్తక రచయితగా, ఈ కంటెంట్, పాఠశాల దీక్ష ప్లాట్ ఫామ్ కొరకు వీడియోలు, విద్యార్థుల కొరకు మాడ్యూల్స్ కూడా రాస్తున్నానని నక్కిన వీర రాఘవరావు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఆదిత్య విద్యార్థులు

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం



కాకినాడ జిల్లా జి. మామిడాడ లో సోమవారం జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్.19 బాస్కెట్ బాల్ పోటీలలో అమలాపురం ఆదిత్య జూనియర్ కాలేజ్ ఇంటర్ విద్యార్థులు అప్పారి జగన్ ,వీరమల్లు హేమంత్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి. ఎస్. వి. ఎస్. చలపతిరావు తెలిపారు. వచ్చే నెలలో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో వీరు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ క్రీడాకారులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి,సెక్రెటరీ కృష్ణ దీపక్ రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.

## 8వ విష్ణు సహస్ర నామ పారాయణం నక్షత్రమాల 27సార్లు



ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట

స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో విష్ణు సహస్రనామ పారాయణం జన్మనక్షత్రం సందర్భంగా గోవింద విష్ణు సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించి 27 సార్లు నక్షత్రమాల పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బొండా విజయ మల్లిక, మానేపల్లి స్వాతినాగలక్ష్మి, మానేపల్లి విజయలక్ష్మి, మానేపల్లి రజిని, కొత్త ఇందిర, బొండాడ శ్రావణి, మాతంశెట్టి లావణ్య, ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఈ సందర్భంగా బొండా విజయ మల్లిక మాట్లాడుతూ 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన విష్ణు సహస్ర పారాయణం ఈరోజు 27 నక్షత్రమాల పారాయణం నిర్వహించామని పకృతి వైపరీత్యాలు నుండి జీవజాతులను కాపాడాలని ఆ భగవంతుని కోరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, జగ్గంపేట ఆర్యవైశ్య సంఘం మహిళలు వాసవి క్లబ్ మహిళలు వనితా క్లబ్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విష్ణు సహస్రనామ పారాయణం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మెప్మా డిపార్ట్మెంట్ వీధి వ్యాపారస్తులకు లోక కళ్యాణ మేళ

ప్రజల భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పురపాలక సంఘ పరిధిలో మెప్మా సిఎంఎం కె.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో రథాలపేట నందు గల అంబేద్కర్ భవనం నందు కమిషనర్ అధ్యక్షతన వీధి వ్యాపారస్తులకు లోక కళ్యాణ మేళ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.ప్రియం వద కాకినాడ జిల్లా వారు లోక కళ్యాణ్ మేళ 2.0 కార్యక్రమము 17వ నుండి 2 వరకు ప్రతి యు.ఎల్బి లోను జరుగుతాయి.ఈ కార్యక్రమంలో వీధి వ్యాపారస్తులు లకు మొదటి విడతగా 15000/%-% రెండో విడతగా 25000/బి మూడో విడతగా 50,000/బి రుణాలు పెంచినట్లు తెలిపారు.డిజిటల్ ట్రాన్సాక్షన్స్ ఫోన్ పే ,గూగుల్ పే,పే టిఎం ట్రాన్సాక్షన్స్ ఉపయోగించుటవలన ప్రతినెల 100/బి రూపాయల పైన క్యాష్ బ్యాక్ వస్తుందని తెలియజేశారు.బ్యాంక్ నుండి తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తే బ్యాంకు వారు మన ముందుకే వచ్చి రుణాలు మంజూరు చేస్తారు అని తెలియపరిచినారు.ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం వారు 2029 వరకు పొడిగించినట్లు తెలిపారు.పిఠాపురం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సతీష్ ఇ శ్రమ గురించి మరియు శ్రమ యోగి మందాన యొక్క ప్రయోజనాలు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్,సెంట్రల్ బ్యాంక్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పీఎం స్వనిధి, ముద్ర ,పిఎం ఈజీపి, పిఎంఎఫ్ఎంఈ లోన్లు గురించి చెప్పడం జరిగింది.పోస్టల్ డిపార్ట్మెంట్ మేనేజర్ రాజ్ కుమార్ పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా జరుగు డాక్ పే కార్డు, అకౌంట్స్ ఓపెనింగు ఇన్సూరెన్స్ వలన ఉపయోగాలు తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమం నందు మెడికల్ డిపార్ట్మెంట్ వారు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్లు ఆర్బిఐ వారి ద్వారా పి ఎం ఎస్ బి వై , పి ఎం జె జె బి వై , అటల్ పెన్షన్ వలన ఉపయోగాలు గురించి చెప్పడం జరిగింది.సానిటరీ ఇన్స్పెక్టర్ మున్సిపల్ ఆఫీసు వారు ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్స్ వలన ఉపయోగాలు మరియు వాడిన చెత్తను డస్ట్ బిన్స్ ఉపయోగించాలి అని తెలియపరిచినారు. ఈ కార్యక్రమమునకు టీఎల్.హెచ్ డి పిఎంయు రవిశంకర్,వార్డు కౌన్సిలర్ కోళ్ల బంగారు బాబు,టిడిపి నాయకులు బొజ్జ సతీష్ మెప్మ సిబ్బంది ,టౌన్ వెండింగ్ కమిటీ మెంబర్స్, ఎస్ ఎల్ ఎఫ్ ఆర్ పి లు,టిఎల్ఎఫ్ఆర్పి,డి జి లక్ష్మి లు,వీధి వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన మత్స్యకారులు: కాలుష్య కారక పరిశ్రమలు మూసివేయాలి మత్స్య సంపద లేక ఆకలి కేకలు



యు.కొత్తపల్లి ప్రజాభూమి


తీర ప్రాంతంలో ఏర్పాటు చేసిన కాలుష్య కారక పరిశ్రమలను తొలగించాలంటూ మత్స్యకారులు కదం తొక్కారు మత్స్య సంపద అంతరించిపోవడంతో జీవనం సాగించలేక మా ఆకలి కేకలు ఎవరికి వినిపించటం లేదంటూ మంగళవారం ఉప్పాడ రింగ్ రోడ్డు సెంటర్లో ధర్నా చేపట్టారు సముద్రంలోకి నేరుగా మలుషిత జలాలు వదిలేయడంతో మత్స్య సంపద అంతరించిపోతుందని గత కొంతకాలంగా అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తున్న పట్టించుకునే దాఖలాలు లేవని వాపోయారు గతంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు తప్ప చర్యలు మాత్రం తీసుకో లేదని తెలిపారు మత్స్య వేట తప్ప వేరే పని చేతగాని మత్స్యకారులను ఆదుకోవాలని తెలిపారు మత్స్యకారుల సమస్యను తీర్చకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఉప్పాడ సర్పంచ్ ఉమ్మిడి మేరీ, జాన్, గంటా విజయ్ కుమార్, నక్క మణికంఠ, సురాడ రాజు, తదితర మత్స్యకార నాయకులు, భారీగా మత్స్యకారులు పాల్గొన్నారు

**మత్స్యకారల పెద్దలతో కమిటీ వేసి చర్యలు తీసుకుంటాం**

మత్స్య సంపద కలుషిత జలాలతో అంతరించిపోతుందని మత్స్యకారులు చేపట్టిన ధర్నాకు అధికారులు ఆర్డిఓ మల్లిబాబు, జెసి రాహుల్ మీనా, పోలీస్ అధికారులు చర్చలు జరిపారు కమిటీని ఏర్పాటు చేసి కలుషిత జలాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని మత్స్యకార పెద్దలకు హామీ ఇచ్చారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.




రాష్ట్ర అసెంబ్లీలో మంగళవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మంత్రివర్యులు పాజిబిలిటీ ఉందో లేదో అన్నది పరిశీలిస్తామని అన్నారని దీనిపై ఈ సభకు గౌరవమంత్రికి విన్నవించుకుంటున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాలుగోసారి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఈ మధ్యనే సభను కూడా నిర్వహించుకున్నామని ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గంలోనూ ఒక పారిశ్రామికవేత్త, ఒక వ్యవసాయదారుడు, ఒక సర్వీస్ మాన్ ఉండాలనుకున్నారో ఆ ఆలోచనకు అనుగుణంగా మా ప్రాంత జగ్గంపేట నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉన్న ప్రాంతం జాతీయ రహదారికి 12 కిలోమీటర్ల దూరంలో, కాకినాడ పోర్ట్ కి 50 కిలోమీటర్ల దూరంలో, విమానాశ్రయానికి 31 కిలోమీటర్ల దూరంలో ఉన్న జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామం లో గల 525 ఎకరాలు స్థలాన్ని ఇండస్ట్రియల్ పార్కుకి కేటాయించాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. ముఖ్యంగా జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో 42 పెంకు పరిశ్రమలు ఉండేవని వాటి ద్వారా 4,000 మంది పైబడి ప్రత్యక్షంగాను 1500 మందికి పైబడి పరోక్షంగాను జీవనోపాధి పొందే వారిని మారుతున్న కాలానికి అనుగుణంగా స్లాబ్ సిస్టం రావడంతో పెంకు పరిశ్రమలు మూతపడ్డాయని అన్నారు. వ్యవసాయ ఆధార ప్రాంతమైన జగ్గంపేట నియోజకవర్గంలో ఇప్పుడు దేవి ఫిషర్స్ రొయ్యల ఫ్యాక్టరీ తప్ప మరొక పరిశ్రమ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గా నికి ఒక ఇండస్ట్రియల్ పార్కు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని హా మీలో భాగంగా 525 ఎకరాలను ఇండస్ట్రియల్ పార్క్ కేటాయించి ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని దీనికి మంత్రి వర్యులు పాజిబిలిటీఇచ్చి ఆమోదించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో అన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ రద్దు చేయాలి

### ఏపీఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు నకుల రాజు డిమాండ్.

ప్రజా భూమి అమలాపురం ప్రతినిది



ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఎస్/16 డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం అమలాపురం త్రిరత్న బుద్ధ విహార్ నందు అధ్యక్షులు బత్తుల నకుల రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను సమావేశం తీవ్రంగా వ్యతిరేకించింది. మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడంతో పేద ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఇతర పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, పేద ప్రజలకు వైద్య సహాయం ఖర్చుతో కూడుకుంటుందని, పేదవారికి ఉచిత విద్య, వైద్యం అందాలే తప్ప నిర్వీర్యం చేయడం ఎంతవరకు సమంజసమని బత్తుల నకుల రాజు అన్నారు. ఈరోజు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కొన్ని లక్షల మంది పేదవారు ఉచిత వైద్యం పొందుతున్నారని, ప్రైవేటు పరం చేయడం వారికి అన్యాయం చేయడం అవుతుందని అన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను సమావేశము తీవ్రంగా ఖండించింది. సంఘ సర్వసభ్య సమావేశాన్ని అక్టోబర్ నెల రెండవ శనివారం నిర్వహించాలని తీర్మానించడమైనది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, ఆర్థిక కార్యదర్శి సాధనాల సత్యనారాయణ, ఎం.రవి, బి.రమేష్ బాబు, కె.శేషగిరిరావు, మట్టా శ్రీనివాస్, భయ్యా మోహన్, గెడ్డం ప్రదీప్, కె.కళ్యాణ్ బాబు, కోట సత్యనారాయణ, బి.మనోహర్ రాజు, జి.రవికుమార్, యు.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపర్తి లో పౌష్టికాహార మహోత్సవాలుస్వస్థనారి స్వశక్త పరివార్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండల లింగంపర్తి పౌష్టికాహార మాసోత్సవాలు ఈనెల 17వ తేదీ నుండి వచ్చే నెల 16 వరకు నిర్వహించనున్నామని ఐసీడీస్ సీడీపీఓ పద్మావతి తెలిపారు.ఈ సందర్భంగా లింగంపర్తి సచివాలయం 2 లో సుపోసిత్ భారత్ సక్షం భారత్, మరియు స్వస్థనారి సుసక్త పరివార్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్ హాజరయ్యారు. గర్భవతులు బాలింతలు తీసుకోవాలసిన ఆహారాని సూచించారు. స్థూలకాయ నివారణ, శిశు చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు, బాల్య దశ సంరక్షణ, పురుషుల భాగ స్వామ్యం, సమన్వయ చర్యలు , సమగ్ర పోషణకు బలమైన అడుగు అనే విషయాలపై సంభధిత అధికారులు అవగాహన కల్పించారు. అంగన్వాడీ విద్యార్థులు తల్లులకు కి క్విజ్ నిర్వహించారు. తండ్రులకు తమ తమ ఆడబిడ్డలతో బైక్ పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి నాయకులు చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, వరుపుల దుర్గ వేణి, పెంటకోట శ్రీధర్, నూకతాటి ఈశ్వరుడు,ఐసిడిస్ సిడిపిఓ పద్మావతి సూపర్వైజర్ కె సూర్య కుమారి గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఆరోగ్య శాఖ అధికారులు.అంగన్వాడీ,టీచర్స్, హెల్పర్ ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

## స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్‌లో పాల్గొన్న అన్నవరం కూటమి శ్రేణులు

ప్రజా భూమి శంఖవరం



శంఖవరం మండలం అన్నవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో కూటమి శ్రేణులతో కలిసి ఆరోగ్య శాఖ అధికారులు స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్,రక్తపోటు,మధుమేహం నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్, గర్భాశయ కాన్సర్ మొదలైన వ్యాధులకు నిర్ధారణ పరీక్షల నిర్వహించారు.వ్యాధి సంబంధిత మందులను రోగులకు అందించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు మాజీ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు,మడ్డు వీరబాబు,రాజాల చిట్టిబాబు,పలివెల సతీష్, రాయవరం శీను,కృష్ణ,జనసేన నాయకులు తుమ్మల సత్యనారాయణ,నేరిబాబు,పంచాయతీ సెక్రెటరీ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఈ అబ్బాయి ఆచూకీ తెలియజేయండి

ఉప్పలగుప్తం ప్రజాభూమి



అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామం అంబేద్కర్ నగర్ కి చెందిన పరమట హరీష్ వయస్సు 28 సంవత్స రాలు. ఇతను సుమారు 12 రోజులుగా కనప డంలేదు.అన్ని ప్రాంతా లలో కుటుంబ సభ్యులు వెతికుతున్నారు. ఇంటినుండి వెళ్ళిపోయ నప్పుడు తను సిమెంట్ కలర్ షర్ట్,లైట్ బ్లూ ఫాంట్ ధరించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. తను ఆచూకీ తెలియకపోవడం తో అమలాపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఆశ్రయించ గా,రూరల్ పోలీసులు మిస్సింగ్ కేసునమోదు చేశారు. దయచేసిఎక్కడేనా కనిపిస్తే 967672 4414, 9133744953, ఈ నెంబర్లకు సమాచారం తెలియజేయాలనీ కోరారు.

## ఆనందంగా జరుపుకోండి సహకరిస్తాం...

**సైలెన్సర్ తీసి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే తాటతీస్తాం....**

**ఫ్యాన్స్ ను సహకరించాలని కోరిన పట్టణ సీఐ వీరబాబు...**



ప్రజా భూమి ప్రతినిధి, అమలాపురం

బుధవారం రాత్రి ఓ జి సినిమా విడుదల సందర్భంగా అభిమానులు ఆనందంగా జరుపుకోవాలని పట్టణ సీఐ వీరబాబు అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా సైలెన్స్ ర్లు పీకి రోడ్లపై విచ్చలవిడిగా తిరిగితే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. అమలాపురం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ నాయకులతో మంగళవారం తన కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దయచేసి ఎవరు విచ్చలవిడితనాన్ని ప్రదర్శించకుండా సినిమా చూసి హాయిగా వెళ్లాలని ఆయన కోరారు. ఈ విషయంలో ఫ్యాన్స్ నాయకులు తమకు సహకరించాలన్నారు. తప్పని సరిగా తాము పోలీస్ లకు సహకరిస్తామని నాయకులు నల్లా చిట్టిబాబు, నల్లా నాయుడు, ఏడిద శ్రీను, సుదా చిన్నా, గుర్రాల కన్నా, ఆర్ డి ఎస్ ప్రసాద్, ముద్రగడ తదితరులు హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితి లో డి జె బాక్సులు అనుమతించమని పట్టణ సి ఐ వీరబాబు స్పష్టం చేశారు.

## రెడ్డిపల్లి గ్రామంలో వైద్య శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి, అమలాపురం

అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామంలో స్వస్తి నారీ స్వసస్థి పరివార అభియాన్ మెడికల్ క్యాంపు గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. క్యాన్సర్. బిపి షుగర్. వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై వైద్యులు ప్రజలకు సూచనలు ఇచ్చారు. మందులను ఉచితంగా అందజేశారు. అలాగే రోగులకు కొన్ని రకాల టెస్టులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరాటం సూర్య భాస్కరరావు. వెంకటేశ్వర కళాశాల కరస్పాండెంట్. కె.వి.ఆర్.ఎన్ నరసింహారావు. పిఏసిఎస్ డైరెక్టర్ కొలిశెట్టి జయప్రకాష్. ఎంపీటీసీ సత్తి ఆదిలక్ష్మి సూరిబాబు. గ్రామ సచివాలయం కార్యదర్శి గణపతి. నల్లా సతీష్. వీఆర్వో గంధం దొరబాబు. కళాశాల ప్రిన్సిపల్ కె మనోహర్.పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సమనస రాంబాబు. వీర వేణి. వైద్యులు అమృత. అన్నామని. హేమ విజిత. పద్మజ. ఎం జ్యోతి. శివకుమార్. ఆనంద్ శేఖర్. అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు. రాజేష్. యాలంగి వరప్రసాద్. జాన్ పాల్ శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు

## అమలాపురం బైపాస్ రోడ్లో ట్రాఫిక్ నియంత్రణ



ప్రజా భూమిప్రతినిధి అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలా పురంలో భట్నవిల్లి పేరూరువరకు గల బై పాస్ రోడ్ లో తరుచూ వాహన ప్రమాదాలు జరుగుతుండటంతో స్థానిక పోలీసు యంత్రాంగం ఇన్స్పెక్టర్ స్థాయి నుంచి నివారణ చర్యలు చేపట్టింది. అమలాపురం సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు తన సిబ్బందితో ట్రాపిక్ బందోబస్తు చేపట్టారు. శేఖర్ బాబు వాహన దారులను ఎలిమెంట్ పెట్టుకోవాలని బండి యొక్క రికార్డ్స్ నెంబర్ ప్లేట్స్ పక్కగా ఉండాలని పోలీసు వారు ఆదేశాలు పాటించాలని. ఒక ప్రక్క రెవెన్యూ సిబ్బంది రోడ్ పెంచేందుకు భూసర్వే చేపట్టి శాశ్వత నివారణ చర్యలకు ప్రత్యామ్నాయ ఏర్పట్లు చేపడు తుండగా ప్రమాదాలు జరిగే ఆమని ప్యాక్టరీ జంక్సన్ వద్ద పోలీసులు ట్రాపిక్ కంట్రోలు చేసేందుకు సిబ్బంది ని నియమించి ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు గైకొన్నారు.

## నూతన ఎంపీడీవో రవికుమార్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ)గా నూతనంగా భాద్యతలు చేపట్టిన సిహెచ్ రవికుమార్ వర్మ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఏలేశ్వరం మండల పరిషత్ ఉపాధ్యక్షులు చిక్కాల. రాజ్యలక్ష్మి దేవి లక్ష్మణరావు మరియు తిరుమాలి ఎంపిటిసి సభ్యులు పసల. సూరిబాబు భద్రవరం ఎంపిటిసి సభ్యులు కొప్పుల. బాబ్జి ఏఎంసి డైరెక్టర్ శెట్టి. చిన్నా కూటమి నాయకులు



## గాయత్రి అలంకరణలో లేపాక్షి దుర్గాదేవి

ప్రజా భూమి,లేపాక్షి



ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గాయత్రి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. మంగళవారం ఉదయం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ లు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవిని అర్చకులు గాయత్రీ అలంకారంలో తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు,ఆలయ నిర్వహణ అధికారి నరసింహమూర్తి, పురావస్తు శాఖ సహాయకులు రాము, దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జునలతో పలువురు పాల్గొన్నారు.

## వైకాపా మైనారిటీ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఫారూఖ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణానికి చెందిన ఎస్ ఎం ఫారూఖ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుండి ఆయనకు నియామక ఉత్తర్వులు అందాయి. ఇందులో భాగంగా మంగళవారం మైనార్టీ నాయకులు స్థానిక పార్టీ కార్యాలయంలో ఫారూఖ్ ను అభినందించారు. అనంతరం ఫారూఖ్ మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైకాపలోపేతం కోసం శక్తివంతన లేకుండా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వైకాపా నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూలకుంట బాబావలి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సూర్య మోహన్, వార్డ్ ఇన్చార్జిలు అయూబ్ బేగ్, ఆసిఫ్ ఖాన్, డిష్ చాంద్, అంబేద్కర్ నవీన్, నాయకులు సల్మాన్, జంగం చందు ,షేక్ బాబాజాన్, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి 10 వేలు ఆర్థిక సాయం

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో టిడిపి కార్యకర్త నారాయణప్ప అనారోగ్యంతో మంగళవారం మధ్యాహ్నం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ తదితరులు మృతుని గృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నారాయణప్ప పార్టీ ఆవిర్భావం నుండి టిడిపి అభివృద్ధికి నాయకులతో కలిసి పనిచేశారు. ఆర్థిక సాయంగా పదివేల రూపాయలను నారాయణప్ప కుటుంబ సభ్యులకు వారు అందజేశారు. పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని వారికి నాయకులు భరోసా ఇచ్చారు. టిడిపి నాయకులు షేక్షావలి, ఎన్.బి.కె మూర్తి, హోటల్ బసవరాజు,గోవిందు, డిష్ మంజు, నాగరాజు తదితరులు మృతుడికి నివాళులు అర్పించారు.

## శ్రీ గాయత్రి దేవిగా వాసవి మాత

ప్రజాభూమి, ముదిగుబ్బ



మండల కేంద్రమైన ముదిగుబ్బలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో వాసవి మాత దర్శనమిచ్చారు. ఉదయం మహాగణపతి పూజ, కలిశారాధన, స్వస్తి పుణ్యాహవాచనం, నవగ్రహ మండపారాధన, అమ్మవారికి అభిషేకం మహా మంగళహారతి తీర్థప్రసాదల వినియోగం జరిగినట్లు పురోహితులు తిరుచానూరు బాల రంగాచార్యులు, లోక రామాచార్యులు తెలియజేశారు. మంగళవారం రాత్రి పూజా కార్యక్రమం తో పాటు శ్రీ లలితా పారాయణం కుంకుమార్చనను ఆర్యవైశ్య మహిళా సభ్యులు నిర్వహించారు. గాయత్రీ దేవి అలంకరణ పూజకు ఉభయలుగా అంబటి జయశ్రీ, హరినాథ్, అంబటి కృష్ణవేణమ్మ చలపతి, అంబటి శ్రీవాణి ప్రకాష్, చిలమకూరి స్వర్ణ శ్రీధర్, చిలమకూరి ధనలక్ష్మి సత్యనారాయణ, చిలమకూరి లక్ష్మీకుమారి కుమార్తె, అల్లుడు సాయి చందన దీపక్ లు ఉపయోగకరించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థ అన్న ప్రసాదం వినియోగం జరిగింది. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యూత్, ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## నేడు రైస్ స్మార్ట్ కార్డులు పంపిణీ

ప్రజాభూమి ముదిగుబ్బ



ముదిగుబ్బ మండలంలో బుధవారం నుండి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రైస్ స్మార్ట్ కార్డులను ఆయా డీలర్ల వద్ద పంపిణీ చేయడం జరుగుతుందని ఇన్చార్జ్ సిఎస్డిటి సురేంద్రనాథ్ మంగళవారం తెలియజేశారు. ముదిగుబ్బ మండలంలోని 25 పంచాయతీల పరిధిలో 54 ప్రభుత్వ చౌక ధాన్య డిపోలు ఉన్నాయని వాటి ద్వారా ప్రతినెల 18,838 మంది కార్డుదారులకు డీలర్ల ద్వారా రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలానికి వచ్చిన 18838 రైస్ స్మార్ట్ కార్డులను ఆయా డీలర్లకు అందించడం జరిగిందన్నారు. ఆయా సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఈ పౌర సరఫరా యాప్ ద్వారా అనుసంధానం చేసుకొని ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇకనుండి ఈ కార్డు ద్వారా ప్రతినెల రేషన్ ఇతరత్రా ప్రభుత్వం సర్పంచ్ చేసే సరుకులను పొందవచ్చని తెలియజేశారు.

## సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### -విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలి-పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్




దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. ఆయా విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులు నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం తగదన్నారు. విద్యాశాఖ అధికారుల తీరును నిరసిస్తూ మంగళవారం పిడిఎస్ యూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు విద్యాసంస్థలకు దసరా సెలవులను ప్రకటించిందని తెలిపారు. అయితే ఈ దసరా సెలవుల్లో పలు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు సెలవులను పాటించకుండా విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈ రకంగా విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తే విద్యార్థులు మానసిక ఆవేదనకు గురై అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. విద్యార్థులను మానసిక వేదనకు గురిచేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, అలాంటి విద్యా సంస్థలకు అండదండలు అందించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పిడిఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థల ముందు ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా నాయకులు భగత్, నాగేంద్ర, పట్టణ నాయకులు మహేష్, సురేష్, రాజు, నందీష్, సుభాష్, మంజునాథ్, అభిషేక్ పాల్గొన్నారు.

## జెకె పల్లిలో పొలం పిలుస్తోంది

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండల పరిధిలోని జొన్నల కొత్తపల్లి గ్రామంలో మంగళవారం పోలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సాగుచేసిన వేరుశనగ కంది ఇతరత్న పంటలను అధికారులు పరిశీలించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రైతులతో మాట్లాడుతూ... రైతులు క్రిమిసంహారక, రసాయనిక ఎరువులు తగ్గించాలని సూచించారు. సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పిస్తూ వీటిపట్ల మక్కువ చూపి అధిక దిగుబడి పొందాలని తెలియజేశారు. యూరియాను తగ్గించి నానో యూరియాను వాడుకోవాలని సూచించారు. ప్రస్తుత ఖరీఫ్లో పంటలు సాగుచేసిన రైతులు ఈ నెలాఖరులోగా ఈ క్రాఫ్ట్ బుకింగ్ చేయించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, ఏఈఓ మనోహర్ నాయక్, వీహెచ్ఏ ప్రియాంక, ఎంపీఈవో తేజస్విని తోపాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ పద్ధతిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### -సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను వివాదాస్పదమైన ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని సోషలిస్ట్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఖారీ అంజాద్ అలీ డిమాండ్ చేశారు. మంగళవారం హిందూపురం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 22వ తేదీన విజయవాడలో జరిగిన సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ ఇండియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్ సాబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆఫీజ్ అతావుల్లా ఖాన్ సాబ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఘనీ సాబ్ లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఈవీఎం లతో ఎన్నికల నిర్వహణపై వివాదాస్పదంగా చర్చ జరుగుతున్న సమయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఈవీఎంలతో ఎన్నికలు నిర్వహించాలన్న ప్రకటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ పార్టీల నాయకులలో ఉత్కంఠ నెలకొన్న సందర్భంలో పార్టీ రాష్ట్ర నాయకులు స్పందించి ప్రజల అభిప్రాయం ప్రకారం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వివాదాస్పద ఈవీఎం లతో కాకుండా బ్యాలెట్ విధానంతో పటిష్ట మైన భద్రతతో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని కి వినతిపత్రం సమర్పించి ఎన్నికలను ఈవిఎంలతో కాక బ్యాలెట్ తో పటిష్టంగా నిర్వహించాలని కోరినట్లు చెప్పారు. దీనికి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయమై కమిటీలో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇవ్వడం జరిగింది. సోషలిస్ట్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ఈవీఎంల ద్వారా అన్యాయం జరుగుతున్నదో వాటిని అరికట్టుటకు సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తొలి ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాదా పీర్, జిల్లా ఉపాధ్యక్షులు నూర్ అహ్మద్, జిల్లా కార్యదర్శి షేక్ ఉమర్, హిందూపురం అసెంబ్లీ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రణభేరికి తరలిన బిఎస్పీ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విజయవాడ నగరంలో బుధవారం ధర్నా చౌక్ లో జరిగే దళిత రణభేరికి హిందూపురం నుండి బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం బయలుదేరి వెళ్లారు. విజయవాడలో జరిగే ఈ కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్స్ అత్తర్ సింగ్, సురేష్ ఆర్య, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ తదితరులు పాల్గొన్నారు. బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రణభేరికి బయలుదేరారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో కి వచ్చినా నిత్యం దళితులపై దాడులు, దౌర్జన్యాలు, మానభంగాలు, అత్యాచారాలు జరుగుతూనే ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. దళితుల పట్ల పాలక పార్టీలకు చిత్తశుద్ధి లేకపోవడంతో అనేక సంఘటనలు జరుగుతున్నాయని, బహుజనులు అందరూ ఏకమై రాజ్యాధికార సాధించే దిశగా అడుగులు వేయాలని కోరారు. జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొనే ఈ సభకు హిందూపురం నుండి శిరివరం మూర్తి, పెద్దన్న, రామాంజినప్ప, తిరుమలేష్, చంద్రశేఖర్, రాజా, తరుణ్, అనిల్ తదితరులు బయలుదేరి వెళ్లారు.

## నేతాజీ నగర్ లో వార్డు పర్యటన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం లో భాగంగా చేపడుతున్న వార్డు పర్యటన మంగళవారం మున్సిపల్ పరిధిలోని నేతాజీ నగర్ లో జరిగింది. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తో పాటు వార్డులో అధికారులు పర్యటించి ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, నేతాజీ నగర్ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. నూతనంగా రహదారులు, మురికి కాలువలు ఏర్పాటు చేయడంతో పాటు నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే అవసరమైన అన్ని ప్రాంతాల్లోనూ వీధి దీపాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానున్న రూ.92 కోట్లతో వార్డుల అభివృద్ధి దిశకు తీసుకెళతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అశ్వర్థ నారాయణ, అంజి, మురగేశ్, లక్ష్మీ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల దాడుల్లో ఇద్దరు అరెస్ట్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించి ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హిందూపురం పరిధిలోని పట్టణం, హిందూపురం నుండి తూముకుంట వెళ్ళే ప్రధాన రహదారిలో సంతేబిదనూరుకు క్రాస్ లో ఒకరు, అలాగే కిరికెర క్రాస్ రోడ్డులో మరొకరిని అరెస్టు చేసినట్టు తెలిపారు. సదరు ఇద్దరు వ్యక్తులు, ఒక్కొక్కరు దగ్గర 96 హైవార్డ్స్ విస్కీ కర్ణాటక మద్యం కలిగి ఉండగా, మొత్తం 192 ప్యాకెట్స్ 20 లీటర్లు మద్యం కలిగి ఉండగా రెండు కేసులు నమోదు చేసి, రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరుక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుళ్ల నరసింహ, వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుళ్ల అంజి, రవీంద్ర, కుమార్, రంగధామ, శివ, సుధాకర్ రెడ్డి, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## దత్తత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



దత్తత కుటుంబాలను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని విధాలా ఆదుకోవాలని వివిధ శాఖలకు అధికారులు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం హిందూపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సరస్వతి అధ్యక్షతన పి4 కుటుంబాలకు సంబంధించి వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. దత్తత తీసుకున్న కుటుంబాల్లో ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని ఆర్థిక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆయా కుటుంబాల్లో విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుని ఉన్నత విద్యకు సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాలతో సమానంగా దత్తత కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివకుమార్, పి4 ప్రత్యేక అధికారి శ్రీకాంత్, ఏఎస్ఓ వలీనాథ్ రావు, హౌసింగ్ ఏఈ నారాయణ రెడ్డిలతో పాటు మండలంలోని వివిధ సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

### -పాండురంగనగర్ లో స్వచ్ఛత హీ సేవా

ప్రజాభూమి, హిందూపురం టౌన్




రోజు రోజుకు దెబ్బతింటున్న పర్యావరణాన్ని పరిరక్షించు కునేందుకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. మంగళవారం పట్టణంలోని పాండురంగ నగర్లో స్వచ్ఛత హీ సేవా వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలో స్వచ్ఛత హీ సేవా 2025 వారోత్సవాలలో భాగంగా పాండురంగ నగర్ ఉద్యానవన ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను పరిశుభ్ర పరిచి, చెత్త చెదారాన్ని ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రజలందరూ ప్రతి ఇంట్లోనూ, బయట చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారాన్ని ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దీనికి తోడు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని ఉపయోగించకూడదని, ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ పేపర్లు లాంటివి వాడకం వలన ప్రజలందరూ అనారోగ్య పాలవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలందరూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని, మన హిందూపురాన్ని, స్వచ్ఛ హిందూపురంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ప్రజలందరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేంద్రమ్మ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కోశాధికారి గంగాధరయ్య గుప్తా, డైరెక్టర్ గోపాల్, మునిరాజ్, అశ్వర్త నారాయణ, నాగకుమార్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఆర్పిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ఆర్పీఎఫ్.సిఐ. నాగేశ్వరరావు

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి




రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని ఆర్పిఎఫ్ కార్యాలయంలో ఆర్పిఎఫ్ సిఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా ఆర్పిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా రైల్వే ప్రయాణికులతో రైల్వే భద్రత గూర్చి అవగాహన కల్పించారు. అనంతరం సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ,రైల్వే శాఖకు ఎవరు కూడా దాడులు చేయరాదని,అలా చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు.రైల్వేలో దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘాను ఉంచడం జరిగిందని, ప్రయాణికులు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెట్టుకోవడం వలన దొంగతనాలు, మోసాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.రైల్వే శాఖ చట్టపరంగా ప్రయాణికులకు భద్రతతో పాటు అన్ని చర్యలను కూడా తీసుకోవడం జరుగుతుందని, రైల్వే ప్రయాణం సుఖవంతమైన ప్రయాణం అవుతుందని తెలిపారు.రైల్వే ప్రయాణికులకు ఆపదలో కానీ, ఏదైనా సమస్యలు ఏర్పడినచో రైల్వే శాఖ అధికారులకు తెలపవచ్చునని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో అనాధలకు బ్రెడ్లు, పంపిణీ,ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలోని 60 మంది రోగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈనెల 20వ తేదీ నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ తో పాటు ఎస్ఐ. కోటేశ్వరరావు, ఏఎస్ఐ.పుల్లయ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
బుధవారం , 24 సెప్టెంబర్, 2025

## గాయత్రీ దేవి అలంకరణలో మాలే గంగమ్మ తల్లి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మా లే గంగమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు మంగళవారం ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రారంభించా రు. రెండవ రోజున అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మ వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను వారు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజు ఒక అవతా రంలో ప్రజలకు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు.

## శ్రీ గాయత్రి దేవి అలంకారంతో అమ్మవారు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానం నందు శరన్నవరాత్రులు మహోత్సవ సందర్భంగా మంగళవారం అంగరంగ వైభవంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభించారు. రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 5 గంటల నుండి సుప్రభాత సేవ మహాగణపతి పూజ స్వస్తి వాచకం ప్రధాన కలశస్థాపన దీక్ష బంధనం చెడ్డీ పారాయణం మహా నివేదన మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విశ్వనాధుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి యాదాల వెంకట సుబ్రహ్మణ్యం, ప్రధాన కోశాధికారి మిట్ట సుధాకర్, ఉపాధ్యక్షులు తులసి సుధాకర్ మరియు కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా, రెండవ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. చక్కని పుష్పాలతో, ఆభరణాలతో, సంప్రదా యమయిన వస్త్రాలతో అలంకరించబడిన అమ్మవారు, రాజరాజేశ్వరి సర్వభూతహితైషిణిగా భక్తులకు కరుణాభావాన్ని ప్రసరించారు. దేవాలయం పరిసరాలు శోభాయమానంగా, భక్తులతో నిండిపోయిన దృశ్యం చూసిన ప్రతి ఒక్కరినీ భక్తిరసంలో ముంచెత్తింది ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించబడగా, సాయంత్రం నుండి భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ ప్రాంగణాన్ని గానమయంగా మార్చాయి. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దివ్యదర్శనాన్ని పొందుతూ, నవరాత్రుల ఉత్సాహాన్ని, ఆధ్యాత్మికతను ఆస్వాదించారు రాత్రి 9 గంటలకు, అమ్మవారికి మంత్రపుష్పార్చన, దశహారతులతో మహా మంగళహారతి ఘనంగా నిర్వహించబడనుంది. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం ఏర్పాట్లు చేయబడినట్లు ఆలయ కమిటీ తెలిపింది నిత్యం భిన్నమైన అలంకారాలతో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్న ఈ నవరాత్రులు, వాసవి పరమేశ్వరి భక్తులకు అద్వితీయ అనుభూతిని అందిస్తున్నాయి. ఆలయ అధికారులు భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టి, సౌకర్యాలందించడంలో విస్తృతంగా కృషి చేస్తున్నారు.

## టెంపోలో మంటలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని ఆటోనగర్ లో ఆగి ఉన్న టెంపో లో షార్ట్ సర్క్యూట్ సంభవించి ఒక్క సారిగా మంటలు చెలరేగిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఒక్కసారిగా మంటలు భారీగా వ్యాపించడంతో టెంపో ఇంజన్ భాగం కాలిపోయింది. గమనించిన స్థానికులు వెంటనే మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తూ, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు. టెంపో ఇంజన్ భాగంలో పూర్తిగా కాలిపోవడంతో యజమానికి భారీగా నష్టం వాటిల్లింది.

## వాయు'గండం'.. భారీ వర్షాలు

ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి



ఈశాన్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. గురువారం నాటికి ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం నాటికి అది వాయుగుండంగా మారుతుందని అంచనా వేసింది. వీటి ప్రభావంతో రాబోయే 4 రోజుల్లో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయంది. మంగళవారం శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## ఐ టి డి ఎ లో పిఓ సమీక్ష సమావేశం


ప్రజాభూమి, బుట్టాయగూడెం.



కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి కె రాములు నాయక్ అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేర్ పురం ఐటీడీఏ సమావేశం మందిరంలో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో పిఓ రాముల నాయక్ సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ అన్ని శాఖల అధికారులతో శాఖాపరమైన సమీక్ష, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరు పై చర్చించారు. శాఖాపరమైన కార్యకలాపాలు, ప్రస్తుత కార్యక్రమాలు ముఖ్యమైన అంశాలను సమీక్షించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం మరియు సమస్యలను సకాలంలో పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. ఈ సమావేశానికి ఐటిడిఏ, కె.ఆర్.పురం నందు ఉన్న అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

## నేడు సీఎం చంద్రబాబు పాలకొల్లు రాక :టూర్ ప్రోగ్రాం ఇలా

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం నాడు పాలకొల్లు రానున్నారు. రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ, సాయి పవన్ కుమార్ల వివాహ వేడుకలు లో పాల్గొనేందుకు వస్తున్నారు. సీఎం చంద్రబాబు బుధవారం నాటి ప్రోగ్రాం షెడ్యూల్ ఇలా ఉంది. మధ్యాహ్నం 12: 45 నిమిషాలకు గుంటూరు జిల్లా తాడే పల్లి మండలం ఉండవల్లి గ్రామం నుంచి పాలకొల్లు బైపాస్ రోడ్డుకు బయలుదేరుతారు. మధ్యాహ్నం ఒంటిగంట 15 నిమిషాలకు పాలకొల్లు బైపాస్ కు చేరుకుంటారు. 1:25కు బైపాస్ రోడ్ లో వివాహ వేడుక వద్దకు చేరుకుంటారు. మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు వివాహ వేడుకల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2: 30 కు పాలకొల్లు నుండి బయలుదేరి విజయవాడ మధ్యాహ్నం 3 గంటలకు చేరుకుంటారు.ఇప్పటి కే మంగళవారం హెలికాప్టర్ ట్రయిల్ పూర్తి చేశారు.పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు పూర్తి చేశారు.

## వైభవంగా మంత్రి నిమ్మల కుమార్తె వివాహ వేడుకల నిర్వహణ కు ఏర్పాట్లు పూర్తి

ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు



రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ, దుర్గా హరిహర సాయి పవన్ కుమార్ వివాహం ఈనెల 24వ తేదీ బుధవారం రాత్రి 12-39 నిమిషములకు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వివాహ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు అందరూ హాజరుకానున్నారు. ఇప్పటికీ 30 వేల మందికి పైగా ఆహ్వాన పత్రికలు అందజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాలకొల్లు చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో కళ్యాణ మండపాలు, భోజన సాలలు ఏర్పాటు చేశారు. పలు రకాలైన విందు భోజనాలు, ఫ్రూట్ జ్యూస్ డ్రింకులు ఏర్పాట్లు కూడా పూర్తి చేశారు. విఐపి, గేలరీలను కూడా ఏర్పాటు చేశారు. మంగళవారం హెలిపాడ్ వద్దకు సీఎం హెలికాప్టర్ ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. ఇప్పటికే పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు.

## ఆదివాసీ సంఘాలను అడుగు కదలనివ్వని పోలీసులు!

### ఏలూరు ఎంపీ పోలవరం శాసనసభ్యులు శాపనార్థాలను పక్షుల ఆలకించేయ్!

### ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికార పక్షంలో ఉన్నప్పుడు మరో మాట!





ప్రజాభూమి, జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతపు గిరిజనులు అంటే అందరికీ చులకనీనని, నిరక్షరాస్యతను అడ్డం పెట్టుకొని గిరిజనుల నిట్ట నిలువున ముంచుతున్న ప్రభుత్వాలు రాజకీయ నాయకులను ఆదివాసీ సంఘాలు దుమ్మెత్తి పోసాయి. జీలుగుమిల్లి మండలంలో వంక వారి గూడెం లో నేవీ ఆయుధ ఏర్పాటుకు గత మూడు సంవత్సరాల నుండి అనేక ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. నాటి ఏలూరు పార్లమెంటు సభ్యులు కోటగిరి శ్రీధర్, మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో విశ్వ ప్రయత్నం చేసి ఈ ప్రాంతంలో నేవీ డిపో ఏర్పాటు చేయమని స్పష్టమైన హామీ ఇచ్చారు. పంచాయతీ తీర్మానం, పీసా చట్టం తీర్మానం కు కట్టుబడి ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయమని చెప్పారని ఆదివాసి సంఘాలు పేర్కొన్నాయి. ఆనాడు ప్రస్తుత శాసనసభలు మాతో కలిసి పోరాటం చేశారని గుర్తు చేశారు. కోట్లకు కక్కుర్తి పడి, అయిన వారిని గిరిజన సంఘాలను, గిరిజలను భష్టు పట్టిస్తున్నాడని దుయ్యబట్టారు. గిరిజన సంఘాలను పోలీసులు మడక వారి గూడెం లోనే నిర్బంధించారు. నెట్టుకుంటూ రోడ్డుపైకి వచ్చిన ఒక్క అడుగు కూడా కదలకుండా పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి సిఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏలూరు నుండి వచ్చిన ఫోర్సు, పోలవరం నియోజవర్గంలోని అన్ని పోలీస్ స్టేషన్ నుండి వచ్చినటువంటి సిబ్బంది, తడికలపూడి, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పోలీసులు ఆదివాసి సంఘాలను, గిరిజనులను పొలిమేర కాదనికుండగా కట్టడి చేయగలిగారు. మధ్యాహ్నం వరకు గిరిజనుల ప్రయత్నాలు ఎప్పుడు అయ్యాయి. ఆదివాసి సంఘాలు వెనుతిరిగి వారి గూడెంలో రేపటి కార్యచరణ పై సమాలోచనలు జరిపారు. ఏది ఏమైనా ప్రారంభం ప్రారంభమై, ఎంతకైనా తెగిస్తావ్ ఆప్తం ఇరుపక్షాల గిరిజనులు, పోలీసులు తగ్గేదే లేదు భీష్మించి కూర్చున్నారు.

## మిల్లర్లపై కఠినమైన చర్యలు చేపడతాం : జెసి రాహుల్ కుమార్ రెడ్డి.

### రైతులకు పలు సందేహాలను నివృత్తి చేసిన జెసి రాహుల్ కుమార్ రెడ్డి.

పోడూరు ప్రజాభూమి ప్రతినిధి



ఎండనక వాననక రాత్రి పగలు తేడా లేకుండా ఆరుగాలం కష్టపడి పంటను పండించే రైతు దగ్గర నుంచి తేమ శాతం లో తేడా ఉందని రైతులను భయాందోళనకు గురిచేసి వారి దగ్గర నుండి అదనంగా డబ్బులను వసూలు చేస్తున్న మిల్లర్ల పై కఠినమైన చర్యలు చేపడతామని జెసి రాహుల్ కుమార్ రెడ్డి తెలియజేశారు.అలాగే ధాన్య విక్రయాల్లో దళారులను ఆశ్రయించి మోసపోవద్దని రైతులకు సూచించారు.మట్టపర్రులో మంగళవారం ధాన్యం కొనుగోలు పై అవగాహన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి జడ్డు వెంకటేశ్వరరావు అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.గతంలో విక్రయాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను రైతులు అడిగి తెలుసుకున్నారు.తేమశాతం తేడా,చిరిగిన గోనె సంచులు, కొరత తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఖరీఫ్ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బందులు పడకూడదని అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. గోనుసంచులు కొరత చిరిగిన సంచులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. తేమ శాతం తేడా విషయంలో మిల్లర్లకు నగదు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఆర్డీవో దాసిరాజు మాట్లాడుతూ ప్రతి రైతు రైతు సేవా కేంద్రంలో ట్రక్కు షీట్ తీసుకుని వేలిముద్ర వేసిన తర్వాతే హమాలీలు ఉన్న సమయంలో విల్లు వద్దకు ధాన్యాన్ని తరలిస్తే కొద్ది గంటల్లోనే ధాన్యం దిగుమతికి ఆలస్యం కాకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.కార్యక్రమంలో సర్పంచి దొమ్మేటి శ్రీను,తాసిల్దార్ ఎస్ఎం పాజిల్,జిన్నూర్ సొసైటీ అధ్యక్షుడు దేవుళ్ల ప్రసాద్,ఏడీఈ ఏడిఏ మురళి కృష్ణ, ఏవో ఎం.విశ్వేశ్వర రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబు, పంచాయతీ కార్యదర్శి సేవ కిషోర్, జున్నూరు సొసైటీ సెక్రటరీ రామకృష్ణ,రైతులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డు బలోపేతం దిశగా చర్యలు తీసుకోవాలి.

## పెండింగ్ లో ఉన్న కార్మికుల క్లెయిమ్స్ పరిష్కరించాలి

### -అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ.

తణుకు ప్రజాభూమి ప్రతినిధి



లక్షలాది మంది కార్మికులు సభ్యులుగా ఉన్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డును మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు.మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు.గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ బోర్డును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. సంక్షేమ బోర్డులో నిధులను సైతం పక్కన పట్టించిందని విమర్శించారు. సభ్యులు దాచుకున్న సొమ్ములను సైతం గత ప్రభుత్వం దోచుకుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కమిటీని నియమించిందని గుర్తు చేశారు. సుమారు 50వేల మంది క్లెయిమ్స్ పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గత ఎన్నికల సమయంలో సైతం భవన నిర్మాణ కార్మికులు కూటమి ప్రభుత్వానికి తమ మద్దతును తెలియజేశారని ఎమ్మెల్యే రాధకృష్ణ పేర్కొన్నారు.

## మండలంలో నేటినుండి నూతన రేషన్ కార్డులు పంపిణీ

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలో పంచాయితీ గ్రామాల్లో బుధవారం నుండి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తాసిల్దార్ సౌజన్య లక్ష్మి పేర్కొన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం డీలర్లు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా 14,185 రేషన్ కార్డు లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ఆ కుటుంబంలో ఒకరి వేలిముద్ర తీసుకొని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కొత్తగా వచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను జనవరి నెల నుండి పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నూతనంగా నమోదు చేసిన కార్డులను కూడా జనవరిలోనే పంపిణీ చేస్తామన్నారు. ఒక్క రేషన్ కార్డు కూడా మిస్ కావడానికి వీల్లేదని అధికారులను హెచ్చరించారు.

## డి బి టి ద్వారా రైతులకు డి ఏ పి, యూరియా పంపిణీ

ప్రజాభూమి, పుట్లూరు.




పుట్లూరు మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం నందు సోమవారం రైతులకు డిఏపి, యూరియా ను ఏపీవో కాత్యాయని ఆధ్వర్యంలో రైతులకు అందజేయడం జరిగినది ఈ సందర్భంగా ఏవో కాత్యాయని మాట్లాడుతూ పుట్లూరు పంచాయతీకి యూరియా 69. 3 మెట్రిక్ టన్నులు, డీఏపీ 81.9 మెట్రిక్ టన్నులు రావడం జరిగిందని 45 కేజీల యూరియా బస్తా ధర 266.50 పైసలు, 50 కేజీల డిఏపి బస్తా 1350 రూపాయలుగా ధర నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు డి ఏ పి,యూరియా కావలసినవారు తమ ఆధార్ కార్డు భూమి పాసుబుక్ మొబైల్ ఫోను తీసుకురావాల్సి ఉంటుందని ఆమె తెలిపారు

## ట్రాన్స్ ఫార్మర్ లో చోరీ

### -విద్యుత్ సరఫరా లేక ధర్మపురం వాసుల ఇబ్బందులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జిల్లాలోనే కాదు రాష్ట్రంలో సైతం ఎక్కడా లేని విధంగా హిందూపురం పట్టణంలో రాత్రి పది గంటలకే పోలీసులు హోటళ్లతో పాటు ఇతర దుకాణాలను మూయిస్తున్నారు. అయినప్పటికీ దొంగతనాలు మాత్రం ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఆ దొంగతనాలు సైతం మారుమూల, జనసంచారం లేని ప్రాంతాలలో జరగడం లేదు. ఏకంగా ప్రధాన రహదారుల్లో ఉన్న దుకాణాల్లో, నివాస గృహాల్లో జరుగుతున్నాయి. దీనికి నిదర్శనం మంగళవారం తెల్లవారు జామున సుమారు మూడు గంటల సమయంలో పురపాలక సంఘ కార్యాలయ సమీపంలో రహదారిలో ఉన్న విద్యుత్ సరఫరా అవుతున్న ట్రాన్స్ ఫార్మర్ లో దొంగలు పడి విద్యుత్ సరఫరాను నిలిపివేసి చాకచక్యంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు బిగించిన కాపర్ బుషింగ్ రాడ్స్, సెక్షన్ బోర్డు లో ఉన్న అల్యూమినియం ఫీజులను ఎత్తుకెళ్లారు. దీంతో ధర్మపురం ప్రాంతమంతా తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. ధర్మపురం ప్రాంత ప్రజలు విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో ఉక్కపోతతో అల్లాడిపోయారు. చివరకు విద్యుత్ శాఖ అధికారులకు విద్యుత్ సరఫరా ఆగిపోయిందని ఫిర్యాదు చేయడంతో విద్యుత్ శాఖ సిబ్బంది ట్రాన్స్ ఫార్మర్ వద్దకుమ వచ్చి పరిశీలించడంతో దొంగతనం జరిగిన విషయం బయటపడింది. 160 కె.వి ట్రాన్స్ ఫార్మర్ కావడంతో దానికి అవసరమైన బుషింగ్ రాడ్స్ ఇక్కడ లభించకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు బెంగళూరుకు వెళ్లి అక్కడి నుంచి కొనుగోలు చేసి, తీసుకొచ్చి బిగించే సమయానికి మధ్యాహ్నం అయింది. దొంగతనం జరిగిన వాటి విలువ సుమారు రూ. 20 వేల వరకు ఉంటుందని ఆ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ప్రధాన రహదారుల్లో విద్యుత్ సరఫరా అవుతున్న ట్రాన్స్ ఫార్మర్ లకు బిగించిన కాఫర్, అల్యూమినియం లాంటి వస్తువులను దొంగలు దోచుకెళుతున్నప్పటికీ పోలీసుల్లో కనీస చలనం సైతం కనిపించకపోవడం గమనార్హం. రాత్రి 10 గంటలకు దుకాణాలను మూయించి 11 గంటలకు పోలీస్ వ్యవస్థ నిద్రపోతుండడంతోనే ఈ మధ్యకాలంలో దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పోలీసులు నిద్రమత్తును వీడి గస్తీ పెంచి నేరాలను అదుపులోకి తీసుకురావాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## త్రిశక్తి పీఠంలో శ్రీ గాయత్రీ దేవిగా పూజలందుకున్న అమ్మవారు


ప్రజాభూమి, బుట్టాయిగూడెం.



స్థానిక త్రిశక్తి పీఠంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా రెండవ రోజు అమ్మవారు శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చి, పూజలు అందుకున్నారు. అర్చకుడు ఉడతా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం విశేష అలంకరణ, నిత్యార్చన, కుంకుమ పూజలు జరిపించారు. గ్రామానికి చెందిన చోడిశెట్టి పద్మ అమ్మవారికి నూతన వస్త్రాలు బహూకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు ఉదయం సాయంత్రం శ్రీ లలితా పారాయణం, దేవి స్తోత్రం పట్టణం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు.

## గాలాయగూడెం సొసైటీ అభివృద్ధికి ప్రణాళికతో ముందుకెళ్తా పూజారి వెంకటరత్నం నాయుడు

దెందులూరు, ప్రజా భూమి ప్రతినిధి



గాలాయగూడెం సొసైటీ అభివృద్ధికి ప్రణాళికతో ముందుకెళ్తానని గాలాయగూడెం సొసైటీ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగుల దేవునిపాడు ,సానిగూడెం, కొత్తపల్లి ,వేగవరం, గోపన్నపాలెం, మసీదుపాడు ,చల్లపల్లి ,పరిధిలో 3 వేల మంది రైతులు బ్యాంకు ఖాతాదారులుగా ఉన్నారన్నారు.సొసైటీ పరిధిలో 30 కోట్ల రూపాయల టర్నోవర్ జరుగుతుందని, ఈ ఏడాది కోటి రూపాయల వరకు రైతులకు రుణాలు అందించామని అన్నారు. బ్యాంకు పరిధిలో ఏడు కోట్ల వరకు ఫిక్స్ డ్ డిపాజిట్లు ఉన్నాయన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని సహకారంతో సార్వా సీజన్ ప్రారంభంలోనే యూరియాతో పాటు అన్ని ఎరువులు అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా సహకార సొసైటీ ద్వారా పెట్టుబడి సాయం అందించి అందరి సహకారంతో సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 24, సెప్టెంబర్ 2025


## గూడూరు ప్రజల గళాన్ని అసెంబ్లీ నందు తెలిపిన

### - శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్

### - గుడూరును జిల్లా చెయ్యండి లేదా నెల్లూరు జిల్లాలో కలపండి అని కోరిన ఎమ్మెల్యే



ప్రజాభూమిఆర్సిఇంచార్జ్ – గూడూరు
గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజనలో భాగంగా నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి గూడూరును తిరుపతి జిల్లాలో కలిపారు. దీని వలన గూడూరు ప్రజలు చాలా ఉబ్బందులు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గం పరిధిలోని వాకాడు, చిట్టమూరు, కోట, చిల్లకూరు, గూడూరు మండలాలు మరియు గూడూరు పట్టణంలోని ప్రజలు ఏదైనా పని నిమిత్తం, అధికారులను కలవాలని తిరుపతి వెళ్లాలంటే దాదాపుగా 150 కి.మీ ప్రయాణించాలి. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో మహిళలతో జరిగిన ముఖా ముఖి కార్యక్రమంలో కూడా గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చున్నారు అదేవిధంగా యువగలం పేరుతో మన నాయకులు నారా లోకేష్ బాబు గుడూరు నియోజకవర్గం నందు పర్యటించే సమయంలో చిల్లకూరు మండలం వరగలి గ్రామం నందు ప్రజలతో జరిగిన ముఖా ముఖి కార్యక్రమంలో గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు అని గుర్తుచేసారు. ఇటీవల ముఖ్య మంత్రి నూతన జిల్లా ప్రపోజల్ లలో భాగంగా గూడూరు ను కూడా జిల్లా చేసే ప్రపోజల్స్ వచ్చాయి, గూడూరును జిల్లా చేస్తే గూడూరు ప్రజలందరూ ఋణపడి ఉంటారు. జిల్లా కానీ పక్షంలో మా గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపితే నియోజకవర్గం ప్రజలందరు ప్రభుత్వానికి ఋణపడి ఉంటామని తెలిపారు.

## తిరుచానూరులో ఘనంగా స్వచ్ఛ్ నారి సశక్త్ పరివార్ అభియాన్

### - మహిళల ఆరోగ్యమే సమాజ బలానికి మూలం ఉదయశ్రీ



ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు
తిరుచానూరులో స్వచ్ఛ్ నారి స శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో సర్పంచ్ రామచంద్ర రెడ్డి, తిరుచానూరు ఈవో డాక్టర్ ఉదయశ్రీ , సిహెచ్ఓ కరిష్మా, ఐసిడిసి సూపర్వైజర్ శ్రీదేవి, ఎఎన్ఎమ్ లు సుగుణమ్మ, కుమారి, ఆశా వర్కర్లు టి జ్యోతీ, ఎస్ జ్యోతి, అంగన్వాడీ వర్కర్లు ఎమ్ వెంకటలక్ష్మి, ధనమ్మ, మునిరాజా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉదయశ్రీ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం మీద దృష్టి పెట్టడం ఎంత ముఖ్యమో వివరించారు. నేటి కాలంలో మహిళలు ఎక్కువగా ఎదుర్కొంటున్న రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ, ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభమని చెప్పారు. అదేవిధంగా సుగర్, బీపీ వంటి జీవనశైలి వ్యాధులు ఎందుకు వస్తున్నాయి, వాటిని ఎలా నివారించాలో వివరించారు. గర్భిణి స్త్రీలు పోషకాహారం, తగినంత విశ్రాంతి, క్రమం తప్పని వైద్యపరీక్షలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బలంగా నిలుస్తుందని, కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రత్యేకంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విభాగం సిబ్బంది మహిళలకు ఆరోగ్య పుస్తకాలు, పాంప్లెట్లు పంపిణీ చేశారు. వివిధ వ్యాధుల నివారణ పద్ధతులపై ప్రాక్టికల్ డెమోస్ కూడా చూపించారు. మహిళలు ఆత్మీయంగా పాల్గొని ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందారు. అనంతరం సిహెచ్ఓ కరిష్మా మాట్లాడుతూ ప్రతి మహిళ తన ఆరోగ్యాన్ని పట్టించుకోవడం కేవలం తనకోసమే కాదు, కుటుంబానికి కూడా ఒక రక్షణ కవచం అని అన్నారు. ఐసిడిసి సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశా వర్కర్లు ప్రతి ఇంటికీ చేరి మహిళల్లో ఆరోగ్య అవగాహన పెంచుతున్నారు. ఈ కార్యక్రమం వారందరికీ శక్తినిచ్చే వేదిక అని అభిప్రాయపడ్డారు.

## శ్రీవారి సేవకులు భగవద్బంధువులు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల
తిరుమలలో భక్తులకు సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులు భగవద్బంధువులు అని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు అన్నారు. తిరుమలలోని ఆస్థాన మండపంలో బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సేవలందించేందుకు వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన శ్రీవారి సేవకులతో చైర్మన్ మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి సేవకులంటే తనకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసిన ప్రతిసారి శ్రీవారి సేవకుల గురించే ప్రస్తావిస్తానని తెలిపారు. దేశంలోని ఎంతోమంది ప్రముఖులు శ్రీవారి సేవ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని చెప్పారు. తిరుమలకు విచ్చేసే భక్తుల్లోనే భగవంతుడు ఉన్నాడని, వారికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో శ్రీవారి సేవను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. శ్రీవారి సేవా విభాగం పదింతలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. శ్రీవారి సేవకుల సేవా కాలం ముగిసిన అనంతరం వారు భక్తులకు అందిస్తున్న విశేష సేవలకుగాను మరింత మెరుగైన స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఈ విషయంపై బోర్డు సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం టీటీడీ బోర్డు సభ్యులు నరేష్ కుమార్ మాట్లాడుతూ భక్తులకు సేవనందిస్తూ భగవంతుని కైంకర్యం చేస్తున్న శ్రీవారి సేవకులు ఎంతో అదృష్టవంతులని అన్నారు. తమ సందేశంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ భగవంతునికి భక్తునికి మధ్య అనుసంధానకర్తలుగా శ్రీవారి సేవకులు తమ సేవలు అమోఘంగా అందిస్తున్నారు. పని వేళలతో పని లేకుండా నిరంతరం భక్తుల సేవలో అహర్నిశలు శ్రమించే టీటీడీ ఉద్యోగులకు ప్రతి విభాగంలోనూ నేడు శ్రీవారి సేవకులు వెన్నుదన్నుగా ఉంటూ భక్తులకు సేవలందిస్తున్నారన్నారు. ముఖ్య నిఘా, భద్రతాధికారి మురళీ కృష్ణ శ్రీవారి సేవకుల సేవలు గణనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్వో ఫణి కుమార్ నాయుడు, సీపీఆర్వో డాక్టర్ టి.రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎక్కువ నిబద్ధతతో విధులను నిర్వర్తించండి

### - అదనపు ఈఓ వెంకయ్య చౌదరి



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల
వార్షిక బ్రహ్మోత్సవాలకు వచ్చే అన్ని డిప్యుటేషన్ అధికారులు, ఉద్యోగులకు మరింత నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని టిటిడి అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం తిరుమలలోని ఆస్థాన మండపంలో డిప్యూటెడ్ సిబ్బందికి నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో, అదనపు ఈఓ మాట్లాడుతూ డిప్యూటెడ్ సిబ్బంది ఆయా ప్రదేశాలలో ఇప్పటికే పనిచేస్తున్న సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని కేటాయించిన కార్యకలాపాలను సజావుగా నిర్వహించడంలో తమ సహకారాన్ని అందించాలని సూచించారు. ఈ సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాలను చాలా జాగ్రత్తగా ప్లాన్ చేశామని, ఎస్ఒపి లతో పాటు, భక్తుల నుండి సరైన అభిప్రాయాన్ని పొందడానికి సరైన చెక్ జాబితాలను కూడా సిద్ధం చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు, డిప్యూటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోమల మండలంలో ఇరికిపెంట పంచాయతీలో పర్యటించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

### -పాయలగుట్ట, గువ్వలగుట్ట గ్రామ ప్రజలతో ముఖాముఖీ



ప్రజాభూమిబ్యూరో – చిత్తూరు(సోమల)
ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి లబ్ధిదారులు బ్యాంక్ ఖాతాలను కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సోమల మండలం పాయలగుట్ట, గువ్వలగుట్ట గ్రామాలలో జిల్లా కలెక్టర్ సోమల మండలం, ఇరికిపెంట పంచాయతీ, చెన్నపట్నం చెరువులను స్కూటర్ లో వెళ్ళి పర్యటించి గ్రామ ప్రజలతో ముఖాముఖీ మాట్లాడారు. తమ గ్రామానికి విచ్చేసిన కలెక్టర్ కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య ద్వారా ఉపాధి పొందవచ్చునని, గిరిజన పిల్లలను తమ తల్లిదండ్రులు తప్పక బడికి పంపాలని, విద్య గిరిజన కుటుంబాలలో సమూల మార్పులు తెస్తుందన్నారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. పాయలగుట్టలో ప్రజల సమస్యలను ఆరా తీయగా గ్రామ ప్రజలు పాయలగుట్టకు వెళ్ళే దారి సరిగాలేదని, శాశ్వత పరిష్కారం కోరారు. చెన్నపట్నం చెరువు కట్ట కింద వైపు గండిపడి ఉన్న గువ్వలగుట్ట దారిని పరిశీలించారు. గండిపడిన దారిలో కల్వర్ట్ నిర్మించడానికి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని పిఆర్ అధికారులను ఆదేశించారు. ఆధార్, రేషన్ కార్డులు లేని వారికి కార్డులు మంజూరు చేయుటకు వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గువ్వలగుట్టలో యానాది కవిత పేరుతో భూమి పట్టా, బోర్ సర్వీసు ఇవ్వాలని రెవిన్యూ, విద్యుత్ శాఖకు ఆదేశాలు జారీచేశారు. అనంతరం పాయలగుట్టలో 14 ఇళ్లకు ఒక్కొక్క ఇంటికి ఒక లక్ష 50 వేలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు తప్పనిసరిగా బ్యాంకు ఖాతాలు కలిగి ఉండాలని తెలిపారు. పాయలగుట్ట సమీపంలోని హేచరీ వల్ల తమకు సమస్య ఉందని తెలిపారు. ఎస్ హనుమంతు పేరుతో భూమి పట్టా, బోరుకు సర్వీసు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిపిఓ సుధాకర్, తహశీల్దార్ మధుసూదన్, ఎంపిడిఓ ప్రసాద్, ఇరిగేషన్ శాఖ అధికారి ఝాన్సీ, ఇరికిపెంట సర్పంచ్ రెడ్డెప్ప, ఏఎంసి ఛైర్మన్ శ్రీనివాసులు నాయుడు, ఇరికిపెంట చెరువు ఛైర్మన్ గల్లా బోస్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యుఎస్ఓ ఇంటర్ స్కూల్స్ ఫెస్ట్ 2025లో ఆర్కే గ్రూప్ విద్యార్థుల ప్రభంజనం




ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి
తిరుపతి, యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తిరుపతిలో జరిగిన యు.స్.వో ఇంటర్ స్కూల్స్ ఫెస్ట్ 2025లో ఆర్కే గ్రూప్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులు తమ ప్రతిభతో అందరిని ఆకట్టుకున్నారు. చిత్రలేఖనం, ఇంగ్లీష్ స్పీచ్, గ్రూప్ డ్యాన్స్, డ్రామా, సైన్స్ ఫెయిర్ వంటి విభాగాల్లో విద్యార్థులు తమ సృజనాత్మకత, నైపుణ్యం, సమన్వయాన్ని ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థులు జాతీయ స్థాయి వేదికలపై ప్రతిభ చాటుకోవడం గర్వకారణం అని తెలిపారు. ఈ విజయాలు వారి భవిష్యత్తుకు మరిన్ని అవకాశాలను అందిస్తాయి" అని అన్నారు. అనంతరం సంస్థ డైరెక్టర్ ఆర్. కె విమల మాట్లాడారు. స్పీచ్‌లో వేద హర్షిత, గ్రూప్ డాన్స్ నందు వేద గ్రూప్ డి. మనుశ్రీ, వేద, అమృత వర్షిణి, ఇతర అంశాలలో నరసింహారెడ్డి, జస్వంత్ పునీత్, దర్శన్, ఆర్.జస్వంత్, హేమంత్ రెడ్డి తదితరులు బహుమతి డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కె. వి.యన్. కుమార్ చేతులపై అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ కె.వి.ఎన్ కుమార్ విద్యార్థులను అభినందించారు. వీరితోపాటుఅప్పుస్మ నాయకులు డాక్టర్ విశ్వనాథ రెడ్డి,అప్పుస్మా జోన్ –4 ప్రెసిడెంట్,రవీంద్రనాథ్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, విశ్వచందన్ రెడ్డి అన్నమయ్య డాన్స్ అకాడమీ డాక్టర్, శ్రీరామ్ బాబు తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన వివరాలు



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతికలెక్టరేట్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తేదీ 24.9.2025 నుండి 25.9.2025 వరకు రెండు రోజుల పర్యటనలో భాగంగా సెప్టెంబర్ 24వ తేదీన బుదవారం సాయంత్రం 5.35 గం.లకు తిరుపతి పట్టణంలో తాజ్ హొటల్ నందు ఏర్పాటు చేసిన హెల్ ప్యాడ్ కు చేరుకుని అనంతరం రోడ్డు మార్గాన 6.20 గం.లకు తిరుమల గాయత్రి అతిథి గృహం చేరుకుంటారని, అనంతరం 7:40 గం.లకు బేడీ ఆంజనేయస్వామి గుడి వద్దకు ముఖ్యమంత్రి చేరుకుని ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించి శ్రీవారిని దర్శించుకుంటారని అనంతరం గాయత్రి అతిథి గృహం చేరుకొని రాత్రి బస చేస్తారని, మరుసటిదినం తేదీ 25 న గురువారం ఉదయం 9:10 నుండి 9:50 గం ల వరకు వెంకటాద్రి నిలయం (పిఎవి – 5),టిటిడి ఎఐ ట్విన్ కమాండ్ సెంటర్ ఇంటెలిజెంట్ క్రౌడ్ , సైబర్ కంట్రోల్, శ్రీవారి ప్రసాదాల ఇంగ్రెడియెంట్స్ – విజన్ బేస్డ్ సార్టింగ్ మెషిన్ ప్లాంట్ ను ప్రారంభిస్తారు. అనంతరం 10:35 గంటలకు తిరుపతి (హొటల్ తాజ్ సమీప హెలిప్యాడ్) చేరుకుని, అనంతరం హెలికాప్టర్ ద్వారా అమరావతికి బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## సరళీకృత జీఎస్టీతో పేద, మధ్యతరగతి జీవనానికి ఊరట...

### ● మోదీ సర్కారు సంస్కరణలకు ప్రజల కృతజ్ఞతా ర్యాలీ ● ప్రాణవాయువుగా మారిన జీఎస్టీ ● భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :
శ్రీకాళహస్తి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పేద, మధ్య తరగతి ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సరళీకృత జీఎస్టీపై కృతజ్ఞతా ర్యాలీ జరిగింది రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో బెరివారి మండపం నుండి నాలుగు మాడా వీధుల దాకా భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం గాలిగోపురం వద్ద ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రాణవాయువులా మారాయి. నిత్యావసర వస్తువులు, విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు 0% నుండి 5% వరకు టాక్స్ స్లాబ్‌లో ఉంచారు. సాధారణ వస్తువులకు 18%, విలాస వస్తువులకు 40% పన్ను విధించడం ద్వారా ప్రజలపై భారం తగ్గింది. దీంతో ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగి మార్కెట్ పుంజుకుంటుంది. ఆత్మనిర్భర్ భారత్ దిశగా దేశ ఆర్థిక స్వావలంబనకు ఈ సంస్కరణలు దోహదపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు బీడీ బాలాజీ, కంద్రిగ ఉమ, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, కొండేటి గోపాల్, ఆర్.హరీష్ రెడ్డి, వేడం కృష్ణయ్య, భాగీర్తి వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, పూజారి ప్రేమ్ కుమార్, గరికపాటి రమేష్, చాగణం శైలజ, జీవి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన






ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:
10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుని శ్రీసిటీ ఫౌండేషన్, తులసి ఆయుర్వేద ఆసుపత్రి సంయుక్తంగా మంగళవారం శ్రీసిటీలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. శ్రీసిటీ పరిశ్రమల ఉద్యోగులు, పరిసర గ్రామాల ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారు. తులసి ఆయుర్వేదిక్ ఆసుపత్రి వైద్యులు శివప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యబృందం శిబిరంలో సేవలందించారు. 200 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలతో పాటు సూచనలు, సలహాలు ఇచ్చారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దీని పై శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి స్పందిస్తూ, ఈ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్య భద్రతకు తాము ఎప్పుడూ పెద్దపీట వేస్తామన్నారు. ఆరోగ్య సంరక్షణ శ్రీసిటీ అభివృద్ధిలో కీలకమైన రంగాలలో ఒకటిగా పేర్కొన్నారు. ఆయుర్వేదానికి ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా సెప్టెంబర్ 23 ను జాతీయ ఆయుర్వేద దినంగా కేంద్రం గుర్తించిందని, ఇక పై ఏటా శ్రీసిటీలో ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. వైద్య శిబిరంతో పాటు మంగళవారం ఉదయం శ్రీసిటీ మెడికల్ సెంటర్ ఆవరణలో శ్రీసిటీ ప్రతినిధులు నిరీషా సన్నారెడ్డి, రమేష్ కుమార్, డాక్టర్ శివప్రసాద్ వివిధ ఔషధ మొక్కలు నాటి జాతీయ ఆయుర్వేద దినం ప్రాధాన్యతను తెలియచేశారు. వైద్య సేవలు పొందిన గ్రామస్థులు ఈ సందర్భంగా నిర్వాహకులకు కృత్జతలు తెలిపారు. చికిత్సతో పాటు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తమకు చేరువలో ఈ తరహా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు శ్రీసిటీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ సంతోషిమాతా దేవాలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు





ప్రజాభూమిప్రతినిధి – చంద్రగిరి
శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలంలో వెలసిన శ్రీ సంతోషిమాత ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు 23.09.25 వ తేదీ నుండి 02.10.25 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త యారాశి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. 23.09.25 వ తేదీ నుండి ప్రతి రోజు సాయంత్రం 6.00 గం.లకు సహస్ర నామార్చన నిర్వహించబడుతుందన్నారు. 23.09.25 వ తేదీ నుండి 10 రోజులు వరుసగా సంతోషిమాత, పార్వతి దేవి, అన్నపూర్ణాదేవి, లలితాదేవి, గాయత్రి, దుర్గాదేవి, సరస్వతి దేవి, చండీ దేవి, లక్ష్మీదేవి, రాజరాజేశ్వరి దేవి, అలంకరణతో ఈ సహస్రనామార్చన నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. 29.09.25 వ తేదీ విద్యార్థులచే సరస్వతీ పూజ, 02.10.25 వ తేదీ గురువారం విజయదశమి సందర్భంగా సాయంత్రం ఏడు గంటలకు అమ్మవారి ప్రాకారోత్సవం, ఊంజలసేవ నిర్వహించి పది రోజులపాటు నిర్వహించిన సహస్రనామార్చన కుంకుమను భక్తులకు ప్రసాదంగా ఇవ్వబడుతుందన్నారు. ఈ పది రోజులు పాటు జరిగే పై కార్యక్రమాలలో పాల్గొనదలచిన వారు ఉదయం 1500, సాయంత్రం 1100 రూపాయలు చెల్లించి పూజలో పాల్గొన వచ్చునని ఆలయ అర్చకులు ఆర్. శివకుమార్ శర్మ తెలిపారు. శ్రీసంతోషిమాత శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మొదటి రోజు మంగళవారం ఉదయం అభిషేకం, సహస్రనామార్చన నిర్వహించారు. ఉభయ దాతలుగా ఎం.సీతారామ రెడ్డి, ఓంకార్ భరద్వాజ్, కె.మునికృష్ణ రెడ్డి, మరియు పి. ముని చంద్ర వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిఫోర్ అమలులో అందరు భాగస్వాములు అవ్వండి -శిక్షణ కార్యక్రమంలో జడ్పిటీసి విజయలక్ష్మి

## - అట్టడుగు వర్గాలను మెరుగుపరిచేందుకే పిఫోర్






ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు: పిఫోర్ అమలు చేయడంలో అందరు భాగస్వాములు కావాలని సత్యవేడు జడ్పిటిసి విజయలక్ష్మి కోరారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ అధ్యక్షతన, పరిపాలన అధికారి త్రివిక్రమరావు పర్యవేక్షణలో పిఫోర్ అమలు, స్వచ్ఛతహాసేవ ప్రత్యేక డ్రైవ్ పై పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి విజయలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 3388 కుటుంబాలను పిఫోర్ ద్వారా బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అయితే ఈ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలంటే సంపదలో పై వరుసలో ఉన్న కుటుంబాలు దత్తత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పైగా పీ4 ప్రధాన ఉద్దేశం అట్టడుగు వర్గాలకు ఆర్థికంగా చేయూత అందించి వారి కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకే అన్నారు. ఇందుకు నిర్మాణాత్మక, స్థిరమ్మైన విధానం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ తరహా వినూత్న కార్యక్రమాలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు గతంలోనూ శ్రీకారం చుట్టిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. అందువల్ల సర్వే ద్వారా అధికారులు గుర్తించిన బంగారు కుటుంబాలను ప్రవాసాంధ్రులు, వివిధ వర్గాల సంపన్నులు దత్తత తీసుకొని వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచాలని ఆమె పిలుపునిచ్చారు. దీంతోపాటు బంగారు కుటుంబాల ఆర్థిక ఉన్నతికి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా వర్తింపజేసేటట్టు అధికారులు దృష్టి సారించాలన్నారు. పరిపాలనాధికారి త్రివిక్రమరావు మాట్లాడుతూ స్వచ్ఛతహ సేవా కార్యక్రమం పగడ్బందీగా జరిగేలా పంచాయతీ సెక్రటరీలు చూడాలన్నారు. గ్రామాల్లో ప్రస్తుతం వర్షం పడడం వల్ల ఎక్కడ కూడా పారిశుధ్య లోపం తలెత్తకుండా దృష్టి సారించాలన్నారు. దీంతోపాటు తాగునీరు కలుషితం కాకుండా లీకేజీలు ఉంటే అరికట్టాలన్నారు. ఎప్పటికప్పుడు తాగునీటిని క్లోరినేషన్ చేయించడం పంచాయతీ సెక్రటరీల బాధ్యతన్నారు. తదనంతరం పిఫోర్ విధానం అమలుపై రిసోర్స్పర్సన్లు సాయి, శివయ్య వివరించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఈవో అండ్ ఆర్డి ముని రవికుమార్, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 13 గంటలు వద్దు.. 8 గంటలే ముద్దు సీఐటీయూ




ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తిటౌన్

కార్మికులు, ఉద్యోగుల చట్టబద్ధ హక్కు 8 గంటల పని దినాన్ని 13 గంటలుగా మార్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. 13 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయనీ, అందులో భాగంగానే అసెంబ్లీలో 8 గంటల పనిదినాన్ని 13 గంటలుగా నిర్ణయించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దాసోహమయ్యాయనడానికి ఇదే ఉదాహరణ అని, మహిళలను రాత్రి షిఫ్టుల్లో సైతం పనిచేయించుకోవచ్చనీ, వీరికీ 13 గంటల పని విధానాన్ని అమలు చేయడం దుర్మార్గమన్నారు. అధికారానికి ముందు ఒకలా, అధికారంలో మరోలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని, కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 13 గంటల పని విధానంపై కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, ప్రాంతీయ కార్యదర్శి గురునాథం, గంధం మణి, కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ...



ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు : మండలం లోని లింగమనాయుడు పల్లె గ్రామానికి చెందిన కె.శివకుమార్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.4,76,000 విలువైన చెక్కును మంగళవారం బొజ్జల రిషితా రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్కనే నిలబడి సహాయం అందిస్తుందని పేర్కొన్నారు.

## రేషన్ షాప్ వేయింగ్ మిషన్లను తనిఖీ చేసిన లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ ప్రసాద్



ప్రజాభూమిప్రతినిధి - వాకాడు

వాకాడులోని పౌరసరఫరాల యం ఎల్ యస్ పాయింటు నందు మంగళవారం కోట, వాకాడు,చిట్టమూరు మండలాలకు సంబందించిన 96 రేషన్ షాపుల వేయింగ్ మిషన్లను తూనికలు కొలతలు శాఖ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు మండలాలకు సంబంధించి రేషన్ షాపుల వేయింగ్ మిషన్లకు స్టాంపింగ్, వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రేషన్ షాపు డీలర్ల వెంటనే స్పందించి స్టాంపింగ్ చెయంచుకొన్నారు. వేయింగ్ మిషన్లలో తేడాలు ఉంటే సరిచేసి స్టాంపింగ్ వేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా డీలర్లు అవుకతవుకలకు పాల్పడితే సరిఅయిన తూకం తో నిత్యవసర సరుకులు అదించకుండా ఎమైన పొరపాట్లు చేస్తేవారిపై కఠినంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు.

## శ్రీవారికి అష్టలక్ష్మీ చంద్రవంక కంఠి విరాళం



ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

తెలంగాణ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తిరుమల శ్రీవారికి రూ.60 లక్షలు విలువైన 535 గ్రాముల అష్టలక్ష్మీ చంద్రవంక కంఠి ని మంగళవారం విరాళంగా అందించారు. ఈ మేరకు ఆయన శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిలకు ఆభరణాన్ని అందజేశారు.

## 26 లోపు 2002 సంవత్సరపు ఎన్నికల జాబితా అనుసంధానం పూర్తి చేయండి

### - నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ఎన్.మౌర్య



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతిమున్సిపాలిటీ

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు 2002 సంవత్సరపు ఓటర్ జాబితాతో 2025 జాబితాను ఈ నెల 26 లోపు అనుసంధానం చేయాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బి.ఎల్. ఓ లను ఆదేశించారు. 2002 సంవత్సరపు ఓటర్ జాబితా తో 2025 జాబితా అనుసంధానం చేసే విధానంపై స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు మంగళవారం బి.ఎల్. ఓ.లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులు అందరూ 2002 ఓటర్ల జాబితాతో 2025 జాబితాను అనుసంధానం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. మీ అందరికీ 2025 జాబితాలో 35 సంవత్సరాలు నిండిన వారి జాబితాను ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ రెండు సరిపోల్చుకుంటూ ఎవరెవరు ఎక్కడ ఉన్నారనేది గుర్తించాలని తెలిపారు. ఈ ప్రక్రియను సెప్టెంబర్ 26 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పి4 సర్వే పై సచివాలయ కార్యదర్శులకు డిజిటల్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహసీల్దార్ సురేష్ బాబు, సిబ్బంది, బి.ఎల్. ఓ లు ఉన్నారు.

## తిరుచిపై విహరించిన సూర్యనారాయనుడు




ప్రజాభూమిప్రతినిధి - తిరుచానూరు

తిరుచానూరులోని తిరుమాడ వీధుల్లో ఆదిత్యభగవానుడి విహారం ఘనంగా జరిగింది. ఆదిత్యాయుని హస్త నక్షత్రం సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేలుకొలుపు జరిపి, ఏకాంత అభిషేకం నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని సుందరంగా అలంకరించి తిరుచిపై కొలువు తీర్చారు. అనంతరం స్వామివారిని తిరుమాడ వీధుల్లో ఊరేగిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. స్థానికులు, భక్తులు కర్పూర నీరాజనాలతో స్వామివారి కటాక్షాలను పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ భాస్కర్, రాధాకృష్ణమూర్తి తో పాటు ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్లలిస్టును సమగ్రంగా వెరిఫై చేయండి

### -సూచనలు తెలిపిన తహసీల్దార్ సయ్యద్ ఇగ్గబాల్





ప్రజాభూమిప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా కలెక్టర్ సూచనలతో త్వరలో జరగబోవు ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం వాకాడు మండల ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్ బిఎల్ఓ లతో మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ 2002 ఓటర్ లిస్టును,2025 ఓటర్ లిస్ట్ ను క్షుణ్ణంగా ప్రతి గ్రామపంచాయతీలలో వెరిఫై చేయవలసిందిగా సూచించారు. తనిఖీ చేసే విధానంలో ఏ విధంగా చేయాలనే అంశంపై ఆదేశాలను బూతు స్థాయి అధికారులకు, సూపర్వైజర్లకు ఆదేశాలను జారీ చేశారు. పై కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, పంచాయతీల వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తాగునీరు ఇవ్వండి మహాప్రభువు

### -ఎమ్మార్పీఎస్ నాయకుడు రవితో కలిసి ధర్నాకు దిగిన ప్రజలు



ప్రజాభూమిప్రతినిధి - వెంకటగిరిటౌన్

వెంకటగిరి పట్టణంలోని 25వ వార్డులో ప్రజలు గత ఐదు సంవత్సరాల నుండి తాగునీరు ఇబ్బందులతో అల్లాడిపోతున్నారు. సదరు తాగునీరు సమస్యపై ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు సంబంధిత అధికారులకు విన్నవించుకున్న పరిష్కారం చూపకపోవడంతో ప్రజలు కాళీ నీటి బిందెలతో మంగళవారం ఎమ్మార్పీఎస్ వెంకటగిరినియోజకవర్గ ఇన్చార్జ్ రవి ఆధ్వర్యంలో 25వ వార్డు మహిళలు ఖాళీ బిందెలతో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా తమ నిరసన తెలియపరుస్తూ తాగునీరు సమస్యను వెంటనే పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వెంకటగిరి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రవి మాట్లాడుతూ వెంకటగిరి పట్టణంలోని 25 వ వార్డులో ప్రజలు తాగునీరు సమస్యతో అల్లాడుతున్న పాలకులు అధికారులు పట్టినట్టు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి మహిళల ఆవేదనను అర్థం చేసుకొని వెంటనే తాగునీరు సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన పాలకులకు అధికారులకు ఈ సందర్భంగా తెలియజేశారు.

## స్వచ్ఛత హీ సేవా 2025 పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

### -17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్: స్వచ్ఛత హీ సేవా-2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారి నరేంద్ర కుమార్, డిపిఓ సుశీల దేవి, ఎమ్ఐఎస్ మోహన్ రాజా తో పోస్టర్ ను ఆవిష్కరించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతిరోజు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు జరుగుతాయని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు ప్రతిరోజు చేతులు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే గ్రామ మండల స్థాయిలో పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో పెద్ద మొత్తంలో పేరుకుపోయిన వ్యర్థాల స్థలాలు గుర్తించి వాటిని ప్రజలందరూ సహకారంతో శుభ్రంగా చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవోలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలన్నారు.

## శ్రీకాళహస్తి పట్టణంలో ఓట్ చోర్ గద్దె ఛోడ్ నిరసన..



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దె ఛోడ్ కార్యక్రమం జరిగింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు, ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాలపై, మైనారిటీ సెల్ తిరుపతి జిల్లా జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా నేతృత్వంలో మంగళవారం ఈ నిరసన జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చారు. ప్రజల ఓటు హక్కులను హరించారు. అనేక రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో దొంగ ఓట్లు ఉన్నాయని రాహుల్ గాంధీ సాక్ష్యాధారాలతో బయటపెట్టినా ఇప్పటివరకు సమాధానం చెప్పలేదని విమర్శించారు.దొంగ ఓట్లతో గద్దె ఎక్కిన మోడీ, గద్దె దిగే వరకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలు ఆగవు.అన్నారు. కార్యక్రమంలో సంతకాల సేకరణ నిర్వహించగా, స్థానిక ప్రజలు విస్తృతంగా పాల్గొని మద్దతు తెలిపారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. చిరంజీవి, అర్జున గురుమూర్తి, రాజేంద్ర, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో స్మార్ట్ ఇండియా హకథాన్ 2025



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు ఆర్సి ఇంచార్జి

తిరుపతి జిల్లా నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరులో జాతీయ స్థాయి ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హాకథాన్ 2025 ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ విద్యార్థులలో సృజనాత్మకతను ఆవిష్కరణాత్మక ఆలోచనను ప్రోత్సహించేందుకు జాతీయ స్థాయిలో నిర్వహించబడుతున్న ఒక ప్రతిష్టాత్మక పోటీ. స్మార్ట్ ఇండియా హకథాన్ విద్యార్థులకు వారి ఆలోచనలను రూపకం చేసుకునే అవకాశం ఇస్తుంది - సాఫ్ట్వేర్, హార్డ్వేర్ ప్రాజెక్టులు, డిజిటల్ పరిష్కారాలు మొదలైన విభాగాల్లో ఈ హకథాన్ ద్వారా అగ్ర పరిశ్రమలు, ప్రభుత్వ శాఖలు ఉన్న సవాళ్ల పై పని చేసి వాటికి ప్రామాణిక పరిష్కారాలు విద్యార్థుల చేతుల మీదుగా రూపుదిద్దతాయి. గత ఐదు సంవత్సరాలనుంచి స్మార్ట్ ఇండియా హాకథాన్ ఎస్.ఐ.హెచ్ లో పాల్గొనడానికి మా విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహగా పాల్గొంటున్నారు అని కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.రవి ప్రసాద్ తెలిపారు. ఈ పోటీ ద్వారా విద్యార్థుల ప్రతిభ దేశ అభివృద్ధికి దోహదపడే పరిష్కారాలుగా మారుతుందని మా నమ్మకం, మెంటర్స్ వారి జట్లు చాలా బాగా గైడ్ చేశారు అని కళాశాల డైరెక్టర్ డా.దత్తాత్రేయ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమములో నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు విద్యార్థులు అన్ని డిపార్మెంట్ నుంచి 121 టీమ్స్, ఒక్కో టీంకి ఆరు మంది విద్యార్థులు చొప్పున మొత్తం 726 మంది పాల్గొన్నారు. ఇందులో నుంచి 50 టీమ్స్ ని సెలక్ట్ చేసారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డా.విశ్వక్సేన రెడ్డి మాట్లాడుతూ..ఈ హాకథాన్లో సాఫ్ట్వేర్, హార్డ్వేర్ మరియు డిజిటల్ పరిష్కారాల రూప కల్పనలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించవచ్చు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏవో కొండారెడ్డి, వివిధ విభాగాధిపతులు జ్యూరీ సభ్యులుగా పాల్గొని అంతిమ ఎంపికకు ఎంతో దోహదపడ్డారు...

## శ్రీ బగళాముఖీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం



ప్రజాభూమిప్రతినిధి - రామచంద్రాపురం

రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు మంగళవారం శ్రీదశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు, రెండవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ బగళాముఖీ దేవి కి విశేష పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ బగళాముఖీ దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హెూమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. భక్తులు అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు.

# గృహ నిర్మాణాల వేగవంతంలో హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కీలక పాత్ర పోషించాలి

### లేఅవుట్ లలో అప్రోచ్ రోడ్డు కొరకు నివేదికల సమర్పించినచో నిధులు మంజూరు చేయడం జరుగుతుంది- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమిబ్యూరో - చిత్తూరు

గృహ నిర్మాణాల వేగవంతంలో హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పూతలపట్టు, జీడి నెల్లూరు నియోజకవర్గాలు, బంగారు పాళ్యం మండలాలకు సంబంధించిన హౌసింగ్ గృహ నిర్మాణాల పురోగతి పై హౌసింగ్ అధికారులు, డిఈలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశలలో ఉన్న గృహాలను, లేఅవుట్లను ప్రతిరోజు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించాలని ఆదేశించారు. రోజువారీ లక్ష్యాలు పెట్టుకొని పని చేయాలని, పురోగతి సాధించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యుత్, తాగునీరు, డ్రెయిన్లు, అప్రోచ్ రోడ్లు వంటి సాముదాయక మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్దిదారులు తెలియజేయాలన్నారు. వివిధ లేఔట్ లలో పలు సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అప్రోచ్ రోడ్డు, విద్యుత్ సౌకర్యం, త్రాగు నీటి కొరకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నాకు నివేదికలు అందజేస్తే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. హౌసింగ్ నిర్మాణాల గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. పేదల గృహ నిర్మాణ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, నిర్దేశించిన లక్ష్యాలు సాదించకపోవడం పై గృహ నిర్మాణ సిబ్బంది పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణ ప్రస్తుత దశ నుండి తదుపరి దశకు తీసుకువెళ్లేలా గృహ నిర్మాణ శాఖ ఇంజ



నీరింగ్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పూతలపట్టు నియోజకవర్గం సంబంధించి 10,168 ఇళ్ళు మంజూరు కాగా ఇందులో రూ. 14.30 కోట్ల ఖర్చుతో 7,979 ఇళ్లు పూర్తయినవని, 2189 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. జీడి నెల్లూరు నియోజకవర్గానికి సంబంధించి 11,167 మంజూరు కాగా ఇందులో రూ.14.76 కోట్లతో 8,225 ఇళ్ల నిర్మాణాలు పూర్తికాబడినయని 2,942 ఇల్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. యాదమరి మండలానికి సంబంధించి 1,511 మంజూరు కాగా ఇందులో రూ. 2.11 కోట్లతో 1,172 ఇళ్లు నిర్మాణాలు పూర్తికాబడినయని 339 ఇల్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. బంగారుపాళ్యం మండలానికి సంబంధించి 3,128 మంజూరు కాగా ఇందులో రూ. 4.23 కోట్లతో 2275 ఇళ్లు నిర్మాణాలు పూర్తికాబడినయని 853 ఇల్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. పూతలపట్టు మండలానికి సంబంధించి 1716 మంజూరు కాగా ఇందులో రూ. 2.49 కోట్లతో 1439 ఇళ్లు నిర్మాణాలు పూర్తికాబడినయని 277 ఇల్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సుబ్రమణ్యం, ఈఈ సంకరప్ప, హౌసింగ్ ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలు స్థానిక ఉత్పత్తి రంగానికి ఊతం

### -డబుల్ ఇంజిన్ సర్కార్ డబుల్ బెనిఫిట్ : డా. ఉమేష్ రావు



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

వికసిత్ భారత్-2047 సాధనే లక్ష్యంగా ఆత్మనిర్భర్ భారత్ బాటలో ముందుకెళ్తూ స్థానిక ఉత్పత్తి రంగానికి జీఎస్టీ సంస్కరణలు తోడ్పడతాయని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు అన్నారు. జీఎస్టీ పన్ను వ్యవస్థలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ప్రతి కుటుంబానికి సంవత్సరానికి సుమారు రూ. 15 వేల వరకు ఆదా అవుతుందని ఆయన తెలిపారు. నాలుగు స్లాబుల నుంచి రెండు స్లాబులకు పరిమితం చేయడం డబుల్ ఇంజిన్ సర్కార్ ఇచ్చిన డబుల్ బెనిఫిట్ అని పేర్కొన్నారు. 375 రకాల వస్తువులపై ధరలు తగ్గించడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట లభిస్తుందని ఉమేష్ రావు పేర్కొన్నారు. రోజువారీ అవసరాల నుండి గృహోపయోగ వస్తువులు వరకు తక్కువ ధరల్లో అందుబాటులోకి రావడం భారత ఆర్థిక వ్యవస్థ సాధించిన గొప్ప విజయమని కొనియాడారు. కార్లు, బైకులు, ఎలక్ట్రానిక్ వస్తువుల ధరల్లో కూడా గణనీయంగా తగ్గింపులు రావడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తోందని ఆయన తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రతీ వర్గానికీ జీఎస్టీ పండుగలా మారిందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డా. జి. దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన బాధితులను ఆదుకోండి -ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

### - నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

వివిధ ప్రమాదాల్లో హఠాత్తుగా ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాలు లో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలోని సత్యవేడు మండలం రాజుపాలెంలో ఇద్దరు విద్యార్థులు పిడుగు పడి మరణించారన్నారు. అలాగే వరదయ్యపాలెం మండలం కువ్వాకొల్లి గ్రామంలో ఓ ఎస్సీ అమ్మాయి అయిన ఇంటర్ విద్యార్థిని ఆవులు తొలుకుంటూ వెళ్లి కుంటలో పడి మృతి



చెందారన్నారు. ముసలిపాలెంలో పెయింట్ కొడుతూ కరెంటు షాక్తో ఓ యువకుడు మరణించారన్నారు. ఇలాంటి వారికి హఠాత్తుగా చనిపోవడం వల్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు రాదు. ఇలాంటి హఠాత్తుగా మరణించినటువంటి పేదవారికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బాధితులను ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. గతంలో మరణిస్తే మట్టి ఖర్చులకు గాను రూ. 10 వేలు నగదును ప్రభుత్వం ద్వారా ఇచ్చేవారని, అలాంటి సాయం కూడా బాధిత కుటుంబాలకు అందించాలన్నారు. రిజర్వుడు నియోజకవర్గమైన సత్యవేడు పరిధిలో ఏడు మండలాలు ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దాదాపు 250 కంపెనీలు కలిగిన శ్రీసిటీ ఉందన్నారు. గతంలోనే నియోజక వర్గం మొత్తానికి స్థానికంగా ఆర్డీవో కార్యాలయం ఏర్పాటుకు విన్నవించామని, అయితే మూడు మండలాలకు సూల్లూరు పేట ఆర్డీవో కార్యాలయం, మరో నాలుగు మండలాలకు శ్రీ కాళహస్తి ఆర్డీవో కార్యాలయం లను కేటాయించి రెండుగా విభజించారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న జిల్లాల రూపాంతరాలలో భాగంగా నియోజకవర్గంలోని ఏడు మండలాలకు కలిపి ఒక ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు.

# గాయత్రీ దేవిగా భక్తులకు దర్శన మిచ్చిన శ్రీ ఎల్లమ్మ పరమేశ్వరి అమ్మవారు

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం ఆరూరు గ్రామంలో వెలసిన శ్రీ ఎల్లమ్మ పరమేశ్వరి దేవి ఆలయం నందు దసరా శరన్నవ రాత్రుల్లో భాగంగా రెండవ రోజు శ్రీ అమ్మవారు శ్రీ గాయత్రీ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి పరిమళభరిత పుష్పాలతో శ్రీ అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు శ్రీ తాడేపల్లి పవన్ కుమార్ శర్మ మహిళలచే అమ్మ వారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించడమైనది. త్రిమూర్తుల అంశ, వేదమాత, సకల మంత్ర శక్తి దేవత అయిన గాయత్రీ మాతను పూజించడం వలన ఆరోగ్యం, చక్కని విద్య, సత్ప్రవర్తన కలుగుతాయని గాయత్రి మాత పూజ యొక్క విశిష్టతను గూర్చి అర్చకులు భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతం రెడ్డి.శ్రీనివాసులరెడ్డి, స్రవంతి, దంపతులు, కుటుంబ సభ్యులు రెండవ రోజు ఉభయ దాతలుగా వ్యవహరించారు. పూజలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు, తదుపరి అన్న ప్రసాదం వితరణ చేయడమైనది...

# పేదల ఆరోగ్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

### సీఎం నారా చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు

### - ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

### సూళ్లూరుపేటలో 15 పి హెచ్ సి ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత తీవ్రం సౌకర్యాలు మెరుగుపరచాలని విజ్ఞప్తి

ప్రజాభూమిప్రతినిధి - సూళ్లూరుపేట



సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పేదల ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం అసెంబ్లీ సమావేశంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో మొత్తం 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్సీ) ఉన్నా, వాటిలో డాక్టర్ల కొరత తీవ్రంగా ఉందని ఆమె వెల్లడించారు. ఆసుపత్రుల సౌకర్యాలను మెరుగుపరిచి, డాక్టర్ల కొరతను పరిష్కరించమని ప్రభుత్వం కోరారు. 2011 నుండి 2025 వరకు సూళ్లూరుపేట నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో, జనాభా రెండింతలు పెరిగింది. జాతీయ రహదారులకు ఆనుకొని ప్రధాన పట్టణాలు ఉండటంతో, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సూళ్లూరుపేట పట్టణంలో ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, నియోజకవర్గంలో కిడ్నీ సంబంధిత సమస్యలు ఎక్కువగా ఉన్నందున, డయాలసిస్ సెంటర్ కూడా తప్పక ఏర్పాటు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రికి శాసనసభ ద్వారా కోరారు.

# గ్రామాల్లో తాగునీటి కష్టాలు

- కోట మండలంలో పైలెట్ ప్రాజెక్టు వాటర్ వారం రోజులుగా బంద్
- ట్రాన్సఫార్మర్ సమస్య అంటున్న పైలెట్ ప్రాజెక్టు సిబ్బంది
- తాత్కాలికం పనులు చేపట్టి చేతులు దులుపుకుంటున్న విద్యుత్ శాఖ లైన్ మెన్లు
- పూర్తిగా స్పందించని వాకాడు విద్యుత్ శాఖ అధికారిణి
- మోటారు రన్ చేస్తే ట్రాన్సఫార్మర్ నుండి లో ఓల్టేజ్ చూపిస్తున్న వైనం
- కోట గ్రామ కాలువ కట్ట ప్రజల దాహార్తి తీర్చుస్తున్న కోట గ్రామ పంచాయతీ అధికారి నెలవల రాజశేఖర్
- వాటర్ ట్యాంక్ లు ద్వారా నీటి సరఫరా
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహిస్తున్న ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు
- యుద్ధ ప్రాతిక పదిన నీటి సమస్యకు పరిష్కారం చూపాలి
- 8 గ్రామాల పంచాయతీ ప్రజలు

ప్రజాభూమి ప్రతినిధి - కోట

బిందెడు నీటి కోసం మహిళలు, ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. తాగు నీటి కోసం ఎక్కడో దూరాన ఉన్న పంట పొలాల బాట పడుతున్నారు. దాహర్తీ తీర్చండి సారో అని విన్నవించుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని కోట మండలం లోని 8 గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోట మండలం లోని 8 గ్రామ పంచాయతీలకు సురక్షితమైన త్రాగు నీరు అందించేందుకు పైలెట్ ప్రాజెక్టు ను కోట్ల రూపాయలుతో వాటర్ పాయింట్ లు వేసి ట్యాంక్ లు ఏర్పాటు చేసి 8 గ్రామ పంచాయతీ లకు పైపు లైన్లు ఏర్పాటు చేసి నీటిని శుద్ధి చెసి అందించే విధంగా వాకాడు బ్యారేజ్ వద్ద ఏర్పాటు చేసారు. ఇటీవల కాలంలో ట్రాన్సఫార్మర్, విద్యుత్ వైర్లు బాగా దెబ్బతిన్నాయి. కొత్తవి ఏర్పాటు చేయకుండా లోడ్ చాలని ట్రాన్స్ పార్మర్ లకు పైలెట్ ప్రాజెక్టు మోటారులకు కనెక్షన్ లు ఇవ్వడం తో లో ఓల్టేజ్ సమస్యలుతో మోటారులు రన్ కావడం లేదు. దింతో 8 గ్రామాలకు నీటి సరఫరా కు బ్రేక్ లు పడుతున్నాయి. గత వారం రోజులుగా నీటి సరఫరా పూర్తిగా నిలిపివేయడంతో నీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. దింతో బిందెడు నీటి కోసం మహిళలు, ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. తాగు నీటి కోసం ఎక్కడో దూరాన ఉన్న పంట పొలాల బాటపడుతున్నారు. దాహర్తీ తీర్చండి సారో అని విన్న వించుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని కోట మండలంలోని కోట,వ్యెంకన్న పాలెం, తిమ్మానా యుడు పాలెం, వంజీవాక, కొక్కుపాడు, ఊచ్చువారి పాలెం, ఉత్తమనెల్లూరు, కర్లపూడి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట మండలంలోని 8 గ్రామ పంచాయతీ ల ప్రజలు అల్లాడుతుంటే ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ ఏఈని ప్రజా భూమి వివరణ కోరగా ఇప్పటి వరకు నా దృష్టికీ రావడం లేదు అని చెప్పడం గమనార్హం. సిబ్బందిని అడిగితే ఏఈ ఫోన్ ఎత్తడం లేదని వారు చెప్పడం కొస మెరుపు.. దీనికి తోడు విద్యుత్ శాఖ అధికారులు కూడ స్పందించడం లేదు..లైన్ మెన్ లు ఏమో విద్యుత్ బాగా వస్తుంది అంటారు. పైలెట్ ప్రాజెక్టు సిబ్బంది ట్రాన్స్ ఫార్మర్ నుండి పేస్ రావడం లేదు అందువలన మోటారులు రన్ కావడం లేదు అని చెబుతూ ఒక్కరి పై ఒక్కరు వాదులు వేసుకుంటూ కాలం గడుపుతున్నారు. దింతో కోట మండలం లోని 8 గ్రామాల ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారు.



**నీళ్ల కోసం రోజూ పడిగాపులు**

వారం రోజుల నుంచి బిందెడు నీళ్ల కోసం నానా తంటాలు పడుతున్నాం. దూరంగా ఉన్న పంట పొలాల్లోకి వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నాం. దినంలో ఎప్పుడొస్తాయో తెలియక రాత్రింబవళ్లు నీళ్ల కోసం పనులు మానుకొని పడి గాపులు కాస్తున్నాం. గ్రామానికి వచ్చే సార్లను అడిగితే మాకు సంబంధం లేదు అంటున్నారు. మా నీటి గోస ఎవరి చెప్పుకోవాలో సమజైతలేదు. దండ పెట్టి అడుగుతున్నా పెద్దసార్లు జర మా ఊరి నీటి సమస్య పరిష్కరించదయ్యా.

**8 పంచాయతీల వల్లే ప్రజలు భళా రాజశేఖరా.. మీ సేవలు స్ఫూర్తి దాయకం**

కోట గ్రామ పంచాయతీ పరిధిలోని కాలువ కట్ట కాలనీ లో 80 ఎస్ టి, ఎస్సి కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. పైలెట్ ప్రాజెక్టు ద్వారా నీళ్లు రాకపోతే వెంటనే వాటర్ ట్యాంక్ లు ద్వారా నీటిని సరఫరా చేస్తూ ప్రజల దాహార్తి తీర్చుతున్నారు. గతంలో కూడ కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో విస్తృతంగా సేవలు అందించి భళా రాజశేఖరా బిరుదు అందుకున్నారు. కోట పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు...

# ఏపీఐఐసీ, ఫారెస్ట్ భూముల్లో అక్రమ గ్రావెల్ తరలింపు

### - సుమారు 50 లక్షలు విలువ చేసే గ్రావెల్ ను నిర్మాణ దశలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ కు తరలిస్తున్నారని మాంబట్టు గ్రామస్తులు ఆందోళన

ప్రజాభూమిప్రతినిధి - తడ

తిరుపతి జిల్లా తడ మండల పరిధిలోని మాంబట్టు ఏపీఐఐసీ సెజ్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయానికి మాంబట్టు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఉన్న ఏపీఐఐసీ, మరియు ఫారెస్ట్ భూముల్లో నుంచి అక్రమంగా గ్రావెల్ తరలించేస్తున్నారని మాంబట్టు గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్ స్టేషన్ కార్యాలయం నిర్మాణానికి గ్రావెల్ అవసరం ఉందని మైనింగ్ డిపార్ట్మెంట్ వద్ద అనుమతులు తీసుకునేందుకు నగదు చెల్లించాలనే ఉద్దేశంతో నిర్మాణ దశలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ అనుకోని ఉన్న ఏపీఐఐసీ భూముల్లో



మరియు ఫారెస్ట్ భూముల్లో లక్షల విలువ చేసే గ్రావెల్ ను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. అటు రెవెన్యూ వ్యవస్థ కాని, ఇటు పోలీసు వ్యవస్థ గాని స్పందించడం లేదని గ్రామస్తులు తెలియజేశారు.


# ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్ల విడుదల వాయిదా

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

పరిపాలనా కారణాల వల్ల డిసెంబర్ 29, 30 మరియు 31 (వైకుంఠ ద్వార దర్శనం) తేదీలకు సంబంధించిన రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం మరియు శ్రీవాణి బ్రేక్ దర్శనాలకు సంబంధించిన టిక్కెట్లు పరిపాలనా కారణాల వలన విడుదల చేయబడవు. ఈ టిక్కెట్ల విడుదలకు సంబంధించిన సవరించిన షెడ్యూల్ను త్వరలో టీటీడీ విడిగా ప్రకటిస్తుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరడమైనది.

# పిపిపి మోడల్ పై విపక్షాల పోరు

- ఇది వైద్య విద్యను ప్రైవేటీకరించడమే అంటున్న విపక్షాలు
- ప్రభుత్వ నియంత్రణలో ఉంటుందన్న అధికార కూటమి ప్రభుత్వం
- ప్రైవేటు పెట్టుబడులతో వేగంగా అభివృద్ధి: కూటమి ప్రభుత్వం
- తిరుపతిలో విద్యార్థి సంఘాల నిరసన
- మెడికల్ సీట్ల భర్తీలో పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన
- ఆందోళనలకు సిద్ధమవుతున్న విపక్షాలు
- బాస్కర్ తిరుపతి కలెక్టరేట్ ప్రతినిధి, సత్యవేడు ఆర్సిఇంచార్జ్









ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్: మెడికల్ కాలేజీల ఏర్పాట్లులో పిపిపి (పబ్లిక్-ప్రైవేట్-భాగస్వామ్యం) నిదానం పై రాజకీయ పోరు మొదలైంది. ప్రైవేటు పెట్టుబడుల కారణంగా సామాన్యుడికి వైద్యం దూరం అవుతుందని, ప్రభుత్వ కోట వైద్య సీట్లు తగ్గి పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. తాము ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ప్రతిపాదించి నిర్మాణాలు కూడా ప్రారంభించామని నేడు కూటమి ప్రభుత్వం ఆ జీవోలను మార్చేసి ప్రైవేటు యాజమాన్యాల ఆధ్వర్యంలో నడిచే ట్రస్టులకు కట్టబెట్టాలని చూస్తుందని వైసిపితో పాటు వామపక్షాలు సైతం విమర్శిస్తున్నాయి. పిపిపి మోడల్ సామాన్యుల వైద్య సేవలు ఎంబిబిఎస్ చదువుకునే విద్యార్థులపై గణనీయ ప్రభావం చూపనుంది. పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత తీసుకొని మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. ఇక అధికార పక్షం ఇది ప్రైవేటీకరణ కాదని ప్రభుత్వ నియంత్రలో ప్రైవేటు పెట్టుబడులతో వేగంగా అభివృద్ధి చేస్తామని తిరస్కరిస్తుంది. ఈ క్రమంలో పిపిపి (పబ్లిక్-ప్రైవేట్-భాగస్వామ్య) పద్ధతికి మెడికల్ కాలేజీలు అప్పగిస్తే ఎవరికి నష్టం? సామాన్యుడి వైద్యం పైన ఎంబిబిఎస్ చదువుకునే పిల్లలపైన ఇది ఎటువంటి ప్రభావం చూపుతుంది? వీటిలో జగన్ హయాంలో ఏది మొదలయ్యాయి? చంద్రబాబు హయాంలో ఏమి జరుగుతుంది? అసలు ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ప్రైవేటు మెడికల్ కాలేజీల మధ్య తేడా ఏంటి? ఇది అర్థమైతే ఈ కాలేజీల వ్యవహారం సామాన్యులకు కూడా ఎందుకు ముఖ్యమో తెలుస్తుంది.

**విద్యార్థులకు వైద్య విద్య ఫీజులు**

ప్రభుత్వానిదైతే సాధారణ సీటు పొందిన వారికి ఫీజు వేలల్లో ఉంటుంది, అంటే తక్కువ ఆదాయం ఉన్నవారు కూడా ఎంబిబిఎస్ సులువుగా చదవగలరు. ప్రైవేటు అయితే సాధారణ సీటు కూడా ఫీజు లక్షల్లో ఉంటుంది. తక్కువ ఆదాయం ఉన్నవారు ఎంబిబిఎస్ చదవడానికి కష్టపడాల్సి ఉండొచ్చు. దీంతో కొత్తగా కట్టబోయే మెడికల్ కాలేజీలు ప్రభుత్వమే కట్టాలని అప్పుడే రోగులకు చౌకగా వైద్యం, పేద మధ్య తరగతి పిల్లలకు తక్కువ ఖర్చుతో ఎంబిబిఎస్ సీట్లు వస్తాయనేది పిపిపిని వ్యతిరేకించే వారి వాదన. ఇక పిపిపి పద్ధతిలో ఒకరు ఎంబిబిఎస్ చదవాలంటే 75 లక్షల నుంచి కోటిన్నర వరకు అవుతుంది. అంత డబ్బు పెట్టగలిగే వారు ఎందరో? అంటే ఈ కాలేజీల్లో సీట్లన్నీ డబ్బు పెట్టే వారికి కట్టబెట్టే అవకాశం ఉంటుందన్నారు విపక్షాలు.

**ప్రభుత్వ ఏర్పాటు వలన ఉచిత చికిత్సలు అందుబాటులోకి వస్తాయి:**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం వల్ల ఉచిత చికిత్సలు అందించడం ద్వారా ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయి. కానీ పిపిపిలో ప్రైవేటు భాగస్వాములు పాల్గొడంతో ఉచిత చికిత్సలు అందడం కష్టం అవుతుంది. పేదలకు, మధ్య తరగతి ప్రజలకు ఉచిత చికిత్సలు అందక ఇబ్బందులు పడవలసి వస్తుంది. అలాగే ఈ ప్రభావం వారి కుటుంబ ఆర్థిక వ్యవస్థపై పడి జీవితాలు నాశనం అవుతాయి.

**పిపిపి వల్ల బడ్జెట్ ఒత్తిడి తగ్గుతుంది - అధికారపక్షం :**

వైద్యాన్ని ప్రైవేటుకరించడం వల్ల ప్రభుత్వ ఆరోగ్య బడ్జెట్ పై ఒత్తిడి తగ్గుతుందని అధికార పక్షం వాదిస్తుంది. గత ప్రభుత్వం 17 కాలేజీలకు 8500 కోట్లు కేటాయించిన 1415 కోట్లు మాత్రమే పనులు జరిగిందని పిపిపితో వేగవంతమయ్యేలా చేస్తామని చెప్పారు. చంద్రబాబు హయాంలో 2024 నుంచి ఈ ప్రాజెక్టులు ఆగిపోయి పది కాలేజీలు (ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పల్లాకోలు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం) పిపిపి మోడల్ కు మార్చారు. 2027-28 నుంచి అడ్మిషన్లు మొదలవుతాయని ప్రభుత్వం చెప్పింది. జగన్ పాలనలో పూర్తిగా ప్రభుత్వ ఆధారితంగా ఆలస్యంగా ముందుకు సాగిన చంద్రబాబు పాలనలో ప్రైవేటు పాల్గొని వేగవంతం చేస్తున్నారన్నారు.

**ల్లాకు మెడికల్ కాలేజీ ఆలోచనతో**

2014లో కేంద్రం ఒక పథకం తీసుకొ వచ్చి జిల్లాకో మెడికల్ కాలేజీ పెట్టాలని ప్రతిపాదించింది. అందులో కొన్నిటికి 60 శాతం ఖర్చు పెట్టడానికి ముందుకు వచ్చింది. ఆ క్రమంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మించాలని మొత్తం 17 మెడికల్ కాలేజీలకు రూ. 8480 కోట్లు ఖర్చు చేయాలని అప్పటి వైసిపి ప్రభుత్వం భావించింది. వీటిలో పాడేరు, మచిలీపట్నం, పిడుగురాళ్ల, కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఖర్చును సాయంగా రాజమహేంద్రవరం ఏలూరు నంద్యాల కాలేజీలకు ఎన్ ఏ ఎస్ సి ఐ పథకం కింద కేంద్రం నిధులు మిగిలిన 11 కాలేజీలు నాబార్డ్ నిధులతో నిర్మించాలని అప్పటి ప్రభుత్వం ఆలోచన. అయితే వీటిలో వైసిపి హయాంలో ఐదు కాలేజీలను మాత్రమే ప్రారంభించగలిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాడేరు కాలేజీ ప్రారంభమైంది. అంటే మొత్తం ఆరు పూర్తయ్యాయి. విజయనగరం రాజమండ్రి ఏలూరు మచిలీపట్నం నంద్యాల కాలేజీలకు 2023లో అనుమతి రాగా 2023-24 విద్యా సంవత్సరం నుంచి కార్యకలాపాలు మొదలయ్యాయి. అయితే మిగిలిన వాటిలో పది కాలేజీలు అంటే పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లి, కాలేజీలను మొదటి విడతలోనూ పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కాలేజీలను రెండో విడతలోనూ పి పి పి కి ఇవ్వాలనేది ప్రస్తుత ఏపీ ప్రభుత్వం ఆలోచన.

**అంత ఖర్చు పెట్టలేం అంటున్న ప్రభుత్వం**

కొత్త కాలేజీలపై ప్రభుత్వం సుమారు 6000 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే అంత ఖర్చు తాము పెట్టలేమని ప్రభుత్వం తేల్చింది. జగన్ పెట్టిన వేగంతో ఖర్చు చేయాలంటే కాలేజీలు పూర్తి చేయడానికి 16 ఏళ్లు పడుతుంది అంటున్నారు మంత్రి సత్య కుమార్. ఇంకా పూర్తి చేయాల్సిన 12 కళాశాలలో 150 సీట్లు చొప్పున మొత్తం 1650 సీట్లు కోసం రెండేళ్లలో 6000 కోట్లు విలువైన నిర్మాణ పనులు చేయడంతో పాటు భారీగా బోధన సిబ్బందిని నియమించాల్సి ఉంటుంది. ఇది సాధ్యమా? అంటున్నారు.

**ప్రస్తుత పి పి మోడల్ ఎలాంటిది?**

సాధారణంగా ప్రైవేటు మెడికల్ కాలేజీ ఆసుపత్రి లేదా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రి కలిసి ఉంటాయి. మెడికల్ విద్యలో పిపిపిని కేంద్రం అనుమతిస్తుంది. గుజరాత్, కర్ణాటకలో ఈ పద్ధతిలోకి వెళ్లాయి. మెడికల్ కాలేజీని ప్రభుత్వాల కన్నా ఆయా రంగాల్లో నిపుణులైన వారు నిర్వహిస్తేనే ప్రమాణాలు మెరుగ్గా ఉంటాయి. నిర్మాణం పూర్తయిన కాలేజీపై నియంత్రణ యాజమాన్య హక్కు రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుంది. ప్రభుత్వం పై భారం తగ్గుతుంది. నిధులు లేక మూలనపడ్డ కాలేజీలను పిపిపి విధానంలో నడిపిస్తాం. ఒక ఆసుపత్రిని నిర్మించి, నిర్వహించి, ఆ తర్వాత నిర్ణీత కాలానికి ప్రభుత్వానికి తిరిగి అప్పజెప్పేలా ఒప్పందం చేసుకుంటాం. ప్రాజెక్టులో భాగంగా నిర్మాణ సంస్థలు 420 పడకల ఆసుపత్రులను నిర్వహించి వాటి నేషనల్ మెడికల్ కమిషన్ ప్రమాణాలకు అనుగుణంగా అప్గ్రేడ్ చేసేలా ఒప్పంద ఉంటుందన్నది ప్రభుత్వ వాదన. పిపిపి విధానంలో నిర్మించిన ఆసుపత్రిలో అందరికీ అందుబాటులో తక్కువ ఖర్చుతో వైద్యం ఉండేలా నిబంధనలను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇందులో ఓపి పూర్తిగా ఉచితం రోగులు ఒక రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. ఇన్ పేషెంట్ సేవలో 70% పడకలకు పిఎంజెఏవై, ఎన్టీఆర్, ఏహెస్, సిజిహెచ్ఎస్ వంటి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు ఉచితంగా సేవలు అందిస్తుంది. ఓపిడి రోగులకు ఉచితంగా జనరిక్ మందులను అందజేస్తాం అని ప్రభుత్వం వాదన. పైగా ఈ కాలేజీలను లాభజన లేని సొసైటీలు, ట్రస్టులకు లేదా సెక్షన్ 8 (లాభపేక్ష లేని) కంపెనీలకు మాత్రమే ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం అంటుంది.

**మెడికల్ కళాశాలాలు ప్రభుత్వమే అభివృద్ధి చేయాలి - ఎస్ఎఫ్ఐ**

పీపీపీ విధానం తో పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయకండి అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ డిమాండ్ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పేద విద్యార్థుల మెడికల్ సీట్లు అమ్ముకునే 107, 108 లను తెచ్చి వైద్య విద్యా వ్యాపారం చేసింది. దీనిపై పోరాటాలు జరిగేటప్పుడు కూటమి ప్రభుత్వం రాగానే వాటిని రద్దు చేస్తాం అని చెప్పి నేడు మొత్తం వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయడం పేద విద్యార్థులకు వైద్య విద్యాను దూరం చేయడం అన్యాయమన్నారు. తక్షణమే ప్రభుత్వమే మెడికల్ కళాశాలలు అభివృద్ధి చేయాలన్నారు. దేశంలో ఎక్కడ లేని విధానంను పీపీపీ రూపంలో కూటమి ప్రభుత్వం వైద్య విద్యను బహిరంగంగా దోపిడీ చేసుకోడానికి దారులు తెరవడమన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, బలహీన వర్గాలకు వైద్య విద్యను, వైద్యంను దూరం చేయడం ఆందోళనకరమన్నారు. రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలలు ప్రభుత్వమే అభివృద్ధి చేస్తే విద్యార్థులకు వైద్య విద్యా చదవటానికి గొప్ప అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలందరికి వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. అని ఒక్కో కళాశాలకు కేవలం 500-600 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. మహా అయితే 6000 వేల కోట్లు ఖర్చు అవుతుంది అని రాష్ట్రములో అనేక మంది పేదలకు వారి సంపదలో సగ భాగం మిగిలించినట్టు ఉంటుందన్నారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాల నిర్వహణ చేయడం అంటే కార్పొరేట్ సంస్థలకు అప్పజేప్పడమన్నారు, ఇప్పటికే విద్యా కార్పొరేట్ లో సరుకుగా మారి అందరికీ అందుబాటులో లేకుండ కొంత మందికే దక్కడం చేత పేద విద్యార్థులకు వైద్య విద్యా అందని ద్రాక్షలాగా మిగిలిపోతుందన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యార్థి సంఘాలు కలుపుకొని పోరాటాలకు సిద్ధం అవుతామన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం..!



ప్రజా భూమిప్రతినిధి - చంద్రగిరి

స్వస్త్ నారీ స్వసక్తి పరవార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి పట్టణంలోని భారత్ నగర్ లో ఆర్ హెచ్ టి సి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ అధ్యక్షతన మంగళవారం క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎం ఆర్ హెచ్ ఆర్ యు కు చెందిన డాక్టర్ వెన్నెల మాట్లాడుతూ, క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని, క్యాన్సర్ అనేది మన ఆధునిక ప్రపంచంలో నిరంతరం పెరుగుతున్న వ్యాదని, పాన్ పరాగ్, గుట్కా, పొగాకు ఉత్పత్తులు అధికంగా వాడేవారికి నోటి క్యాన్సర్ లు వస్తాయన్నారు. పొగాకు వాడకంను మానేయాలని, అలాగే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లు, వ్యక్తిగత శుభ్రత లోపించడం, అధిక రక్తస్రావం అవుతున్నా నిర్లక్ష్యం చేయడం, హార్మోనియల్ టాబ్లెట్ లు అధిక మొత్తంలో తీసుకోవడం వలన, ఈ క్యాన్సర్ల బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. నెలసరి సమయంలో సానిటరీ న్యాపిక్స్ వాడటం, ఇన్ఫెక్షన్ అవుతున్నప్పుడు వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు. డాక్టర్ సౌమ్య ప్రియ మాట్లాడుతూ, రొమ్ములో ఉన్నటువంటి కణాలు సాధారణ రీతిలో కాకుండా అసాధారణ రీతిలో పెరగటం వలన, బ్రెస్ట్ క్యాన్సర్ వస్తుంటుందని, అలాగే మొదటగా రొమ్ములోని పాలు ఉత్పత్తి చేసే నాళాలలో ఈ క్యాన్సర్ కణాలు మొదలవుతాయని, ఈ క్యాన్సర్ కణాలు క్రమక్రమంగా పెరగడంతోపాటూ లింప్ నోడ్స్ ద్వారా ఒకచోట నుండి మరో చోటకి పాకుతాయని, గతంలో ఫ్యామిలీలో ఎవరికైనా క్యాన్సర్ ఉండటం, ప్రసవం తర్వాత బాలింతలు విధిగా పిల్లలకి ఇవ్వాల్సిన చనుబాలు ఇవ్వకపోవటం, గర్భనిరోధక మాత్రలు ఎక్కువగా వాడటం, ఋతుక్రమం సరిగ్గా జరగడం కోసం లేదా హార్మోన్స్ ని కంట్రోల్ చేసే మెడిసిన్ వాడటం లేదా ఉన్నట్లుండి మెడిసిన్ వాడటం నిలిపివేయటం, లేటు పెళ్ళిళ్ళు, అలాగే 30 ఏళ్ల తర్వాత గర్భం దాల్చడం, ఊబకాయం ఉన్న వాళ్ళు కూడా బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంటుందని తెలిపారు. పై కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యం. టాటాబాయి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ధన, హెల్త్ సుపర్వై జర్ ప్రమీల, సంఘమిత్ర అరుణ, ఎఎన్ఎంలుసుబ్బలక్ష్మమ్మ, గిరిజ, స్థానికులు పాల్గొన్నారు.

## తహసిల్దారు సయ్యద్ ఇక్బాల్ ని కలిసిన వాకాడు జడ్పిటిసి రౌతు రామకృష్ణ, దామోదర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల రెవెన్యూ కార్యాలయంలో వాకాడు తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ని వాకాడు జడ్పిటిసి రైతు రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో రౌతు రామకృష్ణ వాకాడు తాసిల్దార్ తో మండలంలో జరిగే కొన్ని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గురించి చెప్పుకుని వచ్చారు. సమస్యలను పరిష్కరిస్తామని తాసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి, వైసీపీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## మహిళలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా స్వస్థ్ నారీ అభియాన్

### -కోట మండలం బిజెపి మాజీ అధ్యక్షులు సారంగం రమేష్ బాబు




ప్రజాభూమి ప్రతినిధి - కోట

స్వస్థనారి అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి కుటుంబాలను స్వశక్తిగా బలోపేతం చేయడమే లక్ష్యంగా స్వస్తి నారి అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ కోట మండలం మాజీ అధ్యక్షులు సారంగం రమేష్ బాబు పేర్కొన్నారు. కోట మండలం తిన్నెలపూడి గ్రామంలో మంగళవారం నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మహిళలకు మెరుగైన వైద్య సేవలు, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్యవంతమైన మహిళ - శక్తిమంతమైన కుటుంబం ప్రారంభించాయన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ నెల 2 వరకూ సమగ్ర ఆరోగ్య ప్రచార, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయ పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా జిల్లాలో నిర్దేశిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి పీహెచ్‌సీల వారీగా వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు విస్తృత ప్రచారం చేపట్టారు. ఇందులో ప్రధానంగా మహిళలకు ఆరోగ్యం పై అవగాహన పెంచడం, పోషకాహార ఆవశ్యకత గురించి వివరించడం జరుగుతుందన్నారు. కుటుంబాలను స్వశక్తిగా బలపేతం చేయడం కోసం, తల్లీబిడ్డల ఆరోగ్యం ప్రధాన లక్ష్యంగా వైద్య బృందాలు పని చేస్తున్నాయన్నారు. వైద్య నిపుణులు, పారామెడికల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారన్నారు. మహిళల్లో ముఖ్యంగా గుండె జబ్బులు, మధు మేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌లను గుర్తించి తగిన పరీక్షలను నిర్వహిస్తారు. మహిళలు, కిశోర బాలికల్లో రక్తహీనతను, క్షయ వ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్య సేవలు, వయో వృద్ధులకు ఆరోగ్య పరీక్షలను సైతం చేస్తారన్నారు. గర్భిణులకు మదర్ అండ్ ఛైల్డ్ ప్రొటెక్షన్ ఎంసీపీ కార్డులను పోషకాహారం పై తగిన అవగాహన, కౌన్సెలింగ్ చేయడం జరుగుతుందన్నారు. చిన్నారులు, గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తారు. యుక్త వయసు బాలికలకు శుభ్రత, అయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టేడు పిహెచ్సి వైద్యాధికా నాగరాజు , తిన్నెలపూడి, చిట్టేడు హెూమియో వైద్యాధికారి, కూటమి ప్రభుత్వ నాయకులు, బిజెపి నాయకులు వెంకటేశ్వర్లు, ఏఎన్యం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల


తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీవారి తరపున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు.

**విశిష్టత :** వైఖానస ఆగమంలో అంకురార్పణ ఘట్టానికి విశేష ప్రాధాన్యముంది. విత్తనాలు మొలకెత్తడాన్ని అంకురార్పణ అంటారు. ఉత్సవాలు విజయవంతం కావాలని సంకల్పించడంతో పాటు స్వామివారి ఆశీస్సులు పొందడమే ఈ ఘట్టం ఉద్దేశం.

**సూర్యాస్తమయం తరువాతే**

మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే సూర్యుడు అస్తమించిన తరువాతే అంకురార్పణ నిర్వహిస్తారు. జ్యోతిష శాస్త్ర సిద్ధాంతాల ప్రకారం చంద్రుడిని 'సస్యకారక' అంటారు. ఈ కారణంగా పగటివేళ అంకురాలను ఆరోపింపచేయడం తగదు. సాయంత్రం వేళ మంచి ముహూర్తంలో అంకురార్పణ నిర్వహిస్తారు. అంకురార్పణంలో పలు పవిత్ర విత్తనాలు నాటడం తెలిసిందే. అంకురార్పణంలో నాటే విత్తనాలు బాగా మొలకెత్తుతాయి. విత్తనాలు బాగా మొలకెత్తడం వల్ల ఉత్సవాలు కూడా గొప్పగా నిర్వహించబడతాయి.





**అంకురార్పణ క్రమం**

విత్తనాలు నాటేందుకు పాలికలు అనే మట్టి కుండలను వినియోగిస్తారు. యాగశాలలో ఈ మొత్తం కార్యక్రమం నిర్వహిస్తారు. అత్రి అనే మహర్షి తన 'సముర్తార్చన అధికరణ' అనే గ్రంథంలో అంకురార్పణ క్రమాన్ని రచించాడు. అంకురార్పణ జరిగే రోజు మధ్యాహ్నం వేళ విత్తనాలను కొత్త పాత్రలో నీటిలో నానబెడతారు. అంకురార్పణ నిర్వహించే ప్రదేశాన్ని ఆవు పేడతో అలంకరిస్తారు. ఇక్కడ బ్రహ్మపీఠాన్ని ఏర్పాటు చేస్తారు. ఆ తరువాత మంట ద్వారా బ్రహ్మ, గరుడ, శేష, సుదర్శన, వక్రతుండ, సోమ, శంత, ఇంద్ర, ఇసాన, జయ అనే దేవతలను ఆహ్వానిస్తారు. ఆ తరువాత భూమాతను ప్రార్థిస్తూ పాలికలను మట్టితో నింపుతారు. చంద్రుడిని ప్రార్థిస్తూ అందులో విత్తనాలు చల్లి నీరు పోస్తారు. ఈ పాలికలకు నూతన వస్త్రాన్ని అలంకరించి పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం సోమరాజ మంత్రం, వరుణ మంత్రం, విష్ణుసూక్తం పఠిస్తారు. ప్రతిరోజూ ఈ పాలికల్లో కొద్దిగా నీరు పోస్తారు. ఈ మొత్తం కార్యక్రమం వేదమంత్రోచ్చారణ, మంగళవాయిద్యాల నడుమ సాగుతుంది. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## తూర్పుగోదావరి 12

**బుధవారం , 24 సెప్టెంబర్, 2025**

## శలపాకలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్

ప్రజాభూమి,కాజులూరు.



స్వస్థ నారి సశక్త్ పరివార్ అభయన్ కార్యక్రమంలో మంగళ వారం గొల్లపాలెం పిహెచ్ సి పరిధిలో శలపాక ప్రాథమిక పాఠశాల నందు వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పోతుల గానిరాజు ప్రారంభించినారు. పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ సి వి ఎల్ శ్రేయ , చంటిపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ స్వాతి లు వైద్య సేవలు అందించారు . ఈ సందర్భంగా శ్రేయ మాట్లాడుతూ మనం నిత్యం తీసుకునే ఆహారంలో నూనెలు పంచదార సాల్ట్ తగ్గించు కోవాలని తృణ ధాన్యాలు పీచు ఉన్న ఆహారం ,పండ్లు తగినన్ని తీసుకోవాలన్నారు . అలాగే శారీరకశ్రమ ఎంతైనా అవసరమని ఆరోగ్యావంతమైన జీవన శైలి అలవార్చుకోవడం ద్వారా ఉభాకాయం తగ్గించ వచ్చుకోవచ్చునన్నారు. స్త్రీలు, కౌమరబాలికలు ప్రతినెల హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు చేయంచుకోవాలని రక్తహీనత నివారణకు ఆకుకూరలు పండ్లు ఆహారం లొ చేర్చుకోవాలని ఐఎఫ్ఎ మాత్రలు అవసరం మేరకు వాడాలని తెలియజేసారు .ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ద్వార పర్యావరణం పరిరక్షణ చేయవచ్చని పేర్కొన్నారు .ఈ శిభిరంలొ 128 మందికి వైద్య సేవలు వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో శలపాక ఎంపిటిసి సభ్యులు దడాల రమేష్ , ఉప సర్పంచ్ సబ్బినిడి శ్రీనివాసరావు , స్థానిక కూటమి నాయకులు చంద్రు వీరాజు చౌదరి , పోతురాజు భీమరావు , గరగ అర్జునరావు,సలాది వీరభద్రరావు ,కొత్తపల్లి కొండబాబు ,మాధవరపు వెంకటాచలపతి ,నున్న లక్ష్మణరావు పంచాయతీ కార్యదర్శి కె.శివకుమార్ ఎమ్ పిహెచ్ ఇఓ సిహెచ్. సూర్యారావు హెల్త్ అసిస్టెంట్ డి. సత్తిబాబు , రామకృష్ణవేణి, ధనలక్ష్మి , పారామెడికల్ సిబంది, ఎం. ఎన్ ఎంలు ,ఎమ్ ఎల్ హెచ్ పిలు, 104 సిబ్బంది ఆశాలు పాల్గున్నారు .ఈ శిభిరం లొ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని పోషకాకహార శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లలో ఎన్సీడి స్క్రీనింగ్ కేన్సర్ స్క్రీనింగ్ ,ఎం సి హెచ్ సేవలు ఇమ్యూనిజషన్అనేమియా స్క్రీనింగ్ మెన్స్ట్రుయల్పోషణ అవగాహన టి.బి.స్క్రీనింగ్రక్తదానంపై అవగాహనా వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

## విద్యార్థి దశ నుండే మంచి నడవడిక కలిగి ఉన్నత స్థాయికి చేరాలి

**– రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, –ఎసై జి నరేష్.**

**–డ్రగ్స్ వద్దు బ్రో! యువత భవిష్యత్తు, మహిళలు రక్షణ కోసం జూనియర్ కాలేజీ లో పోలీసుల చైతన్య కార్యక్రమం**

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆలమూరు మండలం కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మంగళవారం పోలీసు ఉన్నతధికారులు విద్యార్థులకు ప్రేరణాత్మకమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో "డ్రగ్స్ వద్దు బ్రో" అంటూ, సైబర్ నేరాలు, మహిళల భద్రత, ట్రాఫిక్ నియమాలపై ముఖ్యమైన విషయాలను వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసే విషాదకర మత్తుపదార్థాల వాడకానికి దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. డ్రగ్స్ వల్ల శరీరానికి, మనసుకు కలిగే దుష్ప్రభావాలను వివరించి, వాటి నుండి దూరంగా ఉండమని సూచించారు. సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ, సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, ఆన్‌లైన్ గేమింగ్ లేదా మోసపూరిత వెబ్‌సైట్ల ద్వారా తరచూ జరిగే మోసాలపై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని, అనుమానం కలిగినపుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని, గౌరవం, సురక్షిత వాతావరణాన్ని కల్పించడం యువత కర్తవ్యమని గుర్తు చేశారు. అలాగే, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని, హెల్మెట్ వాడకం తప్పనిసరి అని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చైతన్య కలిగించడంతో పాటు మంచి పౌరులుగా ఎదగడానికి విలువైన సందేశం ఇచ్చారు.

## బాల్యవివాహాలు నివారణ భారత ద్రవ్యాల ప్రభావం న్యాయపరమైన అంశాలపై అవగాహన సదస్సు..

**తూర్పుగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీలక్ష్మి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




బాల్యవివాహాల నివారణ, మాదకద్రవ్యాల ప్రభావం, న్యాయపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యాలయం, ధవళేశ్వరం నందు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి.ఎల్. ఎస్ ఎ.కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ, బాల్య వివాహాలు సమాజానికి



కలిగే హానులు, చట్టపరమైన శిక్షల గురించి వివరించారు. అలాగే మాదకద్రవ్యాల వాడకం, కలిగిఉండటం, సరఫరా, తయారీ, కొనుగోలు, విక్రయం అన్నీ క్రిమినల్ నేరాలు అన్నారు. ఇటువంటి వాటిలో పట్టుబడితే భవిష్యత్తు దెబ్బతింటుందని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల బారిన పడిన వారు స్వచ్ఛందంగా సహాయం కోరితే వారిపై ఎటువంటి నేర విచారణ ఉండదన్నారు. వారికి ఉచిత వైద్య సహాయం అందించ బడుతుందని తెలిపారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ "నల్సా మాదకద్రవ్యాల బాధితులకు న్యాయ సేవలు మరియు మాదకద్రవ్యాల నిషేధం, 2025" పథకం కింద అందిస్తున్న సేవలు, అలాగే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ స్త్రీ సంక్షేమ అధికారి టి. శ్రీదేవి, సూపర్వైజర్ లు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, పారా లీగల్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పీఎమ్ సూర్యఘర్ తో భావితరాలకు ఇంధన వనరులు ఆదా

**డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రత్నాల రావు.పిఎమ్ సూర్యఘర్ పథకంపై విస్తృత ప్రచారం**

ప్రజాభూమి,రామచంద్రపురం.



పీఎమ్ సూర్యాఘర్ పథకాన్ని వినియోగించుకోవడం ద్వారా భావితరాలకు ఇందన వనరులు ఆదా చేసుకోవచ్చు నని రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కే. రత్నాలరావు అన్నారు.ఈమేరకుభారత ప్రభుత్వంచే నిర్దేశించ బడిన " సేవా పర్వ" లో బాగంగా పి ఎమ్ సూర్యఘర్ పథకంపై ఎ పి ఇ పి డి సి ఎల్ రామచంద్రాపురం డీవిజన్ లో విస్తుత ప్రచారం నిర్వహిస్తున్నారు. డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీరు కె. రత్నాలురావు అద్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి.విష్ణు మూర్తి, అసిస్టెంటు ఇంజనీరు ఎమ్. వెంకటరమణ వినియోగ దారులకోసం ద్రాక్షారామం ,రామచంద్రపురం పరిధిలో వివిధ ప్రదేశాల్లో ఈనెల 17 వ తేదీ నుండి వచ్చేనెల 2 వ తారీఖువరకూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటింటికి వెళ్ళి వినియోగదారులకు సోలార్ రూఫ్ టాప్ యొక్క ఉపయోగములను వివరిస్తున్నామన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు సదస్సులో వివరిస్తూ ఒకసారి పెట్టు బడితో వినియోగదారుడు 20 ఏళ్ళ వరకు ఇంటికి అవసరమైన విద్యుత్ ను ఉచితంగా వాడు కోవడం తో పాటు వాడుకోగా మిగిలిన విద్యుత్ సంస్థకు విక్రయించండం ద్వారా తిరిగి ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈపదకానికి కేంద్ర ప్రభుత్వం 78,000 వరకు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. వర్చ్యువల్ నెట్ మీటరీంగు పద్దతిని వివరించారు.రూఫ్ టాప్ పైన సోలార్ పలకలను అమర్చడం ద్వారా బావి తరాలకు కొన్ని ఇందన వనరులను ఆదాచేయవచ్చని, పర్యావరణాన్ని కాపాడ వచ్చని తెలిపారు. ఈ పథకం వినియోగించడం ద్వారా "జీరో ఎనర్జీ చార్జీలు"పొందుతున్న లబ్దిదారులు కూడా మాట్లాడారు.

## స్త్రీ ఆరోగ్యంతోనే కుటుంబానికి వృద్ధి: వైద్యాధికారిణి లక్ష్మీ ప్రసన్న

ప్రజాభూమి,రామచంద్రపురం



కుటుంబంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే ఆకుటుంబం అభివృద్ధి దిశలో పయనిస్తుందని డాక్టర్ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారంఓదురు గ్రామంలో స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. కుటుంబంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే తద్వారా గ్రామం, రాష్ట్రం దేశం అభివృద్ధి పదంలో పయనిస్తాయని తెలిపారు. స్త్రీ పుట్టుక నుండి వ్యాధులు రాకుండా టీకాలు ఇవ్వడం, కౌమార బాల బాలికలకు వ్యాక్సిన్ చేసి, హెచ్ బి పరీక్షల నిర్వహించి నమోదు చేయవలెనని తెలిపారు. మహిళలు కిషోర్ బాలికలను స్క్రీనింగ్ చేయుట ద్వారా రక్తహీనతను గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ వింజుమళ్ళ విమల కుమారి మాట్లాడుతూ ఆయుష్మాన్ వందన కార్డు, అభ ఐడి నమోదు చేస్తూ ,క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించుట, గర్భిణీ స్త్రీలకు, ప్రసూతి పరీక్షలు నిర్వహించుట, క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించి అనుమానిత కేసులను గుర్తించి రిఫర్ రిఫర్ చేయుట వంటి సేవలు ఈ క్యాంపులో నిర్వహిస్తున్నామని తెలిపినారు. డివిజనల్ సూపర్ వైజర్ జి కమల్ శేషు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఇద్దరు గర్భిణీ స్త్రీలను నూతనము గా పరీక్షించుట,12 కౌమార బాలికలలకు హెచ్ బి పరీక్ష, 78మందికి రక్తపోటు పరీక్షలు, 70 మందికి మధుమేహం పరీక్షలు జరిపి, 76మందికి క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు నిర్వహించామని తెలిపారు. .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండేపూడి సాయి కృష్ణ , గ్రామ నాయకులు సలాది శివరామకృష్ణ , వింజమల్ల శ్రీనివాస్ ,కొండేపూడి సత్తిబాబు , అవ్వారి సూర్యచంద్ర ప్రకాష్ ,కే అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కి చెందిన కూటమి నాయకులు నాగిరెడ్డి సతీష్ మాట్లాడుతూ డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు మెడికల్ క్యాంపు అన్ని విజయవంతం అయ్యేటట్లు కృషి చేస్తున్నారని ఆరోగ్య సిబ్బందితో ప్లానింగ్ చేసుకుంటూ మెడికల్ క్యాంపుల లో ప్రజలకు మంచి సర్వీస్ అందిస్తున్నందుకు అభినందించి సన్మానించినారు. కూటమి నాయకులు శ్రీకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు డి డి వైకుంఠ రావు, జి రత్నం, కోట రామకృష్ణ సెక్రటరీ, ఎం ఎల్ హెచ్ పి లు పావని, లక్ష్మీ సాయి, శ్రీరామ్, ఏఎన్ఎంలు లు రామలక్ష్మి , సూర్య కుమారి, సుధారాణి, మాణిక్యాంబ, దేవి , దుర్గా లక్ష్మి మరియు అంగన్వాడీ టీచర్లు పోషకాహార స్టాల్ ఏర్పాటు చేసినారు. ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ వర్క్ షాప్

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "డెవలప్మెంట్ ఆఫ్ ఏఐ అసిస్టెడ్ స్మార్ట్ రేడియో వైర్‌లెస్ 5జి అండ్ బియాండ్ నెట్ వర్క్స్ అనే అంశంపై వర్క్ షాప్ మంగళవారం నిర్వహించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్లో నిర్వహించిన ఈ వర్క్ షాప్ లో రిసోర్స్ పర్సన్ గా ఎన్ ఐ టి ఆంధ్రప్రదేశ్ ఇ.సి.ఇ. విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డా. జి. కిరణ్ కుమార్ హాజరై నేటి ఆధునిక కాలంలో సాంకేతిక పరిజ్ఞానం నిరంతర ప్రవాహ శీలంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేటి టెక్నాలజీ పై విద్యార్థులు పట్టు సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. ప్రాథమిక రేడియో సాంకేతికత నుండి నేటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానం వరకు విప్లవాత్మక మార్పులు జరిగాయని చెప్పారు. ప్రిన్సిపల్ డా పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నెట్వర్క్ పరిణామక్రమం, నెట్వర్క్ లోని సమస్యలను అధిగమించే విధానాలు మరియు వేగవంతంగా డేటాను ట్రాన్స్ఫర్ చేయడానికి నెట్వర్క్ పాత్ర ఏ విధంగా ఉంటుందని అంశాలను తెలియజేశారు. చక్కని వర్క్ షాప్ నిర్వహణకు సహకరించిన వీసీ ఆచార్య ప్రసన్న శ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పి వెంకటరత్నం, కోకన్వీనర్లు బి. సుధాకిరణ్, ఎ. విజయ దుర్గ, బి. కృష్ణ, ఎన్. సంతోషి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శరవేగంగా ఉచిత గృహ నిర్మాణ పనులు...!

**ఆర్యవటంలో డిఎన్ఎఫ్ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన నిర్మాణం.**

**మూడురోజుల్లోనే ఒక దశకు చేరుకున్న నిర్మాణం.**

**చూపర్లను సైతం ఆశ్చర్యపరుస్తున్న వైనం**





ప్రజాభూమి, కాజులూరు.

డిఎన్ ఎఫ్ ఫౌండేషన్ అధినేత, జనసేన యువనేత దేగలనాగేంద్ర అగ్ని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చి తలపెట్టిన ఉచిత గృహ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో ఇటివల ఎస్సీ పేటలో దళిత కుటుంబానికి చెందిన ఇల్లు అగ్నికి ఆహూతై సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డన పడ్డారు. దీంతో ఆకుటంబంలో భార్యాభర్తలతో పాటు ముగ్గురు చిన్నపిల్లలు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఈ విషయం స్థానికులు ద్వా తెలుసుకున్న జనసేన యువనేత నాగేంద్ర చలించిపోయరు. దీంతో గ్రామానికి చెందిన సందాల వీర వెంకట సత్యనారాయణ (బాబీ) విజ్ఞప్తి మేరకు దేగల నాగేంద్ర ఫౌండేషన్ (డిఎన్ఎఫ్) చైర్మన్ దేగల నిలిచి నాగేంద్ర ఆకుటుంబానికి అండగా నిలిచి కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వానున్నట్ల హామి ఇచ్చారు. ఈ క్రమంలో నాగేంద్ర తల్లిదండ్రులు, బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ దంపతుల చేతుల మీదుగా తమ కుమారు నాగేంద్ర ఇచ్చిన హామీ మేరకు నూతనంగా నిర్మించనున్న గృహానికి గత శుక్రవారం శాస్త్రోక్తంగా భూమిపూజ చేసిన విషయం పాఠకులకు విదితమే. ఈసందర్భంగా నెల రోజుల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేసి అప్పగించనున్నట్లు డిఎన్ఎఫ్ ఫౌండేషన్ అధినేత నాగేంద్ర సూచనలు మేరకు అక్కడ కు విచ్చేసిన డిఎన్ఎఫ్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి తగ్గట్టుగానే ఆర్యావటం గ్రామంలో గత మూడు రోజుల నుండి ఇంటి నిర్మాణం పనులు శరవేగంగా జరగడంతో స్థానిక ప్రజల సైతం ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే గృహ నిర్మాణ పనుల్లో భాగంగా గుమ్మం ముహూర్తం చేసి ఇంటికి గుమ్మానన్ని సైతం పెట్టి పనులు ఒక దశకు తీసుకొచ్చారు.దీంతోనాగేంద్ర డిఎన్ఎఫ్ ద్వారా సేవా దృక్పథంతో తలపెట్టిన కార్యక్రమాలు తక్కువ సమయంలోనే విస్తరించి ఆపద వస్తే నేనున్నా నంటూ ముందుకు సాగుతున్న నాగేంద్ర సేవా గుణానికి రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## బ్రిటిష్ కాలం నాటి శిదిలావస్థలో ఉన్న బ్రిడ్జిలను పునర్నిర్మించాలి

**ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మాట్లాడిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**




ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట నియోజకవర్గం పరిధిలో గల బ్రిటిష్ హయాంలో నిర్మించిన వంతెనలు శిథిలావస్థకు చేరడంతో వాటిని పునర్నిర్మిం చాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శాసనసభలో ప్రభుత్వానికి విన్నవించారు. బ్రిటిష్ కాలంలో ఐరన్ గడ్డర్లతో నిర్మించిన బ్రిడ్జిలు కావడం వాటిపై ఓఎన్జిసి భారీ వాహనాలు నిరంతరం తిరుగుతూ ఉండడం వల్ల ఆ వంతెనలు ఎప్పుడు కూలిపోతాయో తెలియని స్థితికి చేరాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తపేట నియోజకవర్గంలోని కొత్తపేట గోగువారి పేట, బోడిపాలెం, ర్యాలి, ఈతకోట తదితర ప్రాంతాల్లో ఐరన్ గడ్డర్లతో నిర్మించిన వంతెనలు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో వాటిని పునర్నిర్మించడానికి ఆర్ అండ్ బి శాఖ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## సోలార్ తో బహుళ ప్రయోజనాలు

**- ట్రాన్స్కో డిఈఈ శ్రీధర్**



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

ఆలమూరు – సోలార్ విద్యుత్తుతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని వీటిని వినియోగదారులు అంతా గుర్తించి సోలార్ అధికంగా ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలని ట్రాన్స్కో మండపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ శ్రీధర్ సూచించారు. సోలార్ విద్యుత్ పై అవగాహన కల్పించేందుకు ఆలమూరు మండలం జొన్నాడలో మంగళవారం వినియోగ దారులకు కరపత్రాలను పంపిణీ చేసి వివరించారు. ప్రతి ఇంటికి సోలార్ వేసుకునే విధంగా ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని, ఈ రాయితీని సద్వినియోగం చేసుకొని వినియోగదారులు సోలార్ సిస్టం ను ఇంటికి వేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ పై అవగాహన పెంచేందుకు తమ సిబ్బందితో ఇంటింటికి ప్రచారం చేయించి అవగాహన కల్పిస్తున్నామని ఏమైనా సందేహాలు ఉంటే ట్రాన్స్కో కార్యాలయానికి వచ్చి వివరాలు తెలుసుకోవచ్చని శ్రీధర్ సూచించారు.

## రావులపాలెంలో బీజేపీ శ్రేణులు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, రైతుల కోసం సన్న కారు, చిన్న కారు ప్రజల కోసం జీఎస్టీ స్లాబ్ తగ్గించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రావులపాలెంలో భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహిళా మోర్చా జిల్లా మాజీ అధ్యక్షురాలు నందం శ్రీలక్ష్మి నివాసం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పార్టీ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశాభివృద్ధిని పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని జీఎస్టీ స్లాబ్ లను తగ్గించి జీఎస్టీ నూతన సంస్కరణలతో నిత్యావసర సరుకుల జీఎస్టీ రేట్లును తగ్గించి దేశంలో అన్ని వర్గాల ప్రజలకు మేలుచేకూర్చుతూ తీసుకొచ్చిన జీఎస్టీ దసరా ఉత్సవాల నాడు అమల్లోకి రావడంతో ప్రధాని మోడీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకున్న నిర్ణయాలకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ కార్యదర్శి గోనెమడతల కనకరాజు. బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంద్రోతు వీరగోవిందరావు, మండల ప్రధానకార్యదర్శి మంచిగంటి కృష్ణ, నాయకులు వీరణాల రమణబాబు, పి. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677